సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక, రాజకీయ వారపత్రిక

RNI No. APTEL 2015/ 66622

# రాజధాని వార్తలు

www.rajadhanivartalu.com facebook.com/rajadhaniv

అమరావతి సోమవారం 3 - ఆదివారం 9 అక్టోబర్, 2016 సంపుటి : 2 సంచిక 2 | ఆంధ్రప్రదేశ్ 'రాజధాని' తొలి తెలుగు పత్రిక | Whatsapp No: 9440662699 | పేజీలు 8 వెల : రూ. 5.00

వివరాలు 2లో...

అమరావతి పరిధి లోని గ్రామాలు

వివరాలు 3లో...

మేరీమాత డిస్పెన్సరీ

వివరాలు 4లో...

అమ్మో! ఈ రోజుల్లో ఇవి సాధ్యమా?

వివరాలు 6లో...

దేవీ నమోస్తుతే..


వివరాలు 8లో...

పాకిస్థాన్ ఉగ్రదేశమే...

## అత్యాధునిక గుండె శస్త్ర చికిత్సలకు




# ఆంధ్రాహాస్పిటల్




డాక్టర్లు శ్రీమన్నారాయణ , దిలీప్ కుమార్, రమేష్

ఆధునిక జీవన శైలితో గుండె జబ్బులు పెరుగుతున్నాయని ఆంధ్రాహాస్పిటల్ గుండె శస్త్ర చికిత్సల విభాగం అధిపతి జుజ్జూరు. శ్రీమన్నారాయణ తెలిపారు. గుండె కవాటాలు, రక్తనాళాల పూడిక, లేదా రక్త ప్రసరణను అడ్డుకునే నలుసులను సరిదిద్దటానికి (బైపాస్ సర్జరీ) లేదా పుట్టుకతో ఏర్పడిన గుండె రంధ్రాలను సవరించడానికి పాత పద్ధతిలో ఛాతీలోని మధ్య ఎముకను కోయనవసరం లేదని, ఆధునిక చికిత్సతో చిన్న గాటుద్వారా సన్నని గొట్టాన్ని పంపి ఆపరేషన్ చేస్తున్నామని డాక్టర్. దిలీప్ కుమార్ రట్టి తెలిపారు. దీంతో రోగి కోలుకునే సమయంతోపాటు వ్యాధులు సోకే అవకాశం తక్కువని, రక్తం ఎక్కించే పరిస్థితుల నుంచి రక్షించవచ్చున్నారు. పక్క టెముకల మధ్య ఐదు సెంటీమీటర్ల గాటును పెట్టి దూరం నుంచి అత్యాధునిక యంత్రంతో గుండె శస్త్ర చికిత్సలను చేపట్టడానికి నైపుణ్యం కావాలని, నవ్యాంధ్రప్రదేశ్‌లో ఈ సాంకేతిక పరిజ్ఞానం ఆంధ్రా హాస్పిటల్‌లోనే ఉందని డాక్టర్ దిలీప్ వెల్లడించారు. ప్రస్తుత పరిస్థితుల్లో 20–25 ఏళ్ల యువతకు కూడా ఈ ఆపరేషన్లు చేయవలసి రావడంతో గాటుతో కూడిన అపరేషన్లను నిర్వహిస్తున్నామని వీటినే మినిమల్ ఇన్‌వేసివ్ కార్డియాక్ సర్జరీ (ఎంఐసీఎస్) అంటారన్నారు. పెళ్లికానున్న యువతులకు ఇది చక్కటి ఎన్నికన్నారు. రోగులు కూడా ఈ ప్రక్రియతో సంతృప్తి వ్యక్తం చేస్తున్నారన్నారు. మా ఆసుపత్రిలో డబ్బులతో ఆపరేషన్ చేయించుకునే వ్యక్తులకు లేదా ఆరోగ్యశ్రీ రోగులకు కూడా ఈ చికిత్సను అందిస్తున్నామని దీనికి సంబంధించిన యంత్రాన్ని రూ. 40 లక్షలతో కొనుగోలు చేశామని, కాబట్టి దీనికి వేరే ఖర్చు కాదన్నారు. ప్రస్తుతం వై. భారతీ దేవి అనే రోగికి ఎంఐసీఎస్ ద్వారా చికిత్స నందిస్తున్నామని అయితే తక్కువ వయస్సు ఉన్నవారికే ఈ చికిత్సను అందిస్తామన్నారు. బైపాస్ సర్జరీలో కాలి నుంచి సిరలును తీసి గుండెకున్న ధమనులు కలుపుతామని అయితే ఛాతీలో ఎడమ వైపు ఉన్న రక్తనాళాలే కుడివైపు కూడా ఉంటాయని ఆ ధమనులనే ఉపయోగిస్తే జీవితకాలానికి మరింత భరోసా ఉంటుందన్నారు. 40–55 ఏళ్లలోపు వయస్సు ఉన్నవారికే ధమనులకు ధమనులనే ఉపయోగిస్తామని దీన్నే టోటల్ రీవాస్క్యులరైజేషన్ అంటాంన్నారు. దీంతో జీవితకాలంలో గుండె ఆపరేషన్ చేయించు కోవాల్సిన అవసరం దాదాపుగా ఉండదని డాక్టర్ దిలీప్, డాక్టర్ శ్రీమన్నారాయణలు భరోసా నిచ్చారు. కాలినుంచి తీసిన సిరలకు బ్లడ్ ప్రెషర్ 10 ఉంటే ధమనులకు 120 ఉంటుందని దీంతో సిరలకు ఒత్తిడి ఎక్కువై మరొకసారి ఆపరేషన్ అవసరమయ్యే అవకాశం ఉంటుందన్నారు. **అనస్థీషియా...** ఆపరేషన్ చిన్నదైనా పెద్దదైనా దానిని నిర్వహించడానికి మత్తుమందు డాక్టర్ పాత్ర చాలా ఉంటుంది. ఆపరేషన్ కాల వ్యవధి, బరువుబట్టి మత్తుమందు ఇవ్వడం జరుగు తుందని,డాక్టర్. రమేష్ తెలిపారు. గుండెపనితీరు సరిగాలేనివారు, అధికబరువు ఉన్నవారిలో కూడా సమస్యలు ఎదురవు తాయన్నారు. గుండెలోపల రంధ్రంతో పుట్టిన నవజాత మత్తుమందు ఇవ్వడం కష్టంతో కూడినదన్నారు.

## ఆంధ్రా హాస్పిటల్ ప్రత్యేకం ఎక్మో (ఈసీఎంవో) నిపుణులు


మనిషి ఆక్సిజన్ లేకుండా 3 నిమిషాలకంటే ఎక్కువ బ్రతకడు..మరి ఇలాంటి పరిస్థితుల్లో ఊపిరితిత్తులకు వ్యాధులు సోకితే పరిస్థితి ఏంటి? ప్రమాదంతలో ఊపిరితిత్తులు దెబ్బతింటే మరణమేనా ? దీనికి సమాధానం ఆంధ్రాహాస్పిటల్‌లో ఉంది. ఊపిరితిత్తులు పనిచేయని వారికి ఎక్మో యంత్రాన్ని అమర్చి రోగిని బ్రతికిస్తారు. ఈ యంత్రం లంగ్స్ పనిని సమర్థవంతంగా చేసి, శుద్దరక్తాన్ని గుండెకు తీసుకువెళ్లి, మలిన రక్తాన్ని శుద్ధీకరిస్తుంది. టి. నాగరాజు అనే వ్యక్తికి ఊపిరితిత్తులకు వ్యాధిసోకి 90 శాతం పనిచేయడం లేదు. దీంతో గుండెలోని రక్తం శుద్ధీకరణ జరగక, శరీరంలో కార్బన్‌డయాక్సైడ్ నిల్వలు పెరుగాయి. ప్రాణాపాయంలో ఉన్న ఆ రోగికి ఆంధ్రహాస్పిటల్ డాక్టర్లు వెంటనే ఎక్మో యంత్రాన్ని అమర్చి సాంత్వన చేకూర్చారు.

ఈ యంత్రం ద్వారా నాగరాజు ఊపిరి తిత్తులకు పూర్తి విశ్రాంతినిచ్చి మందులు ఇవ్వడం ద్వారా మెరుగైన ఫలితాలను సాధించవచ్చని డాక్టర్లు తెలిపారు. ఇప్పటివరకు ఆరుగురికి ఎక్మో పరికరం ద్వారా అత్యవసర చికిత్స నందించామని, వీరిలో ముగ్గురు సాధారణ జీవితం గడుపుతున్నారన్నారు. అంతర్జాతీయ ప్రమాణాల ప్రకారం 50 శాతం విజయం సాధించడం రికార్డన్నారు. ఎక్మో పరికరం నవ్యాంధ్రప్రదేశ్‌లో కేవలం ఆంధ్రహాస్పిటల్‌లో మాత్రమే ఉందన్నారు.



# పరిశుభ్రత సంస్కృతిలో భాగం కావాలి

**ముఖ్యమంత్రి చంద్రబాబు**



**విజయవాడ:** పరిశుభ్రత సంస్కృతిలో భాగం కావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రజలను కోరారు. వైద్య ఆరోగ్య శాఖ, విద్యాశాఖ, గ్రామీణాభివృద్ధి, పట్టణాభివృద్ధి శాఖల అధికారులతో ఆయన శనివారం టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. అక్టోబర్ 2 నుంచి ప్రారంభమయ్యే స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని ఒక ఉద్యమంగా నిర్వహించాలని సూచించారు. పరిశు భ్రతతోనే ప్రజారోగ్యం, ప్రజారోగ్యంతోనే ప్రగతి సాధ్యమని ఆకాంక్షించారు. దేవాలయాలు, ప్రార్థనామందిరాలను పరిశుభ్రంగా ఉంచుకున్నట్లే పరిసరాలను కూడా పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. తాగునీటి వనరులన్ని క్లోరినేట్ చేసి, క్రమం తప్పకుండా ఫాగింగ్ నిర్వహించాలని సీఎం ఆదేశించారు. దోమల ఉత్పత్తి కేంద్రాలను గుర్తించి, యాంటీ లార్వా ఆపరేషన్లు ముమ్మరం చేయాలన్నారు. ప్రతి నెలా దోమలపై దండయాత్ర–పరిసరాల పరిశుభ్రత, వనం–మనం, జల సంరక్షణ కార్యక్రమాలను ఉత్సాహంగా చేపట్టాలని సీఎం సూచించారు. పరిశుభ్రంగా ఉన్న ప్రదేశాలకుఅవార్డులు, పరిశుభ్రతకు పాటుపడేవారికి ప్రశంసాపత్రాలు ఇస్తామన్నారు. బెస్ట్ వార్డు, బెస్ట్ పార్క్, బెస్ట్ బస్టాండ్, బెస్ట్ హాస్పటల్, బెస్ట్ బరియల్ గ్రౌండ్ , బెటస్ట్ శానిటరీ వర్కర్, బెస్ట్ హెల్త్ అసిస్టెంట్ అవార్డులు అందించి ప్రోత్సహిస్తామన్నారు. వ్యక్తిగత, గృహ పరిశుభ్రతతోపాటు పరిసరాల పరిశు భ్రతకు అందరూ కృషిచేయాలని సీఎం స్పష్టం చేశారు. వైద్య ఆరోగ్య శాఖ, పట్టణాభివృద్ధి శాఖ, గ్రామీణాభివృద్ధి శాఖలు సమన్వయంగా పనిచేయాలని చంద్రబాబు కోరారు.

# జయలలిత ఆరోగ్యంపై ఆందోళన



**చెన్నై :** తమిళప్రజలంతా అమ్మగా పిలుచుకుంటున్న ముఖ్యమంత్రి జయలలిత (68) ఆరోగ్యంపై సర్వత్రా ఆందోళన వ్యక్తమవుతోంది. పది రోజుల క్రితం జ్వరం, డీహైడ్రేషన్‌తో చెన్నై అపోలో ఆస్పత్రిలో చేరిన ఆమె గురించి గత రెండు రోజుల నుంచి వైద్యులు హెల్త్ బులెటిన్‌లు కూడా జారీ చేయకపోవడం అనుమానాలకు తావిస్తోంది. లండన్ నుంచి వచ్చిన వైద్యుడు రిచర్డ్ జాన్ ఆమెకు ప్రత్యేకంగా చికిత్స అందిస్తున్నారు. జ్వరం, డీహైడ్రేషన్ అంటూ ఆస్పత్రిలో చేరినా.. ఆమెకు కొన్ని ఆరోగ్యపరమైన సమస్యలున్నాయని, అదుకే ఆమె చికిత్స పొందుతున్నట్లు తెలుస్తోంది. అయితే అన్నాడీఎంకే వర్గాలు గానీ, రాష్ట్ర మంత్రులు గానీ, చివరకు రాష్ట్ర గవర్నర్ సీహెచ్ విద్యాసాగర్ రావు గానీ దీనిపై స్పందించకపోవడం తో డీఎంకే అధినేత కరుణానిధి ప్రశ్నలు లేవనెత్తారు. దీంతో గవర్నర్ విద్యాసాగర్ రావు శనివారం సాయంత్రం 4 గంటల సమయంలో అపోలో ఆస్పత్రికి వెళ్లి జయలలితను పరామర్శించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. మరోవైపు ఆస్పత్రి ఆవరణ మొత్తం భారీగా పోలీసు బందోబస్తు ఏర్పాటుచేశారు.

జయలలిత ఆరోగ్యం నిలకడగానే ఉందని, ఆమె కోలుకుంటున్నారని రెండు రోజుల క్రితం ప్రకటించిన వైద్యులు.. ఆ తర్వాతి నుంచి బులెటిన్లు ఇవ్వడం కూడా మానేశారు. జయలలితతోపాటే ఐసీయూలో ఆమెకు తోడుగా ఉంటున్న నెచ్చెలి శశికళ అసలు బయటకే రావడం లేదు. ఆమె ఇంటికి కూడా వెళ్లడంలేదు. దాంతో ఇది రాజకీయ వర్గాలతో పాటు ప్రజల్లో కూడా తీవ్ర చర్చనీయాంశం అయింది. ఆర్థిక మంత్రి పన్నీర్ సెల్వం రెండురోజులకు ఒకసారి ఆరోగ్యం గురించి వాకబు చేస్తున్నారు గానీ, మీడియాకు చెప్పేందుకు మాత్రం వెనకంజ వేస్తున్నారు. ఏ విషయం బయటకు చెప్పొద్దని ఆమె ఆస్పత్రిలో చేరకముందే వాళ్లకు ఆదేశాలు వచ్చినట్లు అన్నాడీఎంకే కార్యకర్తలు చెబుతున్నారు. రెండు రోజల క్రితం పార్టీ అధికార ప్రతినిధి సరస్వతి మాత్రం.. జయలలిత కోలుకుంటున్నారని చెప్పారు.

**రాష్ట్రపతికి సుప్రీం న్యాయవాది లేఖ**

జయలలిత ఆరోగ్యం గురించి ఆందోళన చెందుతూ తమిళనాడుకు చెందిన సుప్రీంకోర్టు న్యాయవాది ఒకరు రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీకి లేఖ రాశారు. సీఎం ఆరోగ్యం గురించి ఎవరూ బయటకు ఏమీ చెప్పడం లేదని రీగన్ ఎస్. బెల్ అనే న్యాయవాది ఆ లేఖలో పేర్కొన్నారు. రాష్ట్ర అధికార యంత్రాంగం మొత్తం ఆగిపోయిందని, రాష్ట్ర మంత్రివర్గానికి కూడా ఆమె ఆరోగ్యం గురించి ఏమీ తెలియదని ఆస్పత్రి ప్రాంగణంలో వేలాదిమంది పోలీసులను మోహరించారన్నారు. సీఎంను చూసేందుకు గవర్నర్‌ను కూడా అనుమతించడం లేదని ఈ పరిస్థితుల ద ృష్ట్యా రాష్ట్రంలో 356వ అధికరణం ప్రకారం రాష్ట్రపతి పాలన విధించాలని, సీఎం ఆరోగ్యంపై గవర్నర్ నుంచి నివేదిక తెప్పించాలని ఆయన తన పిటిషన్‌లో కోరారు.

**నీలాకాశం కింద పచ్చటి పొలాల్లో పసుపుపచ్చని ముద్దబంతి. వాటిపై తిరిగే తుమ్మెదలు, పువ్వు, పువ్వు చుట్టూ తిరుగుతున్న సీతాకోకచిలుకలు ఆహా ఏం అందం చూడాల్సిందే కాని, భూమాత సింగారాన్ని వర్ణించడం ఎవరి తరం ..?**



# రైతులో లేని బంతిపూల సొగసు

బంతిపూల సాగు చేస్తున్న కోటేశ్వరరావు

**రాజధాని ప్రతినిధి, వెంకటపాలెం :** ఇంత అందమైన తోటమాలి జీవితంలో మాత్రం సొగసు లేదు. ఇంత పూసినా కేజీ రూ. 5 రూపాయలకు కొనే వారు లేరని వెంకటపాలెం రైతు వెన్న. కోటేశ్వరరావు తెలిపారు. రోజుకు రూ.140లతో పూలు కోయించడానికి 20 మంది ఆడకూలీలను పెట్టామని విజయవాడ మార్కెట్‌కు తీసుకు వెళితే బండి పెట్రోలు చార్జీలు కూడా రావడం లేదని ఆయన వాపోతున్నారు. ఎకరంన్నర పూలతోటకు రూ.1.70 లక్షలు ఖర్చుపెట్టానన్నారు. ఇంతవరకు దీనిమీద పైసారాలేదని, పుష్కరాల్లో వేరే చోటనుంచి బంతిపూలు మార్కెట్‌కు వచ్చాయని దళారులు చెప్పారన్నారు. దీంతో కిలో రెండు రూపాయలకు ఇమ్మంటున్నారని, అలా అయితే కోలుకోలేని నష్ట వస్తుందని కోటేశ్వరరావు ఆవేదన వ్యక్తం చేశారు. వర్షానికి,గాలికి బంతిపూల చెట్లు వాలిపోకుండా ఉండటం కోసం సాలుసాలుకు మధ్య మూడడుగుల కర్రలను పాతి వాటికి ప్లాస్టిక్ వైర్లు చుట్టామని, చూపుతూ దానికి రూ. 40 వేలు ఖర్చయ్యాయన్నారు. గత వారం తీసుకెళ్లిన బస్తాలు ఎవరూ కొనలేదని, దాంతో వాటిని మార్కెట్‌లోనే పారబోశామన్నారు. ఆదాయం లేకపోయినా చెట్టుకు పూసిన పువ్వు వాడి, ఎండిపోయేవరకు ఉంచకూడదని, అలా అయితే చెట్టంతా ఎండిపోతుందని, అందుకే పనివారిని పెట్టి వాటిని తీయించి మళ్లీ మొగ్గలు వచ్చేలా చేస్తున్నానని, ఇలాంటి పరిస్థితులు తలెత్తినప్పుడే రైతులు దిగులుతో ఆత్మహత్యా ప్రయత్నాలు చేస్తుంటారన్నారు. ఇలా ఏరి , పారబోసిన పెద్దలారీడు

- మిగతా 2 లో

# రాజధాని వార్తలు
కలం

## ఉద్యోగాలేవి.. బాబూ..!

జాబు రావాలంటే బాబురావాలని, నిరుద్యోగులకు ఉద్యోగ భృతి ఇస్తామని ఊదరగొట్టిన తెలగుదేశం, రాజ్యాధికారం చేపట్టగానే చెప్పిన దానికి ఖచ్చితంగా వ్యతిరేకంగా చేస్తుందని ప్రతిసంఘటనా రుజువు చేస్తుంది. రాష్ట్రంలో లక్షా నలభైవేల ఉద్యోగాలు ఖాళీలున్నాయి. అయినా ప్రభుత్వం రిక్రూట్‌మెంట్ చేసే ఆలోచనలో లేదు. తెలంగాణ ప్రభుత్వం పోలీసు ఉద్యోగాల నియామకాలకు, డీఎస్సీ కోసం ఉత్తర్యులు జారీ చేసింది. ఆంధ్రప్రదేశ్‌లోని యువకులు చాలా కాలం నుంచి డీఎస్సీకి, కానిస్టేబుల్, లేదా ఎస్ఐ ఉద్యోగాల కోసం కోచింగ్ తీసుకుంటూనే ఉన్నారు ...వీరిపై ఆశలు పెట్టుకున్న తల్లిదండ్రులు ఎంతోకాలంగా ఎదురుచూస్తున్నారు...చంద్రబాబు నాయుడు ఉదాసీనతతో యువత నిర్వీర్యానికి లోనవుతున్నారు. ప్రభుత్వం దీనిపై స్పందించాలని కోరుకుంటున్నారు. ఇంతే కాకుండా అంగన్‌వాడీలకు జీతాలు పెంచామని అది త్వరలో అమలు చేస్తామని ఊరించారు. నిత్యావసర సరుకులు ధరలు పెరిగి చాలీ చాలని జీతాలతో ఆర్థాకలితో ఉన్న అంగన్‌వాడీలు ఉద్యమిస్తే ఆందోళనలో పాల్గొన్నవారు ఆడవారని కూడా చూడకుండా ఈడ్చుకెళ్లి పోలీసువ్యానుల్లో పడవేయటమే కాకుండా ఖాకీల క్రౌర్యాన్ని రుచి చూపిస్తూ అంగన్‌వాడీలను ప్రభుత్వం ఉక్కుపాదంతో అణచివేసింది. ఆతరువాత వైద్యమిత్ర వంతయ్యింది. గ్రామాల్లో మహిళలు, పసిబిడ్డల ఆరోగ్యానికి ఎంతో కృషి చేస్తున్న వీరిని ప్రభుత్వం ఎలాంటి వర్తమానం లేకుండా ఉన్నపళాన ఉద్యోగాల నుంచి తొలగించింది. ఇలా చేయడం వల్ల కుటుంబాలు వీధిని పడతాయన్న కనీస అవగాహన కనపరచకపోవడం ప్రభుత్వ బాధ్యతారాహిత్యానికి నిదర్శం. మొన్నమొన్నవరకు వీఆర్‌ఓల పరిస్థితికూడా అంతే .. అంబులెన్స్ 108 వాహన ఉద్యోగులు కూడా ఇదే పరిస్థితిని చవిచూశారు. అంతెందుకు ప్రపంచస్థాయిలో రాజధానిని నిర్మిస్తామంటూ స్థానికులకు ఇక్కడే ఉద్యోగాలిస్తామంటే బీఈ, బీటెక్ చదివిన వారంతా ఉన్న ఉద్యోగాలు వదలి ఇక్కడి కొచ్చి సీఆర్‌డీఏ (రాజధాని ప్రాధికార సంస్థ) శిక్షణా విభాగంలో చేరారు. అయితే వారిని కూడా ప్రస్తుతం పట్టించుకోక పోవడంతో ఎంతో ఆగ్రహానికి గురౌతున్నారు.

అధికారం చేపట్టేవరకు కాంట్రాక్టు ఉద్యోగులను క్రమబద్ధీకరిస్తామన్న తెలుగుదేశం దానికి వ్యతిరేకంగా ఉద్యోగుల పట్ల కాఠిన్యాన్ని కనబరుస్తోంది. ఉద్యోగాలు పోవడంతో కూలీనాలీ చేసుకుందామనుకుంటే భూములన్నీ ప్రభుత్వం పరిశ్రమల కోసం సేకరిస్తోంది. పరిశ్రమలో కార్మికులుగా ఉందామనుకుంటే అవి పెట్టాల్సిన వారికోసం చంద్రబాబునాయుడు దేశదేశాలన్నీ తిరుగుతున్నారు. ఎప్పుడో రూపొందే కలల సౌధాలకు ప్రస్తుత తరం బలికావాల్సిందేనా ... ఆదినుంచి చంద్రబాబంటే ఉద్యోగ వ్యతిరేకని ఒక ముద్ర ఉంది. ప్రభుత్వం బాధ్యత వహించాల్సిన విషయాల మీదకూడా ఉద్యోగులను బాధ్యులుగా చేసి బలితీసుకుంటారని ఉద్యోగాలుకు భయం ఉండేది. దానికోసమే ఆయన తొమ్మిదేళ్లు పదవికి దూరంగా ఉండాల్సి వచ్చింది. నేను మారానంటే నమ్మరే అని పదే పదే విన్నవించుకుంటే మళ్లీ ఉద్యోగులు ఓట్లు వేసి గెలిపించారు. కాని మళ్లీ చంద్రబాబు మొదటికే వచ్చారనిపిస్తోంది. రాగానే కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను విధుల నుంచి తొలగించారు. డీఎస్సీ ఫలితాలను ఇంవరకు ప్రకటించ లేదు. యువత భవిష్యత్ అంధకారంలో ఉందని గుర్తించి వెంటనే తగు చర్యలు తీసుకోవాలి. వీరంతా అపసవ్య మార్గంలో జాతివిద్రోహులుగా మారి శాంతిభద్రతల సమస్య తలెత్తనివ్వకుండా చేయాలంటే నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించడమే ప్రభుత్వం తక్షణ కర్తవ్యం.

## రైతుల్లో లేని బంతిపూల సొగసు
(మొదటిపేజీ తరువాయి)

పువ్వులను ఆయన చూపించారు. కనీసం దసరాకైనా మంచి రేటు వస్తుందని ఆశతో ఎదురు చూస్తున్నానన్నారు. నిజానికి దసరా పండక్కి ఇంటింటికీ తోరణాలుగా బంతిపూలను కట్టే ఆచారం నవ్యాంధ్రప్రదేశ్‌లో ఉంది. అంతేకాకుండా పూజలు, రంగవల్లులు, కారులు, పందిళ్లలోనూ బంతిపూలతో అలంకరించి జీవితం సప్తరంగుల ఇంద్రధనస్సులా ఉండాలని అమ్మవారిని కోరుకునే వారంతా అందమైన బంతిపూలను మనకిచ్చిన రైతు జీవితం సుఖసంతోషాలతో నిండాలని కోరుకుంటూ వాటిని కొని రైతులకు చేయూతనిద్దాం....

## ఎంపీల కొత్త డిమాండ్లివే

**న్యూఢిల్లీ :** ఎంపీలకు జీతాలు పెంచడంతో పాటు మరిన్ని మెరుగైన వసతులు కల్పించాలంటోన్న పార్లమెంటరీ ప్యానెల్ ప్రభుత్వ, ప్రైవేటు ఎయిర్‌లైనర్స్‌ను కలిసింది. తమ డిమాండ్లను వారి ముందుంచింది


- తక్కువ ధరకే టికెట్లు విక్రయించాలి. చివరి విషయంలో బుక్ చేసుకున్నా డిస్కౌంట్ రేట్‌కే టికెట్లు అందించాలి.
- సీట్లలోనూ కోటా ఉండాలి.
- ఎయిర్‌పోర్టులలో ప్రత్యేక ఏర్పాట్లు, కౌంటర్లు ఉండాలి.
- ప్రొటోకాల్ పాటిస్తూ ఎంపీలకు సహకరించేందుకు అధికారులను ఏర్పాటు చేయాలి.
- ఉచితంగా ఆహారం అందించాలి.
- చివరి నిమిషంలో వచ్చినా తర్వగా చెక్ చేసి ముందుగా పంపించాలి. ఇరవై నాలుగు గంటలూ పనిలో ఉండే తమకు ఆదివారాలు, సెలవులూ ఉండదని, రోజుకు రెండు మూడొందల కిలోమీటర్ల ప్రయాణించే తమకు ఇలాంటి అదనపు సౌకర్యాలు కల్పిస్తే తప్పేంటని ఎంపీలు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికే బోలెడన్ని వసతులున్న తమకు ప్రత్యేక రాయితీలు, డిస్కౌంట్లు, వసతులు కల్పించాలని డిమాండ్ చేయడం సరికాదని మరికొందరు ఎంపీలు అంటున్నారు. ప్రజా ప్రతినిధులు ప్రజల సేవ కోసమే ఉన్నారు తప్ప ప్రత్యేక రాజభోగాలు అనుభవించడానికి కాదని మేధావులు విమర్శిస్తున్నారు. ఎంపీల గొంతెమ్మ కోరికలను తీవ్రంగా తప్పుబడుతున్నారు.

## కావేరీపై ఉమాభారతి కీలక సమావేశం

**న్యూఢిల్లీ :** సుప్రీంకోర్టు నూతన ఆదేశాలతో కేంద్ర జల వనరుల మంత్రి ఉమాభారతి కర్ణాటక, తమిళనాడులతో ఢిల్లీలో చర్చలు జరపనున్నారు. సుప్రీంకోర్టు అటార్నీ జనరల్ ముకుల్ రోత్గగిని తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల అత్యున్నత అధికారులతో సమావేశం జరపి సమస్యను పరిష్కరించాలని ఆదేశించ నేపథ్యంలో ఈ సమావేశం ఏర్పాటు చేశారు. ఇరురాష్ట్రాల సమావేశంలో కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ద రామయ్య హాజరవుతారు. తమిళనాడు ముఖ్యమంత్రి జయలలిత చెన్నై ఆసుపత్రిలో చికిత్స తీసుకుంటున్నందున ఆ రాష్ట్ర పీడబ్ల్యుడీ మంత్రి ఇడ పాడి పళనీస్వామి చర్చలో పాల్గొంటారని జలవనరుల శాఖ అధికార ప్రతినిధి సమీర్ సిన్హా ట్వీట్ చేశారు.




# అమరావతి పరిధి లోని గ్రామాలు




నవ్యాంధ్ర రాజధాని అమరావతి నిర్మాణంలో విజయవాడ, గుంటూరు నగరాలు కీలకపాత్ర నిర్వహించబోతున్నాయి. ఇవి రెండూ నగరపాలకసంస్థలు కూడా (కార్పోరేషన్‌లు) కావటం గమనార్హం. కృష్ణా , గుంటూరు జిల్లాల్లోని పలు మండలాలు ఈ పరిధిలో ఉన్నాయి. కృష్ణాజిల్లాలోని విజయవాడ గ్రామీణ మండలంతో పాటు ఇబ్రహీంపట్నం, పెనమలూరు, గన్నవరం, ఉంగులపాడు, కంకిపాడు, ఉయ్యూరు, జి.కొండూరు, ఆగిరిపల్లి, కంచికచర్ల, వీరులపాడు, పమిడిముక్కల, పెదపారుపూడి,తోట్లవల్లూరు రెవిన్యూ మండలాల గ్రామాలు మొత్తం రాజధాని పరిధిలోకి తొలి దశలోనే వచ్చేశాయి. గుంటూరు జిల్లాలోని తాడేపల్లి, మంగళగిరి,తుళ్ళూరు, దుగ్గిరాల, తెనాలి, తాడికొండ, గుంటూరు, చేబ్రోలు, మేడికొండూరు, పెదకాకాని, వట్టి చెరుకూరు, అమరావతి, కొల్లిపర, వేమూరు, అమృతలూరు, టి.చుండూరు, పెదకూరపాడు మండలాలలోని మొత్తం గ్రామాలు కూడా తొలి దశలోనే రాజధాని పరిధిలోకి వచ్చాయి.

### కృష్ణాజిల్లా

బాపులపాడు మండలంలోని 27 గ్రామాలు తొలివిడతలోనే సి.ఆర్.డి.ఎ. పరిధిలోకి వచ్చాయి. అవి బాపులపాడు, మల్లవల్లి, రేమల్లె, సింగన్నగూడెం, వేలేరు, శేరినరసన్నపాలెం, రంగన్నగూడెం, శోభనాపురం, కోడూరుపాడు, బంగారుగూడెం, అంపాపురం, చిరివాడ, కొయ్యూరు, బొమ్ములూరు, కంద్రిక, దంతగుంట్ల కాకులపాడు, రామన్నగూడెం, ఓగిరాల, కురిపిరాల అటు తర్వాత పాలనా సౌలభ్యం కోసం కొత్తపాలెం,బిళ్ళనపల్లి, మద్దిచెర్ల గ్రామాలను ఈ పరిధిలోకి మార్చారు.

నందిగామ మండలంలోని 24 గ్రామాలను తొలిదశలోనే సి.ఆర్.డి.ఎ. పరిధిలోకి చేర్చారు.

**నందిగామ :** కంచల, ఐతవరం, మునగచర్ల, కె.కంద్రిక, లచ్చపాలెం, అడవిరావులపాడు, లింగాలపాడు, తక్కెళ్ళపాడు, పల్లగిరి, మాగల్లు, కోడూరు,రామిరెడ్డిపల్లి, జొన్నలగడ్డ, తొర్రగుడిపాడు, కొణతమాత్మకూరు, దాములూరు, సోమవరం, రుద్రవరం, గొల్లుమూడి గ్రామాలు తొలిదశలో చేర్చబడ్డాయి. రెండవసారి పెద్దవరం గ్రామం కూడా చేర్చారు.

**గుడివాడ :** మొదటగా గుడివాడ (ఆర్), చౌటపల్లి, చిన్న యెరుకపాడు, బొమ్ములూరు, గంగాధరపురం, పెద యెరుకపాడు, మందపాడు, బిళ్ళపాడు, బేతవోలు, సీపూడి, తటివర్రు, అల్లిదొడ్డి, రామనపూడి, చిరిచింతల, సేరీ దింటకుర్రు, సిద్ధాంతం, సేరి వేల్పూరు గ్రామాలను మాత్రమే చేర్చి, రెండవ విడతగ సైదపూడి, శేరీ గొల్వేపల్లి, గుంటకుదురు, మోటూరు, కల్వపూడి అగ్రహారం, రామచంద్రాపురంలను కూడా చేర్చారు.

**నూజివీడు :** హనుమంతుని గూడెం, వెంకటాయపాలెం, అన్నవరం,ముక్కొల్లుపాడు, నూజివీడు, సుంకొల్లు, యనమదల, బాతులవారిగూడెం, రావిచెర్ల, బోరవంచ, రామన్నగూడెం, మొర్సపూడి, దేవరగుంట, జంగంగూడెం, తక్కులూరు, వేంపాడు, గొల్లపల్లె, పోలసానిపల్లె, మీర్జాపురం, పోతురెడ్డిపల్లి, పల్లెర్లమూడి, ఎం.నరసన్నపలెం, సీతారాంపురం, మర్రిబందం గ్రామాలను రాజధాని పరిధిలో చేర్చి, రెండవ దశలో నర్సుపేట, దిగవల్లి గ్రామాలను చేర్చారు.

**పామర్రు :** రాపర్ల, పామర్రు, పసుమర్రు, జువ్వనపూడి, కొండిపర్రు, అయినంపూడి, బల్లిపర్రు, జమీ గొల్వేపల్లి, కొమరవోలు, పెదమద్దాలి, అడ్డాడ, కురుమద్దాలి, కనుమూరు, ఉరుటూరు, జుజ్జువరం, జమీ దగ్గుమిల్లి వరకే పరిమితం చేసిన అధికారులు రెండవ విడత పోలవరం, ఉండ్రపూడి, నిభానుపూడి, కాపవరం, మల్లవరం, మిరియాలపాలెం, ప్రాకర్ల, యలకుర్రు, నిమ్మకూరు, నిమ్మలూరులను కూడా చేర్చటం జరిగింది.

**చందర్లపాడు :** చింతలపాడు, విభరింతలపాడు, ఏలూరు, కోనాయపాలెం, బ్రహ్మబొట్లపాలెం, మేడిపాలెం, గుడిమెట్ల, గుడిమెట్లపాలెం, బొబ్బెళపాడు, మునగాలపల్లె, ముప్పాళ్ల, తుర్లపాడు, తోటరావులపాడు, పాటెంపాడు, చందర్లపాడు, ఉస్తేపల్లి, కాసరబాద, పొక్కునూరు, కొడవటికల్లు, పున్నపల్లి, పోవూరు, వెలది కొత్తపాలెం వరకు పరిమితం చేసిన అధికారులు రెండవ విడత మరో మూడు గ్రామాలు చేర్చారు.

**మైలవరం :** కీర్తిరాయుని గూడెం, వెదురబీడం, కనిమెర్ల, పర్వతపురం, తుమ్మలగుంట, గన్నవరం, చంద్రాల మైలవరం, వెల్వడం, గణపవరం, పొందుగల, జంగాలపల్లి, చంద్రగూడెం, సబ్జాపాడు గ్రామాలను రెండవసారి మొరుసుమిల్లి, పుల్లూరు, దాసుళ్ళపాలెం, ములకలపెంట చేర్చటంతో సి.ఆర్.డి.ఎ.సరిహద్దు తెలంగాణ హద్దులను తాకింది.

**ఘంటసాల :** శ్రీకాకుళం, తెలుగురావులపాలెం, కొడాలి, కొత్తపల్లె, చినకాలపల్లె, వేములపల్లె,చిట్టూర్పు,ఘంటసాల, బోళ్ళపాడు, దేవరకోట, తాడేపల్లి, వి.రుద్రవరం, గ్రామాలు చిలకలపూడి, మల్లంపల్లి, బిరుదుగడ్డ, ఎలికల కుదురు, గాలిపర్రు, లంకలపల్లె గ్రామాలకు, రెండవసారి పూషడం, ఎండకుదురులను కూడా చేర్చారు.

**నందివాడ :** మొదట చేదురుపాడు, జనార్ధనపురం, నూతలపాడు, శ్రీనివాసపురం, నందివాడ, తుమ్మలపల్లిలకే పరిమితం చేసి, రెండవసారి కుదరవల్లి, ఇలపర్రు, పెదవిరివాడ,తమిరిశ, దండిగపూడి, గుండిపూడి, పోలుకొండ, రుద్రపాక, అనమనపూడిలను కూడా చేర్చారు.

**మొవ్వ :** ఈ మండలంలో మొదట పెడసనగల్లు, భట్ల పెనుమర్రు, అయ్యంకి, పెదపూడి, యద్దనపూడి, కూచిపూడి, జబర్లపూడి, మొవ్వ, గూడపాడు, పాలికినపాడు, పెదముత్తేవి, కోసూరు, కాజ గ్రామాలను కూడా చేర్చారు.

**చల్లపల్లి :** మొదట్లో చల్లపల్లి, వెలివోలు, నిమ్మగడ్డ, యార్లగడ్డ, వక్కలగడ్డ, పురిటిగడ్డ, లక్ష్మీపురం, చీడిపూడి, నడకుదురు, పాగోలులకు పరిమితం చేసి, ఆ తరువాత మంగళాపురం, మాజేరు గ్రామాలను కూడా చేర్చారు.

**మోపిదేవి :** ముందుగా కప్తానుపాలెం, కొక్కలిగడ్డ, బొబ్బర్లంక, మోపిదేవి, మోపిదేవిలంక, నాగాయతిప్ప, అన్నవరం, వెంకటాపురం, పెద్దప్రోలు గ్రామాలు మాత్రమే చేర్చిన అధికారులు, రెండవసారి అయోధ్య, చిరువోలు, మేళ్ళమర్రి, మేళ్ళమర్తిలంక, మెరకనపల్లి, పెదకళ్ళేపల్లి, టేకుమల్లె గ్రామాలు కూడా చేర్చారు.

**పెనుగంచిప్రోలు :** మొదట్లో ఈ మండలంలోని శనగపాడును మాత్రమే సి.ఆర్.డి.ఎ. పరిధిలో చేర్చి, రెండవసారి లింగంగూడెం, పెనుగంచిప్రోలు,ముచ్చింతల, బోడపాడు, అనిగండ్లపాడు, గుమ్మడిద్దూరు, వెంకటాపురం, కొల్లికుల్ల సుబ్బయ్య గూడెం, ముండ్లపాడు, కొనకంచి, నవాబుపేట, తోటచర్ల గ్రామాలను కూడా చేర్చారు.

**జగ్గయ్యపేట :** తక్కెళ్లపాడు, రామచంద్రునిపేట, గండ్రాయి, బూచవరం, మల్కాపురం, తిరుమలగిరి, రావికంపాడు, షేర్ మహమ్మద్ పేట, అనుమంచిపల్లి గరికపాడు, బలుసుపాడు, అన్నవరం, బూదవాడ, త్రిపురపరం, తొర్రగుంట పాలెం, చిల్లకల్లు, జయంతిపురం, కౌతావారిఅగ్రహారం, ముక్త్యేశ్వరపురం, రావిరాల,వేదాద్రి, బండిపాలెం, పోచంపల్లి, గౌరవరంలను కూడా చేర్చారు.

**వత్సవాయి :** పోలంపల్లి, దబ్బకపల్లె, వత్సవాయి, వేములపర్వ,కాకరవాయి, మాచినేనిపాలెం, తాల్లూరు, కంభంపాడు, రెబ్బవరం, వేమవరం,అల్లూరుపాడు, లింగాల, గంగవల్లి, పోచవరం, ఇందుగపల్లె, కన్నెవీడు, చిట్యాల, హస్నాబాద్, మక్కపేట, గోపినేనిపాలెం, చినమోదుగపల్లె, పెదమోదుగపల్లె, మంగొల్లు పీచుపాలెం, వీరభద్రుని పాలెం, భీమవరం.

– అమరావతి నేడు–నాడు– రేపు పుస్తకం నుంచి
దాసరి ఆళ్వారస్వామి

# సచివాలయ తరలింపు వేగిరం

### ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల భవిష్యత్ ప్రశ్నార్థకం

**రాజధాని హైదరాబాద్ :** ఆంధ్రప్రదేశ్ సచివాలయ తరలింపు పనులు వేగవంతంమయ్యాయి. ఇక ఒక్కరోజే మిగిలి ఉండటంతో పెత్తఎత్తున లారీల్లో సామాగ్రిరి ఎక్కించి తరలిస్తున్నారు. 33 ప్రభుత్వ శాఖలకు చెందిన కాప్యూటర్లు, రికార్డులు, ఫైళ్లు, ఇతర సామాగ్రిని తరలించేందుకు సుమారు 150 లారీల వరకు అవసరం అవుతుంది. ఇప్పటికే 30 నుంచి 40 లారీల్లో సామాగ్రిని నింపి వెలగపూడికి తరలించారు. మరో 50 లారీల వరకు తరలింపు జరిగింది. మిగిలిన సామాగ్రి మొత్తాన్ని శని,ఆదివారాల్లో తరలించనున్నారు. ఎల్ బ్లాక్‌లో ముఖ్యమంత్రి ఎన్.చంద్రబాబునాయుడుకు చెందిన కార్యాలయానికి సంబంధించి అవసరమైన కొన్ని కంప్యూటర్లు, రికార్డులు సోఫాలు, టేబుల్స్‌ను అట్టిపెడుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్‌పి.టక్కర్ కార్యాలయానికి సంబంధించి కూడా ఉంచుతున్నారు. ప్రతి శనివారం హైదరాబాద్‌లో ఉంటారు. హైదరాబాద్‌కు వచ్చే ఫిర్యాదులు, విజ్ఞాపనలు తదితరాలను ఆయన ఆరోజు పరిష్కరిస్తారు. ఇక ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయమైన లేక్‌వ్యూ గెస్ట్ హౌస్‌లో మాత్రం యధావిధిగా కార్యాలయం కూడా యధావిధిగానే ఉంటుంది. దానిని ప్రస్తుతానికి తరలించడం లేదు. పది సంవత్సరాల పాటు హైదరాబాద్ ఉమ్మడి రాజధానిగా ఉడటంతో పాటు 9,10 షెడ్యూల్లో ఉన్న కొన్ని కార్యాలయాలు ఇక్కడే యధావిధిగా ఉంటాయి.

**త్రిశంకు స్వర్గంలో పొరుగు సేవ ఉద్యోగులు**

దశాబ్దం పాటు సేవలు అందిస్తున్న ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల పరిస్థితి త్రిశంకుస్వర్గంగా మారింది. ఏపీ సచివాలయంలోని వివిధ శాఖల్లో 250 మందికిపైగా ఔట్ సోర్సింగ్ సిబ్బంది ఉన్నారు. ఇందులో సాధారణ పరిపాలన ప్రభుత్వ శాఖలో (జిఎడి) ఎక్కువ మంది పనిచేస్తున్నారు. మిగిలిన ప్రభుత్వ శాఖల్లో కూడా అవసరాల మేరకు వీరి సంఖ్య ఉంది ఆర్థిక శాఖ మినహా మిగిలిన శాఖలు ఇప్పటి వరకు వారిని అమరావతికి బదిలీ చేస్తూ ఉత్తర్వులు గానీ లేదా అమరావతికి రావాల్సిందిగా ఆదేశిస్తూ లేఖలుగానీ ఇవ్వలేదు. ప్రధానంగా జిఏడి వరకు కూడా ఎలాంటి ఆదేశాలు వారికి ఇవ్వకపోవడంతో ఏం చేయాలో ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు పాలుపోవడం లేదు. పై అధికారులను అడగాలంటే వారు అందుబాటులో లేరని ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు ఆవేదన చెందుతున్నారు. ఇక ఒక్కరోజే మిగిలివుండటంతో వారిలో ఆందోళన పెరుగుతుంది. అప్పటికప్పుడే బదిలీలు వెళ్లమంటే ఎలా అంటూ కొందరు ప్రశ్నిస్తున్నారు. అయితే మధ్యాహ్నం తరువాత రెండు, మూడు శాఖలు ఆఫీస్ ఆర్డర్‌ను ఆయా శాఖల్లో పనిచేస్తున్న ఔట్‌సోర్సింగ్ ఉత్యోగులకు ఇచ్చాయి. 3వ తేదీ కల్లా వెలగపూడిలో రిపోర్ట్ చేయాల్సిందిగా ఆఫీస్ ఆర్డర్‌లో కోరాయి. స్థానికతకలిగిన సుమారు 300 మందికి పైగా ఉద్యోగులు పనిచేస్తున్నారు. విభజన అనంతరం కొందరు ఆంధ్రప్రదేశ్‌కు ఆప్షన్ ఇచ్చుకోగా, మరికొందరిని ఆంధ్రప్రదేశ్‌కు కేటాయించారు. ఇందులో ప్రధానంగా 4వ తరగతి ఉద్యోగులే ఎక్కువ సంఖ్యలో ఉన్నారు. పది సంవత్సరాల పాటు ఉమ్మడి రాజధానిగా హైదరాబాద్ ఉంటుందని ఆంధ్రప్రదేశ్ పరిపాలనా హైదరాబాద్ నుంచే సాగుతుందని వారంగా తొలుగ భావించారు. అయితే దానికిభిన్నంగా ఆంధ్రప్రదేశ్ సచివాలయం ఈ ఉద్యోగులు ఆందోళన చేస్తున్నారు. తమనువెనక్కి పంపాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి, తమను తీసుకోవాలని తెలంగాణ సర్కార్‌కు పలుమార్లు విజ్ఞప్తులు చేశారు. వారిని వెనక్కి తీసుకుంటామని కెసిఆర్‌కూడా హామీ ఇచ్చారు. ఆ సమస్య ఇంతవరకు పరిష్కారం కాలేదు.



తుళ్ళూరు కళాశాలలో స్పోకెన్ ఇగ్లీష్ , సాఫ్ట్ స్కిల్క్ శిక్షణ తరగతులను శ్రీ గంజి జయరావు అకాడమీ ఆఫ్ ఇగ్లీష్ రాయాపూడి వారు తుళ్ళూరు కళాశాలలో 26.09.2016న తరగతులను ప్రారంభించిన దృశం

## అవసరమైతే ఎంపీలతో రాజీనామా చేయిస్తా : జగన్

**హైదరాబాద్ :** ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా వచ్చేదాకా తమ పోరాటం కొనసాగుతుందని, అవసరమైతే తమ ఎంపీలతో రాజీనామా చేయిస్తామని సరైన సమయంలో దీనిపై నిర్ణయం తీసుకుంటామని వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు, ప్రతిపక్ష నాయకుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి స్పష్టం చేశారు. ప్రవాసాంధ్రులతో రాత్రి లైవ్ షో ద్వారా ఆయన ముఖాముఖి మాట్లాడుతూ, ప్రత్యేక హోదాతోనే అన్ని ప్రయోజనాలు వస్తాయని అన్నారు. రాష్ట్రాన్ని అన్యాయంగా విడగొట్టారని, హైదరాబాద్ నగరం మనకు లేకుండా పోవడం వల్ల 98 శాతం పైనే కంపెనీలు కోల్పోయామని చెప్పారు. 70 శాతం ఉత్పత్తి రంగం హైదరాబాద్ లోనే ఉందని గుర్తు చేశారు. ఇప్పుడున్న మౌలిక వసతులతో మనం పోటీ పడలేమని, ప్రత్యేక హోదా వస్తేనే అన్ని వస్తాయని చెప్పారు. ప్రత్యేక హోదా వస్తే ఆదాయపన్ను కట్టాల్సిన అవసరం ఉండదని, పారిశ్రామిక రాయితీల వస్తాయని తెలిపారు. విభజన సమయంలో ప్రత్యేక హోదా ఇస్తామని కేంద్రం హామియిచ్చిందన్నారు హోదా ఇస్తాయని తెలిపారు. విభజన సమయంలో ప్రత్యేక హోదా ఇస్తామని కేంద్రం హామీయిచ్చిందన్నారు. హోదా ఇవ్వకపోయినా చంద్రబాబు మాట్లాడడం లేదన్నారు. హోదా జైట్లీ ప్రకటనను చంద్రబాబు సిగ్గులేకుండా స్వాగతించారని ధ్వజమెత్తారు. రాబోయే రోజుల్లో ప్రత్యేక హోదాఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని జగన్ చెప్పారు.

**ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మోహమ్మద్ హిదాయత్‌ను ఆంధ్రప్రదేశ్ మైనారిటీ ఫైనాన్స్ కార్పోరేషన్ అధ్యక్షునిగా నియయించింది.**

| జిల్లా | కేటగిరి | పేరు |
|---|---|---|
| గుంటూరు | చైర్మన్ | మహ్మద్ హిదాయత్ |
| విశాఖపట్నం | డైరెక్టర్ | మహ్మద్ నజీరుల్లా |
| తూర్పుగోదావరి | డైరెక్టర్ | మహ్మద్ రసూల్ |
| కృష్ణాజిల్లా | డైరెక్టం | షేక్ మొహీద్దీన్ |
| గుంటూరు | డైరెక్టర్ | షేక్ లాల్ వాజీర్ |
| ప్రకాశం | డైరెక్టర్ | షేక్ కఫీల్ భాష |
| నెల్లూరు | డైరెక్టర్ | కీర్‌మణి సర్దార్ |
| కర్నూల్ | డైరెక్టర్ | షేక్ బషీర్‌అహ్మద్ |
| అనంతపురం | డైరెక్టర్ | అల్లా బక్ష |
| అనంతపురం | డైరెక్టర్ | బి.షఫిఉల్లా |
| కడప | డైరెక్టర్ | షేక్ మహబూబ్ బాష |
| కడప | డైరెక్టర్ | షేక్ అన్వర్ హుస్సేన్ |
| చిత్తూరు | వైస్‌చైర్మన్ | ప్రవీన్ తాజ్ |

# కెనరా బ్యాంకులో బంగారం మాయం ?

- విలువ రూ.కోటి?
- దర్యాప్తులో అధికారులు

**మచిలీపట్నం :**

మచిలీపట్నం కెనరాబ్యాంకులో అప్రైజర్ మాయాజాలంతో తాకట్టు పెట్టిన వారి బంగారం కొంత బ్యాంకులో మాయమైనట్లు తెలుస్తోంది. సుమారు కోటి రూపాయలకు పైగా విలువగల బంగారు నగలు దొంగలపాలైనట్లు రూఢీ అవుతోంది. అయితే ఏమేరకు, ఎవరెవరి ప్రమేయం వల్ల ఇది జరిగిందన్న దానిపై కెనరా బ్యాంకు ఉన్నతాధికారులు విచారణ జరుపుతున్నారు. ఈ బ్యాంకులో బంగారం తాకట్టు పెట్టి డబ్బు తీసుకున్న వారి ఖాతాలు 600 వరకూ ఉన్నాయనీ, వాటి విలువ సుమారు రూ.20 కోట్ల వరకూ ఉంటుందని బ్యాంకు మేనేజర్ జయరాజు చెప్పారు. బ్యాంకులో బంగారునగలు తాకట్టు పెట్టి డబ్బు తీసుకున్న ఒక వ్యక్తికి బ్యాంకునుంచి నోటీసు రావడంతో సదరు వ్యక్తి బ్యాంకుకు వచ్చి తాను ఎప్పుడో డబ్బు కట్టేశానని చెప్పడంతో ఈవిషయం వెలుగులోకి వచ్చి కలకలం రేగింది. సాధారణంగా ఎవరైనా బంగారు నగలు బ్యాంకులో తాకట్టుపెట్టి డబ్బు తీసుకోవాలంటే ముందుగా అప్రైజర్ ఆ నగలు నిజమైనవా? కావా? అని తనిఖీ చేసి ఆనగలకు ఇంతడబ్బు ఇవ్వవచ్చునని సర్టిఫై చేసిన తర్వాతనే బ్యాంకు మేనేజర్ డబ్బు ఇస్తారు. కానీ కెనరా బ్యాంకుకు అప్రైజర్‌గా ఉన్న రామసుబ్రహ్మణ్యం ఏంమాయచేశాడో లేదో బ్యాంకు సిబ్బందిలో ఎవరు చేతివాటం చేశారో స్పష్టంగా తెలీదు గాని బంగారం కొంత మాయమైనట్లు కనుగొన్నారు. ఈవిషయం తెలిసిన వెంటనే కెనరా బ్యాంకు డీజీఎం సుశీల మచిలీపట్నం వచ్చి పూర్తిగా సమాచారం సేకరించారు. అనంతరం ఖాతాదారులతో మాట్లాడారు. బంగారానికి, డబ్బుకు ఎటువంటి కష్టం వాటిల్లదనీ, తమబ్యాంకు పూర్తిగా భద్రత ఇస్తుందని భరోసా ఇచ్చారు. ఈ విషయమై బ్యాకుమేనేజర్ జయరాజును వివరణకోరగా దీనిపై సమగ్రంగా దర్యాప్తు జరుపుతున్నామని , దర్యాప్తు పూర్తికావడానికి మూడురోజులు పడుతుందన్నారు. అప్రైజర్ రామ సుబ్రాహ్మణ్యంపై పోలీసు పెట్టామన్నారు.

## 'ప్యాకేజీలు కాదు హోదాయే కావాలి'



**రాజధాని ప్రతినిధి-విజయవాడ :** అస్తవ్యస్త విభజన వలన పూర్తిగా నష్టపోయిన ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి ప్యాకేజీలు ఏమాత్రం ఆమోదయోగ్యం కాదని, ప్రత్యేక హోదా కావాల్సిందేనని పలువురు వ్యక్తులు పిలుపునిచ్చారు. విజయవాడలోని ప్రెస్‌క్లబ్‌లో ఏపీడబ్ల్యూజే కృష్ణా ఆర్బన్‌శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక హోదా పై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ ఉపాధ్యక్షుడు అంబటి అంజనేయులు మాట్లాడుతూ ఆంధ్రుల హక్కుగా రావాల్సిన ప్రత్యేక హోదాతోనే రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధిని సాధించగలదన్నారు. హోదాతోనే ప్రత్యేక రాయితీలు వస్తాయని తద్వారా పరిశ్రమలు వచ్చిలక్షలాది యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కలుగుతాయన్నారు. రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి వడ్డే శోభనాద్రీశ్వరరావు మాట్లాడుతూ హోదా ఇవ్వడానికి కేంద్రం కుంటిసాకులు చెబుతోందని, బీజేపీ, టీడీపీలు అధికారానికి ముందు హోదాను తెస్తాం అని ప్రకటనలు చేసి, అధికారం చేపట్టాక అది సాధ్యం కాదని చెప్పడం రాష్ట్ర ప్రజలను వంచించడమేనన్నారు. ప్రత్యేక హోదాతోనే రాష్ట్రం అభివృద్ధి ముడిపడి ఉందని, హోదా సాధన కోసం అన్ని పార్టీలు, ప్రజాసంఘాలు, సంస్థలు ఉమ్మడిగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. నాగార్జున యూనివర్శిటీ రిటైర్డ్ ప్రొఫెసర్ సి.నరసింహారావు మాట్లాడుతూ అరుణ్ జైట్లీ అవాస్తవ ప్రకటనలతో రాష్ట్రానికి ప్రత్యేక హోదా లేకుండా చేయడం దారుణమన్నారు. ఉత్తరఖండ్ కేవలం ప్రత్యేక హోదా వలనే అభివృద్ధి చెందిందనే విషయం అందరికీ తెలుసని, ఈ విసయాలను మరిచి రాష్ట్రానికి చెందిన కేంద్ర మంత్రులు కూడా ప్యాకేజీకి అనుకూలంగా మాట్లాడటం వారి నీతిమాలిన రాజకీయలకు నిదర్శనమన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రెజీనా , యూనియన్ నాయకులు దాసరి నాగరాజు, ఎస్.కె.బాబు, దారం వెంకటేశ్వరరావు, కొండా రాజేశ్వరరావు పాల్గొన్నారు.

## మోడలింగ్ రంగం అభివృద్ధికి కృషి

**సాయి క్రియేటివ్ ఎంటర్‌టైన్‌మెంట్ అధినేత సాయి గొట్టిపాటి**

**లబ్బీ పేట :** మోడలింగ్, సినీ, టీవీ రంగాలలో తెలుగు అమ్మాయిలు పాల్గొనేలా తమ సంస్థ ఐదు సంవత్సరాలుగా అందాల పోటీలు నిర్వహిస్తోందని, సాయి క్రియేటివ్ ఎంటర్‌టైన్‌మెంట్ అధినేత సాయి గొట్టిపాటి తెలిపారు. అక్టోబర్ 1వ తేదీన నిర్వహించే మిస్ అమరావతి 2016 కాంటెస్ట్‌లో భాగంగా లోటస్ రెస్టారెంట్‌లో క్యాట్‌వాక్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫ్యూచరాల్ 'మిస్ అమరావతి పోటీ'లను అక్టోబర్ 1వ తేదీ నగరంలో ఎల్ఈపిఎల్ సమీపంలోని మెట్రో పాలిటన్‌లో నిర్వహిస్తున్నామని, ఈకార్యక్రమంలో నగరంలోని రాజకీయ, సినీ రంగాలకు చెందిన ప్రముఖులు పాలొంటారన్నారు.

## పంటమునిగి రైతు ఆత్మహత్య

**రాజధాని ప్రతినిధి, (అమరావతి) :** ఒకవైపు అప్పుల బాధ మరోవైపు వరదలతో ఓ రైతు కుంగిపోయాడు. అప్పు చేసి వేసిన పంటలు నీటమునగడంతో ఏమీ పాలుపోని అతను పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు ఈ ఘటన అమరావతి మండలం మునగోడులో చోటు చేసుకుంది. గడ్డం వెంకట్రావు (45) ఓ కౌలు రైతు. ఏడెకరాలు కౌలుకి తీసుకొని, 4 ఎకరాలలో మిర్చి, 3ఎకరాలలో పత్తి పంట వేశాడు. భారీ వర్షాల వల్ల ఎద్దు వాగు పొంగి రెండు పంటలు నీటమునిగాయి. దీంతో అప్పులు తెచ్చిన లక్షలాది రూపాయాలను తీర్చలేనన్న భయంతో వెంకట్రావు పురుగుమందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. గ్రామస్థుల సమాచారం మేరకు అక్కడికి చేరుకున్న పోలీసులు అతని మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం అమరావతి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఎస్సై కె.వెంకట్రావుకు భార్య, పెళ్లైన ఇద్దరు పిల్లలు ఉన్నారు. సుమారు రూ. 7 లక్షల వరకు అప్పు ఉన్నట్లు కుటుంబసభ్యులు తెలిపారు.

## చిన్న మధ్యతరహా పరిశ్రమ పెడితే రూ.ఐదు కోట్ల రుణం

**ఏలూరు :** రాష్ట్రంలో చిన్న, మధ్యతరహా పరిశ్రమల స్థాపనకు ముందుకు వచ్చే బ్రాహ్మణులకు రూ.ఐదు కోట్ల వరకూ రుణాలు అందించడానికి చర్యలు తీసుకుంటున్నామని, ఇందుకు బ్యాంకర్లు కూడా సహకరించాలని ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సంక్షేమ కార్పొరేషన్ ఛైర్మన్ ఐవైఆర్ కృష్ణారావు కోరారు. పశ్చిమగోదావరి జిల్లా ఏలూరు కలెక్టరు కార్యాలయంలో జిల్లా స్థాయి బ్యాంకర్లతో ఆయన బ్రాహ్మణులకు రుణాల మంజూరు పై సమీక్షించారు. రాష్ట్ర వ్యాప్తంగా బ్రాహ్మణ సంక్షేమ కార్పొరేషన్ నుండి 3103 మంది పేదలకు ఈ ఆర్థిక సంవత్సరంలో రుణాలందించాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. చాణుక్య పథకం కింద చిన్న, మధ్య తరహా పరిశ్రమల స్థాపనకు ముందుకు వచ్చే బ్రాహ్మణులకు రుణ సౌకర్యం అందియడంలో బ్యాంకర్లు సహకరించాలన్నారు. చిన్న తరహా పరిశ్రమలకు రూ. 10 లక్షల నుండి రూ.కోటి లోపు ప్రాజెక్టు కాస్ట్‌తోముందుకు వస్తే ఇవ్వడం జరుగుతుందని మిగిలిన సొమ్మును బ్యాంకర్లు రుణంగా లబ్ధిదారులకు అందించాలని ఆయన కోరారు.కలెక్టరు కాటంనేని భాస్కర్ మాట్లాడుతూ జిల్లాలో అక్టోబరు 7వ తేదీన ఏలూరులో, 14వ తేదీన భీమవరంలో, 18వ తేదీన తాడేపల్లి గూడెంలో బ్రాహ్మణ కార్పొరేషన్ ద్వారా దరఖాస్తులను పరిశీలించి లబ్ధిదారులకు రుణాలు అందించేందుకు తగు ప్రతిపాదనలను ఖరారు చేస్తామని చెప్పారు.

## ఇనాక్‌కు మూర్తిదేవి పురస్కారం

**న్యూఢిల్లీ :** ప్రముఖ తెలుగు రచయిత ఆచార్య కొలకలూరి ఇనాక్‌కు ప్రతిష్టాత్మక మూర్తిదేవి పురస్కారాన్ని ప్రకటించారు. ఆయన రాసిన 'అనంత జీవనం' నవలకు 2015 సంవత్సరానికిగాను ఈ అవార్డును అందజేయనున్నట్లు భారతీయ జ్ఞానపీఠ్ సంస్థ తెలిపింది. ఇనాక్‌కు ఈ నెల 29న ఢిల్లీలోని సాహిత్య అకాడమి ఆడిటోరియంలో ప్రముఖ విద్యావేత్త డాక్టర్ కపిలా వాత్స్యాయన్ ఈ అవార్డును ప్రదానం చేస్తారు. అనంతపురం జిల్లాలో ఒకరోజు కురిసిన భారీ వర్షపు నీటిని ప్రజలు ఎలా వాడుకున్నారో 'అనంత జీవనం' నవలలో చిత్రించారు. ఎస్వీవర్సిటీ వైస్‌చాన్సలర్‌గా పనిచేసిన ఇనాక్ తెలుగు భారతి, పద్మశ్రీ వంటి ఎన్నో ఉన్నత పురస్కారాలు అందుకున్నారు.

# సేవే పరమావధిగా మేరీమాత డిస్పెన్సరీ

ఆమె



డాక్టర్లు సోలీ, జైన్ ముట్టె తజమ్




మేరీమాత డిస్పెన్సరీ

రాజధాని ప్రాంతంలో సరిపడినంత వైద్య సౌకర్యాలు లేవని గుర్తించిన రెగ్యులర్ ఫ్రాన్సిస్కన్ టెరిషరీ సంస్థ సిస్టర్లు 1995లో తుళ్లూరులో డిస్పెన్సరీని ప్రారంభించి, పేదసాదలకు ,మహిళలు, పిల్లలకు వైద్యసేవలు అందిస్తున్నారు. అక్టోబరు 4 నాటికి ఈ డిస్పెన్సరీని ప్రారంభించి 22 వసంతాలు నిండిన సందర్భంగా ఈ ఆసుపత్రి నెలకొల్పడంలో సహాయ సహకారాలందించిన వారిగురించి డాక్టర్. సిస్టర్ సోలి రాజధాని వార్తలకు వెల్లడించారు. మదర్ మార్గారీటా నిర్మాణాన్ని ప్రారంభించగా మదర్ సామూల్య బెన్వినుటి వాటిని పూర్తి చేశారన్నారు. గుంటూరు బిషప్ గాలిబాలి ఆశీస్సులతో 1991లో రెవ.సిస్టర్ ఫ్లోరెల్లా ప్రాథమిక వైద్యాన్ని అందుబాటులోకి తెచ్చారన్నారు. తుళ్లూరులో వేళకాని వేళ ఏదైనా అత్యవసర పరిస్థితులు తలెత్తితే కుటుంబసభ్యులు దూర ప్రాంతాలకు తీసుకెళ్లవలసి రావడంతో పేదలకు వైద్యం అందడంలేదని గుర్తించిన సిస్టర్లు మరిన్ని వైద్యసేవలు అందించేందుకు డాక్టర్‌ను నియమించారన్నారు. డాక్టర్. సిస్టర్ జైన్ ముట్టే తజం 2002 నుంచి పూర్తి చికిత్సలను అందించారన్నారు. ఆమె కృషితో ఈ ఆసుపత్రిని 20 పడకలగా అభివృద్ధి చేసి, ప్రాథమిక వైద్యం, ప్రసూతి,శిశు వైద్యాలను అందిస్తున్నామన్నారు. రక్త పరీక్షలను నిర్వహించే ల్యాబ్‌తో పాటు అల్ట్రా సౌండ్ పరీక్షలు కూడా ఇక్కడ నిర్వహించి రోగులకు మెరుగైన వైద్యసేవలు అందిస్తున్నామని డాక్టర్ సోలి వెల్లడించారు. అంతే కాకుండా ఇక్కడి ప్రజల కోసం నేత్ర, దంత వైద్యాన్ని కూడా ప్రవేశపెట్టామన్నారు. నామమాత్రపు ఫీజుతో ఇక్కడ వైద్య సేవలు అందిస్తున్నామని ఆమె తెలిపారు.



డెంటల్ డాక్టర్ ధనలక్ష్మి

# వ్యవసాయానికి ప్రోత్సాహం

- 2020కి వ్యవసాయ రంగంలో నెంబర్ వన్‌గా నిలుద్దాం...
- యువశాస్త్ర వేత్తలకు సీఎం చంద్రబాబు సూచన

**బాపట్ల :** మారుతున్న వాతావరణం వ్యవసాయానికి పెనుసవాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారాచంద్రబాబు అన్నారు. ఆచార్య ఎన్‌జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం 48వ వార్షిక స్నాతకోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. యూనివర్సిటి ఉపకులపతి డా॥టీ విజయ్ కుమార్, రిజిస్ట్రార్ టీ సత్యనారాయణ, మాజీ మంత్రి గాదె వెంకటరెడ్డి, గాదె మధుసూదన్‌రెడ్డిలు ముఖ్యమంత్రికి పుష్పగుచ్చం అందించి ఆహ్వానించారు. యూనివర్సిటి అభివృద్ధి వివరాలతో ఏర్పాటు చేసిన ఫైలాన్ ముఖ్యమంత్రి ఆవిష్కరించారు. చంద్రబాబునాయుడు ప్రసంగిస్తూ వాతావరణ మార్పు వల్ల వ్యవసాయ దిగుబడులు సగటున 4.5 నుండి 9.0 శాతం వరకు తగ్గే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. భూసారాన్ని అభివృద్ధిచేసే వ్యవసాయ పద్ధతులను, సాగునీటి యాజమాన్యం, వ్యవసాయ పంటల వైవిధ్యం, రైతులకు సమాచారాన్ని అందించే మాధ్యమాల అభివృద్ధి తో పంటల బీమాతో నష్టాలను తగ్గించవచ్చున్నారు. భవిష్యత్తులో యువత వ్యవసాయ వృత్తివైపు ఆసక్తి చూసే విధంగా ఆకర్షించాలన్నారు. వ్యవసాయం మన దేశంలో ఒక .జీవన భృతిగానూ, ఆహార భద్రతను కలిగించేదేగాక, జీవన భృతిగానూ, ఆహార భద్రతను కలిగించేదేగాక, విదేశీ మారకద్రవ్యాన్ని ఆర్జించడంలో కూడా తోడ్పడుతుందన్నారు. దేశవ్యాప్తంగా అనేక కారణాల వలన రైతులు ఆత్మహత్యలకు పాల్పడటం అందరినీ కలసివేస్తుందన్నారు. భారతదేశంలో వ్యవసాయ దిగుబడుల స్థాయి 2016 చివరి నాటికి ప్రపంచ దేశాలు కు పోటీగా నిలవాలని యువశాస్త్రవేత్తలను కోరారు. ముఖ్యమంత్రిగా తన విజన్‌లో 2020 నాటికి భారతదేశంలో నెంబర్ వన్‌గాను, 2050 నాటికి ఏపీ వ్యవసాయ ప్రపంచదేశాలకు మార్గదర్శకంగా నిలవాలన్నారు. 149 రూపాయిలకే అన్ని సాంకేతిక విభాగాలకు సంభందించిన నెల్‌వర్క్‌లను పంపిణీ చేసేందుకు 80 శాతం పనులను పూర్తి చేశామన్నారు. రైతుల కోసవవర్మికంపోస్టు ప్రత్యేక యూనిట్‌ల ఏర్పాటుకు కృషి చేస్తున్నామన్నారు. రాష్ట్రంలో ముఖ్య వ్యవసాయ పంటల దిగుబడి తక్కువగా ఉందని, దిగుబడులను పెంచేందుకు మంచి విత్తనాన్ని రైతులకు సరఫరా చేయటం, సక్రమ ఎరువులు వాడకం, సూక్ష్మ పోషక లోపాలను సవరించడం, నీటి పారుదల సౌకర్యాలను పెంపొందించడం అవసరమని చంద్రబాబు అన్నారు. దీనితోపాటు ప్రకృతి వనరులను సక్రమంగా వినియోగించి ఆరోగ్యకరమైన పర్యావరణాన్ని భావి తరాలకు అందజేయాల్సి ఉందన్నారు. ఎన్‌జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయ ఉపకులపతి డా॥టి విజయ కుమార్ మాట్లాడుతూ వ్యవసాయ విద్య, పరిశోధన, విస్తరణ ముఖ్య అంశాలతో 50 సంవత్సరాలుగా విశ్వవిద్యాలయం గణనీయమైన కృషి చేస్తుందన్నారు. 10 కళాశాలలు, 36 పరిశోధనా స్థానాలు, 13 జిల్లా ఏరువాక కేంద్రాలు, 12 కృషివిజ్ఞాన కేంద్రాల ద్వారా వ్యవసాయంలోనూ, వ్యవసాయ సాంకేతిక విభాగంలోనూ, గృహ విజ్ఞానంలోనూ సేవలు అందిస్తుందన్నారు. ఇప్పటి వరకు విశ్వవిద్యాలయం ద్వారా 401 వివిధ పంటల అధిక దిగుబడి, హైబ్రీడ్ వంగడాలు రూపొందించబడ్డాయన్నారు.బిపిటి-5204, స్వర్ణ, ఎంటియు-1121, ఎంటియు-1001 వంటి రకాలు సుమారు 10 మిలియన్ల లక్షల ఎకరాల్లో సాగుచేయబడుతోందని వెల్లడించారు. ఈ విశ్వ విద్యాలయ విద్యార్థులు ఎందరో భారత వ్యవసాయ పరిశోధనా మండలి (ఐసిఎఆర్) నిర్వహించే జూనియర్ గేట్ 2014-15లో మంచి ర్యాంకులను సాధించారని, 81 మంది పీహెచ్‌డీ విద్యార్థులు భారతప్రభుత్వం నుంచి ఇన్‌స్పైర్ ఫెలోషిప్ పొందారన్నారు. అనంతరం ఆంధ్రప్రదేశ్,తెలంగాణా రాష్ట్రాలకు చెందిన 26 మంది పీహెచ్‌డీ (వ్యవసాయంలో) విద్యార్థులకు, (గృహవిజ్ఞాన) పిహెచ్ డీలో ఒక్కరు, ఎంఎస్‌సీ 207 మంది, ఎంఎస్‌సీ బయోటెక్నాలజీ 5, ఎంబీఎంలో 15మంది మొత్తం 224 మంది ప్రత్యక్షంగా, 41 మంది పరోక్షంగా మొత్తం 946 మంది విద్యార్థులకు పీజీ డిగ్రీలను, అండర్ గ్రాడ్యుయేట్ కోర్సులైన బిఎస్సీ737, బిటెక్, గృహ విజ్ఞాన మొత్తం 289 మంది ప్రత్యక్షంగానూ, 450 మంది పరోక్షంగానూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు, విశ్వవిద్యాలయ ఉపకులపతి డా॥టీ విజయ కుమార్, రిజిస్ట్రార్ టీ సత్యనారాయణ, వ్యవసాయశాఖామాత్యులు ప్రత్తిపాటి పుల్లారావులు డిగ్రీ పట్టాలను, అవార్డులను పంపిణీ చేశారు. స్నాతకోత్సవంలో విద్యాలయ రిజిస్ట్రార్ డాక్టర్ పివి సత్యనారాయణ, డీన్‌ఆఫ్ అగ్రికల్చర్ డాక్టర్ టి. రమేష్ డా॥ డీ వీరరాఘవయ్య, బాపట్ల వ్యవసాయ అసోసియేట్ డీన్ డాక్టర్ పిఆర్‌కె ప్రసాద్‌లు. బహుమతులను పంపిణీ చేశారు. హోంశాఖ మంత్రి నిమ్మకాయల చిన్న రాజప్ప, ఎంఎల్‌సి రామకృష్ణ, రేపల్లే శాసనసభ్యులు అనగాని సత్యప్రసాద్, వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనంద్‌బాబు వేగేశన ఫౌండేషన్ ఛైర్మన్ నరేంద్రవర్మ, జిల్లా కలెక్టర్ కాంతిలాల్ దండే, ఎస్పీ నారాయణనాయక్, ఆర్‌డిఓ నరసింహులు, అధ్యాపకులు, అధికారులు కార్యక్రమంలో పాల్గొన్నారు.




స్నాతకోత్సవంలో మాట్లాడుతున్న సీఎం చంద్రబాబు

# రాష్ట్రంలో 3 విమానాశ్రయాలు



**రాజధాని ప్రతినిధి ,(విజయవాడ) :** ఏపీలో మూడు విమానాశ్రయాల నిర్మాణానికి కేంద్రం పచ్చజెండా ఊపింది. విజయనగరం జిల్లా భోగాపుం, నెల్లూరు జిల్లా దగదర్తి, కర్నూలు జిల్లా ఓర్వకల్లులో విమానాశ్రయాలు నిర్మించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఇందులో భోగాపురం విమానాశ్రయాన్ని అంతర్జాతీయ స్థాయిలో నిర్మించాలని యోచిస్తోంది. ఢిల్లీలో పౌరవిమానయానశాఖ నిర్వహించిన ఉన్నతస్థాయి కమిటీ సమావేశంలో ఈమూడు ఎయిర్‌పోర్టు నిర్మాణానికి సంబంధించి అనుమతులు మంజూరు చేస్తున్నట్లు వెల్లడించింది.

**భోగాపురం ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు**

ఈ విమానాశ్రయాన్ని వరల్డ్‌క్లాస్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టుగా నిర్మించబోతున్నారు. ఇందులో సమాంతర రన్‌వేలు వుంటాయి. ఇనుస్ట్రుమెంట్ ఫ్లైట్ రూల్స్ (ఐఎఫ్‌సీ) ఆపరేషన్స్‌తోపాటు, భారీ విమానరాకపోకలకు వీలు కల్పించేలా ఎయిర్‌పోర్టు నిర్మాణం వుండనుంది. అలాగే విమానయాన సంబంధిత పరిశ్రమల స్థాపన, ఎయిర్ క్రాఫ్ట్‌ల మెయింటెనెన్స్, రిపేరు, ఓవర్‌హాల్ సౌకర్యాలుంటాయి. లేబరేటరీలు, రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ సెంటర్ నిర్మాణం, మల్టీ మోడల్ లాజిస్టిక్స్, ఎగ్జిబిషన్, కాన్ఫరెన్స్ సెంటర్లు,లీజర్, ఎంటర్‌టైన్‌మెంట్ సెంటర్లు, విమానయాన విద్య శిక్షణా వసతుల కల్పన జరుగుతుంది. విశాఖపట్నం నగరానికి 45 కిలోమీటర్ల దూరంలో భోగాపురం వద్ద ఈ విమానాశ్రయం నిర్మించడానికి 5,311 ఎకరాలు కావల్సి వుంటుందని ప్రభుత్వం అంచనా వేశారు. దీనిలో భాగంగా ఇప్పటికే 2,800 ఎకరాలను గుర్తించారు. మొత్తం భూమిలో 43 శాతం ప్రభుత్వ భూమి వుండగా మిగిలిన 57 శాతం ప్రైవేటు భూమిని సేకరించాల్సి వుంది.

**దగదర్తి గ్రీన్‌ఫిల్డ్ ఎయిలిలి-రపోర్ట్**

నెల్లూరుకు 30 కిలోమీటర్ల దూరంలోని దగదర్తి ప్రాంతంలో గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్ నిర్మించనున్నారు. గుంటూరు-చెన్నై జాతీయ రహదారికి ఇది అతి సమీపంలో వుంటుంది.ఈ విమానాశ్రయం నిర్మాణానికి 1390 ఎకరాలు కావల్సి వస్తుందని అధికారులు అంచనా వేశారు. దీనిలో 840 ఎకరాలు ప్రభుత్వ భూమి వుండగా, మిగిలిన 290 ఎకరాలు రైతుల నుండి సేకరించాల్సి వుంది. ఈ ఎయిర్‌పోర్ట్‌ను పీపీపీ పద్ధతిలో నిర్మిస్తారు. ఈపోర్ట్ నిర్మాణానికి ఇప్పటికే మూడు సంస్థలు పోటీ పడుతుండగా, హడ్కో సంస్థ 70 కోట్ల రునం మంజూరు చేసింది.

**ఓర్వకల్లు గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్**

కర్నూలు నగరానికి 26 కిలోమీటర్ల దూరంలో వున్న ఓర్వకల్లు గ్రామం వద్ద దీనిని నిర్మిస్తున్నారు. ప్రధానంగా మైనింగ్, ఫుడ్‌ప్రాసెసింగ్ రంగాలకు ఈ ఎయిర్‌పోర్టు వుపయోగకరంగా వుంటుందనే యోచనతో 1000 ఎకరాల్లో దీనిని నిర్మించేందుకు అంచనాలు సిద్ధం చేశారు. ఇక్కడ కూడా మూడొంతులు ప్రభుత్వ భూమి వుండగా, మిగిలిన 240 ఎకరాలు రైతుల నుండి ఇప్పటికే సేకరించింది. దీనిని కూడా పీపీపీ పద్ధతిలోనే నిర్మించనున్నారు. తొలిదశలో ఎర్త్ వర్క్, రన్‌వే, ట్యాక్సీవే, ఆప్రాన్, టెర్మినల్ బిల్డింగ్, ఇతర భవనాలు, ఇంటర్నల్‌రోడ్, కార్ పార్కింగ్, ప్రహరీగోడ నిర్మాణం, డ్రైనేజీ వ్యవస్థ, ఎలక్ట్రికల్ వర్క్ వంటి పనులు 88 కోట్ల రూపాయలతో చేపట్టేందుకు, మలిదశలో 112 కోట్లతో మిగిలిన పనులు పూర్తి చేసేలా అంచనాలు సిద్ధం చేశారు.

### జనరల్ స్టోర్స్

| | | | |
|---|---|---|---|
| శ్రీ విజయలక్ష్మి | తుళ్ళూరు | చందోలు సత్యనారాయణ | 9441411432 |
| ఎపి.ఎస్.ఆర్. | తుళ్ళూరు | పురపాటి శ్రీనివాసరావు | 94411 28030 |
| ఖాజా ఖాదార్ | రాయపూడి | షేక్ జానీ | 9948450761 |
| తేజశ్వి | మందడం | నన్నపనేని నరేష్ | 9063631234 |
| దాదా | రాయపూడి | కౌసర్ | 99890 35143 |

### రియల్ ఎస్టేట్

| | | | |
|---|---|---|---|
| శ్రీ సాయిరామ్ | తుళ్ళూరు | పి. పోతురాజు | 9985853188 |
| వంశీకృష్ణ | పెదపరిమి | ఎ.రాము | 9848551688 |
| క్యాపిటల్ | తుళ్ళూరు | వి.వీరాంజనేయులు | 9346229631 |
| నాగార్జున | రాయపూడి | చెరుకూరి బాబి | 7287098458 |
| రియల్‌టర్స్ | రాయపూడి | ఎండి ఆదామ్ | 9441754056 |

### సెలూన్ షాప్

| | | | |
|---|---|---|---|
| స్టైల్ ఫర్ మెన్ | తుళ్ళూరు | ఎస్.ఎమ్.జాని | 9440307123 |
| వెస్ట్రన్‌లుక్ | పెనుమాక | గోపి | 9908183377 |

### రెస్టారెంట్స్

| | | | |
|---|---|---|---|
| గోదావరి రుచులు | తుళ్ళూరు | యన్.రామరాజు | 9703908055 |
| బిర్యానిస్ | విజయవాడ | ------ | 7032202222 |
| శ్రీ విజయ గణపతి బ్రాహ్మణ | విజయవాడ | కె.లక్ష్మి,గణపతి | 9948462515 |
| అతిథి | వెలగపూడి | సందీప్ | 9441 228460 |
| చినస్వామి రాజధాని | సచివాలయం ప్రాంతం | | 9963441052 |

### జ్యూయలర్స్

| | | | |
|---|---|---|---|
| లలిత | తుళ్ళూరు | నాలమాలు మధు | 7905505854 |
| రాజా | తుళ్ళూరు | ప్రభురాజా | 9581500500 |

### షాప్స్

| | | | |
|---|---|---|---|
| రేమాండ్స్‌టైలర్స్ | తుళ్ళూరు | ఎస్.కె. జాని | 9492470426 |
| వర్షిత ఫోటోస్టాట్ | రాయపూడి | పోతురాజు | 9985853188 |
| రాయల్ ఫర్నిషింగ్స్ | తుళ్ళూరు | కె. సుబ్బారావ | 9492485385 |
| బిస్మిల్లా పెయింటింగ్ వర్క్స్ | రాయపూడి | షేక్. మజీదు | 7095880828 |
| కె.జి .ఎన్. కారు ట్రావెల్స్ | రాయపూడి | ఎస్.కె.సుబాని | 97040 74820, |
| సి .ఓ వైభవ్ డ్రెస్సెస్ | తుళ్ళూరు | వెంకట పున్నారావు | 08645-244484 |
| ఓ.కె.టైలర్స్ | తుళ్ళూరు | వెంకటేశ్వరరావు | |
| చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంకు | రాయపూడి | | 08645244266 |
| శైవక్షేత్రము | తాళ్ళాయపాలెం | శివస్వామిజీ | 08863297856 |
| ఉంగరాల హుస్సేన్ టెంట్‌హౌస్ | రాయపూడి | ఉంగరాల . ఖాజ | 9441275466 |
| లాస్య డిజిటల్ స్టూడియో | రాయపూడి | రవికుమార్ | 9491647400 |

### ట్రేడర్స్

| | | | |
|---|---|---|---|
| సాయి గణేష్ | వెలగపూడి | జొన్నలగడ్డ మనోజ్ కుమార్ | 7382371111 |
| శ్రీ చంద్రిక | రాయపూడి | కోలా శ్రీనివాసరావు | 9908073516 |

### ఎలక్ట్రికల్ వర్క్

| | | | |
|---|---|---|---|
| ఫయాజ్ | రాయపూడి | షేక్. కలాం | 9440521023 |
| న్యూస్టార్ | రాయపూడి | షేక్. ఖాజా | 9553741230 |
| స్టార్ | విజయవాడ | ఎస్.కె.షరీఫ్ | 97038 14862 |
| గ్రీన్ అండ్ కూల్ | తుళ్ళూరు | ఎస్. జాని | 96031 06678 |

## స్వచ్ఛ మైసూర్

**మైసూరు :** దేశవ్యాప్తంగా ఉన్న 73 నగరాల్లో మైసూర్ 'స్వచ్ఛ' అవార్డుకు ఎంపికైంది. బహిరంగ విసర్జనలేని నగరంగా 10లక్షల జనాభా కలిగిన ఈ నగరం ప్రథమస్థానంలో నిలిచింది. ఈ నెల 30న న్యూఢిల్లీలో నిర్వహించనున్న 'స్వచ్ఛ భారత్ శపథ్' కార్యక్రమంలో ప్రధాని నరేంద్రమోదీ అవార్డు, ధృవపత్రం అందచేస్తారు.

## వివిధ కక్ష్యల్లో ఎనిమిది రాకెట్లు

- పీఎస్ఎల్‌వీ సీ-35 ఘన విజయం
- నూతన అధ్యాయానికి ఇస్రో శ్రీకారం
- ఏడాది చివరలో మార్క్ -3 ప్రయోగం



**సూళ్లూరుపేట :** సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ (షార్) నుంచి ప్రయోగించిన పోలార్ శాటిలైట్ లాంచ్ వెహికల్ సీ-35 ఘన విజయం సాధించింది. తొలిసారిగా బహుళ కక్ష్యలోకి ఉపగ్రహాన్ని ప్రవేశపెట్టి అంతర్జాతీయ దృష్టిని ఆకర్షించి ఇస్రో నూతన అధ్యాయానికి శ్రీకారం చుట్టింది. ఇప్పటి వరకు ఇస్రో చరిత్రలో అత్యంత సుదీర్ఘ ఉపగ్రహాలను ప్రయోగించిన 15 నిమిషాలకు స్కాట్ శాట్-1, భూమికి 730 కిలో మీటర్ల ఎత్తులోని సూర్యావర్ణవర్తన ధృవ కక్ష్యలోకి ప్రవేశపెట్టిన ఒకటిన్నర గంట అనంతరం 11.10 కి మొదలై 20నిమిషాలలో 7 ఉపగ్రహాలను కక్ష్యలోకి చేర్చారు. కక్ష్యలోకి ప్రవేశపెట్టె టప్పుడు రెండు సార్లు ఇంజన్‌ను ఆఫ్‌చేసి ఆన్ చేస్తారు.2.11 నిమిషాలకు రీస్టాట్ అవుతుంది. ఈ ప్రయోగం వల్ల సముద్రంలో వచ్చే తుపానులు, సునామీలు, వాతావరణ పరిస్థితులను ముందుగానే తెల్పుతుంది. ఈ సందర్భంగా ఇస్రో చైర్మన్ విలేకరులతో మాట్లాడారు. ఇస్రో శాస్త్రవేత్తల శ్రమ ఫలితమే ఈ ఘన విజయమనీ, భవిష్యత్‌లో కూడ ఇలాగే శ్రమించి మరెన్ని విజయాలను ఇస్రో ఖాతాలో చేర్చుకునేందుకు కృషిచేస్తామన్నారు. ఒకే రాకెట్ ద్వారా రెండు కక్ష్యలోకి ఉపగ్రహం ప్రవేశపెట్టామనీ, భవిష్యత్తులో మరిన్ని ప్రయోగాలు చేస్తామని తెలిపారు. ఒక నెలలో రెండు మూడు ప్రయోగాలు చేస్తున్నామని తెలిపారు. మూడో ప్రయోగ వేదిక ఇప్పటికిప్పుడు అవసరం ఉండకపోవచ్చునని తెలిపారు. ప్రపంచ దేశాలన్నీ సీఎస్ఎల్‌వీ వైపే చూస్తున్నాయని, దీని ద్వారా విదేశీ దిశలో దూసుకుపోతోందని వివరించారు. ఈ ఏడాది చివర్లలో మార్క్-3, నవంబర్‌లో పీఎస్ఎల్‌వీ సీ-36 రాకెట్ రీసోర్ట్స్ శాట్‌ని ప్రయోగించనున్నామన్నారు. అక్టోబర్ 4న జీశాట్ -18ని ఫ్రెంచ్ గయానా నుంచి ప్రయోగించనున్నట్లు తెలిపారు. షార్ డైరెక్టర్ కున్హికృష్ణన్, వీఎస్ఎస్‌సీ డైరెక్టర్ డాక్టర్ శివన్, శాటిలైట్ డైరెక్టర్ ఓబీ రాఘవరెడ్డి, ఐపీఎస్సీ డైరెక్టర్ ఎస్. రాకేష్, పీఎస్ఎల్‌వీ మిషన్ డైరెక్టర్ జయకుమార్ శాస్త్రవేత్తలకు అభినందనలు తెలిపారు.

**ప్రముఖుల అభినందనలు**

పోలార్ శాటిలైట్ లాంచ్ వెహికల్ సీ-35 ఘన విజయం సాధించినందుకు కృషిచేసిన ఇస్రో శాస్త్రవేత్తలకు రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ, తిరుపతి ఎంపీ వి.వరప్రసాద్, ఎమ్మెల్యే వాకాటి నారాయణరెడ్డి, సూళ్లూరుపేట ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య, సీపీఐ జిల్లా కార్యదర్శి మోదుగుల పార్థసారథి తదితరులు అభినందనలు తెలిపారు.

స్వస్తిశ్రీ చాంద్రమానేన శ్రీ దుర్ముఖినామ సంవత్సరం

# నాడీ జ్యోతిష్యం

ఆకుల వేణునాథ్ సిద్ధాంతి
cell : 90324 50197

## 12 రాశుల ఫలితాలు సెప్టెంబర్ 25 - అక్టోబర్ 2

**మేషరాశి :** 07సం॥ నుండి 13 సం॥ వయస్సు వారికి వివాహాది శుభకార్యాలు జరుగుట సంతానం ప్రేమ సంబంధాలు శుభముహుర్తాలు అనుకోకుండా సంఘటనలు లాటరీ అదృష్ట యోగంలాగ జరుగుతాయి. అన్ని విషయాలలో భయం లేదు కాని ఆర్థిక రంగములలో అనేక అనుభవాలతో వస్తుంది. స్త్రీలకు బాగుంటుంది. పురుషులకు ఖర్చులు ఎక్కువ సంసార సౌఖ్యం మిశ్రమ ఫలితాలు పొందుతారు.

**వృషభరాశి:** 13 సం॥ నుండి 20సం॥ వయస్సు వారికి భయం లేదు కుటుంబ సమస్యలతో పోరాటం జీవనగమనంలో కుటుంబ సభ్యులు అందరు మొండి పట్టుదల గత అనుభవాలు గుర్తు పెట్టుకొని ముందు చూపుతో సమస్యలను తెల్సుకుంటారు. దైవభక్తి శ్రద్దలు దైవానుగ్రహం కార్యాక్రమాలు ఆచరించుతారు. సంతానం విషయంలో వివాహాది శుభకార్యాలు నెరవేరుతాయి.

**మిథునరాశి :** 20 సం॥ నుండి 26 సం॥ వయస్సు వారికి భవిష్యత్‌ను ముందే ఊహించుతారు అందువల్ల మాయోపవేషదారణతో ప్రతి విషయం కర్మ,కర్త, క్రియలు దైవభక్తి క్రియలు అనుగ్రహం పొందుతారు. ఆర్థికరంగం కావలసినంత వరకు లభిస్తుంది. అంతర్గిత: భార్య/భర్తలు తల్లి, తండ్రి ఆర్థిక అనేక సమస్యలు వెంటాడుతాయి విడిపోవుట, కోల్పోవుట జాగ్రత్తలు ఉంటాయి.

**కర్కాటక రాశి:** 27సం॥ నుండి 32 సం॥ వయస్సు వారికి సర్వసుఖ సౌఖ్యాలు అంతా హ్యాపిగా అనందంగా సాగిపోతుంది.ఎంత టెంక్షెన్స్ ఉన్న హ్యాపి దేర్య సాహసాలు ప్రకటించి ఆర్థికరంగంలో బడు పోరపాట్లు నీచులు దుర్మార్గుల చేతిఓ మోసపోవుట జరుగవచ్చు. సంతానం విషయంలో ప్రేమ వివాహాది శుభకార్యాలు జరుగవచ్చును.అనేక టెంక్షన్‌తో అనారోగ్యాలు జాగ్రత్తలు పాటించడం మంచిది.

**సింహరాశి:** 33సం॥ నుండి 39 సం॥ వయస్సు వారికి ప్రేమ వివాహాది శుభకార్యాలు జరుగుట దినదినాభివృద్ధి నిదానంగా వృత్తి వ్యాపారాలు ఉద్యోగాలందు అభివృద్ధి బందుమిత్ర సపరివారం అందరికి శుభం శుభకార్యాలు ఆనందం ఉండవచ్చు సంతానం ప్రేమ వివాహాది శుభకార్యాలు దినదినాభి వృద్ధి తాతలు ముతాతలు గుర్తుకోస్తారు మొత్తం మీద అంతా హ్యాపీగా సాగిపోతుంది.

**కన్యరాశి :** 40సం॥ నుండి 45 సం॥ రాల వయస్సువారికి అనుకోకుండా ప్రేమ వివాహాది శుభకార్యాలు జరుగుతాయి. బందుమిత్ర దావోదులు ఆస్తి పాస్తులు సమస్యలు రావచ్చు. ప్రతి విషయం సంఘటనలలో అనేక జీవితాలనుభవాలు పొందుతారు. అంతర్గిత: దైర్య సాహసం అన్ని విషయాలలో బలహీనం అవుతూ భవిష్యత్‌ను అంచనాలు వేస్తు కుంటుంబ సంరక్షణ చేస్తారు.

**తులారాశి :** 46సం॥ నుండి 52 సం॥ రాల వయస్సు వారికి దేవభక్తి క్రియలు దానధర్మలు ప్రతి విషయం అడిగి తెలుసుకొని మంచి పని అంటేనే ముందుకు వెళతారు. ఎంత జాగ్రత్తలు పాటించినను పొరబాట్లు చేస్తారు. సంతానం విషయంలో బహిర్గత: అంతర్గిత: మానసిక టెంక్షన్స్ ఉంటాయి. మొత్తం మీద ప్రతి విషయంలో కుటుంబావృద్ధికి కావలసిన ఆర్థిక మానసిక ప్రసాంతత లభిస్తుంది.

**వృశ్చికరాశి :** 53 సం॥ నుండి 58 సం॥రాల వయస్సు వారికి ప్రేమ వివాహాది శుభకార్యాలు అనేక మానసిక టెంక్షన్స్‌తో పూర్తి అవుతుంది. దినదినాభివృద్ధి స్త్రీల యోగం అదృష్టం వల్ల అధిక ధనం నిల్వ ఉంటుంది. ప్రతి విషయం అడిగి తెలుసుకొని దానదర్మ దైవభక్తి ప్రతిది మంచిది అంటే చేస్తారు. ఎంత జాగ్రత్తలు పాటించిన అంతర్గిత: కోరికలు మదన వల్ల బహు పొరపాట్ల ఉండవచ్చు జాగ్రత్తలు తీసుకోవాలి.

**ధనస్సురాశి :** 59 సం॥ నుండి 65 సం॥రాల వయస్సు వారికి దైర్యసాహసాలు మొండితనం పట్టుదలతో దినదినాభివృద్ధి వృత్తి ఉద్యోగ వ్యాపారాదులందు పొందుతారు. అనుకోకుండా ప్రేమ వివాహాది శుభకార్యాలకు అవకాశం స్త్రీలు/ భార్య/ పిల్లలు అందరి అదృష్టంతో హ్యాపి ఫీలింగ్ గృహ అలంకరణ వస్తువులు మార్పులు చేర్పులు చేస్తారు. అంతర్గిత: బహిర్గత: సంతృప్తి కలుగును.

**మకరరాశి :** 66 సం॥ నుండి 72 సం॥రాల వయస్సు వారికి ఆందోళన, ఆతురత తొందరపాటుతో నిర్ణయాలు తీసుకోని జీవితంలో అనేక అనుభవాలు పొందుతారు తండ్రి,తాత, ముత్తాతలు గుర్తు కొస్తారు. నీచుల చేతిలో మోసపోవుట శారీరక మానసిక సర్వం కోల్పోవుట ఆప్త అవమాన భంగములు అంతర్గితం కోరికలు వల్ల పొందుతారు. సంతానం యోగ అదృష్టం వల్ల కొంత మిగులుతుంది. ఏ విధమైన 2 నెలలు చాలా జాగ్రత్తలు పాటించుట మంచిది. అన్నీ సమస్యలు ఉండవచ్చు.

**కుంభరాశి:** 73 సం॥ నుండి 78సం॥రాల వయస్సు వారికి అనేక మానసిక టెంక్షన్స్‌తో రహస్యం, గుట్టు, దైర్యం, సాహసం ప్రకటించి లోపాలను సరిదిద్దుకుంటూ సంతానం యోగం అదృష్టంతో జీవితం ముందుకు సాగుతారు. దినదినాభివృద్ధి పొందుతారు. తల్లి, తండ్రి, ఆత్మ, శారీరక దృఢత్వంతో ముందుకు సాగుతారు. మొత్తం మీద అంతా హ్యాపీగా జీవితం సాగించుకునే ప్రయత్నాలు చేస్తారు.

**మీనరాశి :** 0 నుండి 6సం॥ రాల వయస్సు వారికి దైవభక్తి దాన దర్మలు వివాహాది శుభకార్యలు వృత్తి, ఉద్యోగ వ్యాపారాదులు యందు దినదినాభివృద్ధి అంతర్గిత: బహిర్గత: నిల్వ ధనం ప్రతి విషయం ఆచితూచి ఆలోచించి మంచిది. అంటేనే ధనము ఖర్చు చేయుదురు. భార్య/ భర్తలు అంతర్గత: సర్వసుఖసౌఖ్యాలు ఆనందం కుటుంబం అభివృద్ధి కోసం అందరు కష్టపడి అభివృద్ధి చెందుతారు.

# అమ్మో! ఈ రోజుల్లో ఇవి సాధ్యమా?

# ఆరోగ్యం


డాక్టర్. మంతెన సత్యన్నారాయణ

ఈ పుస్తకం పేరు చదివిన దగ్గర్నుండీ అందరికీ మనసులో మెదిలే మాట "ఈ రోజుల్లో పెందలకడనే తినడం ఎలా సాధ్యపడుతుంది? ఇలాంటి విషయాలు ఈ రోజుల్లో చెబితే ఎలా" అని. ఉద్యోగస్తులు, వ్యాపారస్తులు ఆలస్యంగా ఇంటికి రావడం వలన ప్రొద్దుపోయి భోజనం చేస్తున్నారు అనుకోవడానికి లేకుండా అటు వ్యవసాయం చేసే రైతులు, ఇటు కూలిపని చేసుకునే వారితో పాటు రోజంతా ఇంట్లో ఉండే స్త్రీలు, పిల్లలతో సహితంగా ఎవరిని మినహాయించడానికి లేకుండా మొత్తం సమాజమంతా ఒకే విధంగా రాత్రి 9 గంటల నుండి 11 గంటల మాధ్య భోజనాలు చేస్తున్నారు.

ఇలా రాత్రివేళ తినడం వలన ఏమి జరుగుతుందో దాని పర్యవసానం ఏమిటో అనే ఆలోచన ఏ ఒక్కరికీ కలగడం లేదు. ఇది తప్పు, ఇలా తినకూడదని చెప్పే పెద్దలు లేరు. అటు గురువులు కరువయ్యారు. ఇక ఈ రోజుల్లో వైద్యులకేమో ప్రకృతి సిద్ధమైన శరీర ధర్మాలు, నియమాలు తెలియవు. చీకటి పడిన తరువాత భోజనం చేయడం అనేది శరీర ధర్మాలను ఉల్లంఘించడం. ఆలస్యంగా తింటే శరీరానికి ప్రతి ఒక్కరం ఒక పెద్ద శిక్షను వేస్తున్నాం. తద్వారా శరీరానికి అనేక రోగాలు వచ్చేటట్లు సహకరిస్తున్నాం. ఇలాంటి తప్పుల వలన వచ్చిన రోగాలను పోగొట్టుకోవడానికి చేసిన తప్పులను సవరించుకోకుండా మరో విధంగా ఆరోగ్యం పొందడానికి ప్రయత్నిస్తున్నాం. అందుచేతనే ఈ ప్రకృతిలో అన్ని జీవులవలే చక్కని ఆరోగ్యం, ఆనందం మనకు లభించడం లేదు. మనలో రోగ నిరోధక వ్యవస్థ పూర్తిగా నశించి పోతున్నది. ఇలాగే మన అలవాట్లు కొనసాగితే మన శరీరం రోగాలు అనే ఊబిలో కూరుకుపోయి కొన ఊపిరితో మిగులుతుంది.

మనందరి ఆరోగ్యం ఇంత దిగజారిపోవడానికి ప్రొద్దుపోయి భోజనం చేయడానికి చాలా దగ్గర సంబంధం ఉంది. ఈ రోజుల్లో పెందలకడనే తినడం సాధ్యమా? అసాధ్యమా అనేది ప్రక్కన పెట్టి కాస్త పెద్ద మనసుతో ఆరోగ్యంపై ఆసక్తిని పెంచుకుని శరీర ధర్మాలేమిటో, రాత్రి పూట శరీరం నిర్వహించే ఘనకార్యాలేమిటో, దానికి మనం కలిగించే ఆటంకాలేమిటో కాస్త ఓపిక పట్టి తెలుసుకునే ప్రయత్నం చేయండి. మనిషి తలచుకుంటే ఏ రోజుల్లోనైనా సాధ్యముకానిదుంటుందా? మీరు అనుకోవాలే తప్ప ఎందుకు పెందలకడనే తినలేరు. ఎన్నో ఉద్యోగ వ్యాపారులు చేసే మార్వాడీలు కొన్ని వందల సంవత్సరాల నుండి ఈ రోజు వరకు సాయంకాలం 5-30 గం॥లకు భోజనాలను ముగించి ప్రకృతి ధర్మాన్ని గౌరవిస్తున్నారు కదా. శరీర ధర్మాలను గౌరవించే ప్రయత్నం మనమందరం తిరిగి ప్రారంభిద్దాం.

### ఈ విషయంలో నా అనుభవం

నా చిన్నప్పుడు సంవత్సరానికి 7,8 సార్లు ఏదో ఒక తేడాతో మూలపడేవాన్ని. ఎప్పుడూ జ్వరాలు, దగ్గు, పిల్లికూతలు, రొంపలు, బలహీనత, ఆయాసం మొదలైనవి వేధిస్తూ ఉండేవి. తరచు వైద్యుల చుట్టూ తిరగడం జరిగేది. ఇలాంటి స్థితిలో ఉన్న నేను 1994 నుండి ఆరోగ్యాన్ని పాడుచేసే రుచులను, ఆహార పదార్థాలను పూర్తిగా మాని మంచి ఆహార నియమాల ద్వారా చాలా వరకు ఆరోగ్యాన్ని తిరిగి పొందడం జరిగింది. ఇంకా శరీరంలో పూర్తిగా రోగనిరోధక శక్తి పెరగడం జరగలేదు. 1997 జనవరి 1 నుండి సూర్యాస్తమయం లోపు భోజనం ముగించాలనే నియమాన్ని ఆచరించడం ప్రారంభించారు. 1998 మార్చి వరకూ సాయంకాలం భోజనంలో ఉడికిన ఆహారమే తిన్న నేను, అప్పటి నుండి పండ్లు, రసాలే భోజనంగా తీసుకోవడం ప్రారంభించాను. అప్పటి నుండి పూర్తి ఆరోగ్యాన్ని అనుభవించడం మొదలయ్యింది. నేను ఆరోగ్యాంగ జీవించటం కొరకు ఎన్నో నియమాలను ఆ రోజు నుండి ఈ రోజు వరకు క్రమం తప్పకుండా ఆచరణ చేస్తూ వస్తున్నారు. అన్ని నియమాల కంటే శరీరాన్ని బాగా రక్షించే నియమం, గొప్ప నియమం 'పెందలకడనే తినడం' అని నా అనుభవం ద్వారా తెలుసుకున్నాను. 1997 నుండి 5 సంవత్సరాలుగా ఒక్క రోజు కూడా చీకటి పడ్డాక భోజనం చెయ్యలేదు. ఒక వేళ తినడం కుదరక పోతే మానివేసాను తప్ప నియమం తప్పలేదు. ఆ తరువాత ప్రొద్దుపోయి తింటే ఎలాంటి మార్పులు శరీరంలో జరుగుతాయో తెలుసుకోవడం కొరకు మళ్ళీ కొన్నిసార్లు, 10,11 గం॥లకు ఉడికిన ఆహారం తినడం జరిగింది. ఇన్నాళ్ళూ పెందకడనే తిని ఎంత సౌఖ్యాన్ని పొందామన్నది, ఎంత ఆరోగ్యాన్ని కాపాడుకున్నామన్నది ఆ రోజు కాని తెలియలేదు. జీవితంలో ఏ నియమాన్ని సడలించినా ఈ నియమాన్ని మాత్రం వదలకూడదని తెలిసింది. 2002 సంవత్సరం వరకు నన్ను చూసి రెండు మూడు వందల మంది మాత్రమే ఈ నియమానికి మారారు. ఎంత చెప్పినా మాకెక్కడ కుదురుతుంది అనేవారు. ఈ నియమం ఎంత గొప్పదో దాని వెనుకనున్న శాస్త్రం ఏమిటో ప్రజలకు పూర్తిగా అవగాహన లేక ఈ తప్పు నుండి బయటపడలేక పోతున్నారని, 2002వ సంవత్సరం చివర నుండి ఈ నియమంపై అవగాహన కలిగించే విధముగా 2.30 గంటల పాటు ప్రసంగాన్ని ప్రజలకు అందించడం మొదలు పెట్టాను. అక్కడి నుండి 6,7 నెలల్లోనే ఎన్నో వేల మంది ఈ నియమాన్ని ఆచరించడం ప్రారంభించి, చక్కటి ఫలితాలను పొంది మంచి అనుభవాలను అందించారు. నా ప్రసంగాలను విన్నవారికే ఈ రమస్యాలు తెలుస్తున్నాయి. మిగతా వారికి కూడా తెలిస్తే బాగుంటుందనే ఉద్దేశ్యంతో ఈ పుస్తకాన్ని వ్రాయటం ప్రారంభించారు. మీ అందరికీ ఇలాంటి మంచి అనుభవాన్ని, ధర్మాన్ని తెలియజేసే అవకాశం ఈ రూపంలో కలగటం నా అదృష్టంగా భావిస్తున్నాను. ముందుగానే అసాధ్యం అని మొండికేయకుండా ముందుకెళ్తారని, మంచి మనస్సుతో ఈ మంచిని అంగీకరిస్తారని, విధిగా ఆచరిస్తారని ఉత్సాహంతో ముందుకెళ్తాన్నాను.

# రోడ్లపై ఆవులు.. ప్రయాణీకులకు బేజారు




**రాజధాని ప్రతినిధి-తెనాలి :** ఆంధ్రాప్యారిస్‌గా పేరుగాంచిన తెనాలి పట్టణానికి వివిధ గ్రామాలనుండి ప్రతిరోజూ వేల సంఖ్యలో విద్యార్థులు, వ్యాపారులు అనేక అవసరలపై పట్టణాల్లో సంచరిస్తూ వుంటారు. దీనికి తోడు తెనాలి పట్టణ **పురవీధులన్నీ** వాహన రద్దీలతో కిటకిటలాడుతూ వుంటే మరోవైపు వ్యాపారులు రోడ్లపైనే అమ్మకాలు కొనసాగిస్తూ వుంటారని దీని ద్వారా పాదచారులకు నడవటానికి తెనాలి మార్కెట్, గాంధీచౌక్ తదితర ప్రధాన కూడలిలో పద్మవ్యూహంగా మారిందని పట్టణ పరిసర ప్రాంత ప్రజలు ఆరోపిస్తున్నారు. పేరుకేస్వచ్ఛ భారతేకాని తెనాలి పట్టణం పారిశుద్ధ సమస్యతో దోమల తాకిడికి ప్రజలు ఆసుపత్రి పాలవుతున్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదనీ పలువురు ఆరోపిస్తున్నారు. పట్టణ తాలూకా కాలేజి ఎటునుంచి ఏ ప్రమాదం ముంచుకొస్తుందోనన్న భయం అధికంగా వుందని ఒకవైపు రోడ్లపై వాహనదారుల తాకిడి మరోవైపు రోడ్లపైన వ్యాపారులు కొనసాగించటంతో నడపటానికి కష్టంగా మారిన పోలీసు మాత్రం ముడుపులకే ప్రాధాన్యత ఇస్తున్నారుకానీ ప్రజల శ్రేయస్సు గురించి పట్టించుకోవడంలేదని మరోవైపు మార్కెట్లో చోరిదారులు అదిగమించారు. మహిళలు నడుస్తుండగానే మెడలోవున్న విలువైన బంగారపు ఆభరణాలు లాగేసుకుని పారిపోతున్నా అడిగే నాదుడు లేకుండాపోయాడని వీటన్నిటికి తోడు ప్రాణాంతకమైన ప్రమాదం ఆవులరూపంలో పొంచివుందని మార్కెట్లో ఆవులు సంచరిస్తున్నా సంబంధిత మున్సిపాలిటీ వారు పట్టించుకోకపోవడంతో పాదచారులను, మహిళలను, గరిర్భిణీ స్త్రీలను కృరంగా పొడవటం ద్వారా పలువురు ప్రాణాంతక ప్రమాదాలకు గురౌతున్నారని మహిళలు ఆరోపిస్తున్నారు. ఇంతటి ఘోరమైనటువంటి సంఘటనలు మార్కెట్లో జరుగుచున్నా అటు పోలీసులు కాని, ఇటు మున్సిపాలిటీవారు కానీ ఏ మాత్రం పట్టించుకోకుండా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు.

## అన్మోల్‌తో అదృష్టం : అనిల్ అంబానీ



**ముంబై :** తనయుడు అన్మోల్ రాకతో.. రిలయన్స్ క్యాపిటల్‌కు అదృష్టం వరించిందని సంస్థ ఛైర్మన్ అనిల్ అంబానీ ఆనందం వ్యక్తం చేశారు. ఫేర్ ధరలు భారీగా పెరిగాయన్నారు. అన్మోల్ వల్లేనని ఇదంతా సాధ్యమైందని ఆయన పుత్రోత్సాహంతో పొంగిపోయారు. రిలయన్స్ క్యాపిటల్ ఈ వార్షిక సాధారణ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా అనిల్ అంబానీ సంస్థ బోర్డ్‌కు నూతన ఎగ్జిక్యూటవ్ డైరెక్టర్‌గా అన్మోల్‌ను పరిచయం చేశారు. విశ్వాస ఓటు ద్వారా అన్మోల్ నియామకాన్ని ఆమోదించినందుకు వాటాదారులకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం మాట్లాడిన అనిల్.. కుమారుడిపై ప్రశంసల వరవ్షం కురిపించారు. 'రిలయన్స్ క్యాపిటల్ బోర్డు సభ్యుడిగా అన్మోల్ చేరినప్పటి నుంచి సంస్థ షేర్లు 40 శాతానికి పెరిగాయి. మున్ముందు కూడా అన్మోల్ ప్రభావం కొనసాగుతుందని నాకు నమ్మకం ఉంది' అని ఆశాభావం వ్యక్తం చేశారు. యూకేలోని వార్విక్ బిజినెస్ స్కూల్ నుంచి డిగ్రీ పూర్తి చేసిన అన్మోల్.. రెండేళ్ల పాటు కంపెనీలో శిక్షణ తీసుకున్నారు. అనంతరం ఆగస్టు 23న రిలయన్స్ క్యాపిటల్ బోర్డులో అదనపు డైరెక్టర్‌గా చేరారు. జరిగిన సమావేశంలో అన్మోల్‌ను పూర్తిస్థాయి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా నియమించారు.

## రూ.1,495కే ఎయిర్‌టెల్ 30 జీబీ

**న్యూఢిల్లీ:** టెలికం దిగ్గజ కంపెనీ ఎయిర్‌టెల్ తాజాగా రూ.1,495 ధరతో మూడు నెలల వాలిడిటీతో 30 జీబీతో కూడిన ప్రత్యేకమైన 4జీ డేటా ప్యాక్‌ను ప్రకటించింది. ఈ ప్యాక్‌ను కోరుకుంటున్న ఔత్సాహికులు రూ.1,495లతో రీచార్జ్ చేసుకోవాలి. ఈ డేటా ప్యాక్ 4జీ హ్యాండ్‌సెట్స్‌లోనే పనిచేస్తుంది. ఈ ప్యాక్‌కు ఫెయిర్ యూసేజ్ పాలసీ వర్తిస్తుందని కంపెనీ పేర్కొంది. అంటే 90 రోజుల్లో ఒక కస్టమర్ 30 జీబీ వరకు హైస్పీడ్ డేటాను పొందగలడు. 30 జీబీ పరిమితి తర్వాత 2జీ స్పీడ్‌తో బ్రౌజింగ్ చేసుకోవాలి. ఉదా॥కు 30 జీబీ 4జీ డేటా 50 రోజులకే అయిపోతే తర్వాత డేటా స్పీడ్ ఆటోమేటిక్‌గా 2జీ కి పడిపోతుంది. అంటే 50వ రోజు దగ్గర నుంచి యూజర్ మిగిలిన 40 రోజుల వరకు 2జీ స్పీడ్‌తో ఇంటర్నెట్‌ను బ్రౌజ్ చేసుకోవాలి. కాగా ప్రస్తుతం ఈ ప్యాక్ ఢిల్లీ సర్కిల్‌లోనే లభిస్తుంది.

# చౌకగా కేన్సర్ మందు



**ఢిల్లీ:** పలు రకాల కేన్సర్లను నయం చేయగల ఓ మందును పేదలకు అందుబాటులోకి తీసుకుకొచ్చేందుకు ఇండియన్ ఇన్‌స్టిటూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ (ఐఐసీటీ) తన ప్రయత్నాలను ముమ్మరం చేసింది. అనుకున్న ప్రకారం సవ్యంగా సాగితే మరో రెండేళ్లలో ఈ మందును ప్రస్తుత ధరలో మూడో వంతుకే కేన్సర్ రోగులకు అందించవచ్చునని ఐఐసీటీ డైరెక్టర్ డాక్టర్ శ్రీహరి చంద్రశేఖర్ తెలిపారు. రసాయన పరిశోధనల రంగంలో సహజ వనరుల ఉపయోగం తీరుతెన్నులపై ఐఐసీటీ అంతర్జాతీయ సదస్సు ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డాక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ కేన్సర్ చికిత్సకు సంబంధించి ఐఐసీటీ రెండు ఉత్పత్తులపై పనిచేస్తోందని, వేప నుంచి సేకరించిన నింబొలాయిడ్ అనే రసాయన మూలకంపై పేటెంట్ కూడా సాధించామని తెలిపారు. సముద్ర స్పాంజ్ నుంచి సేకరించిర హీలోకాండ్రియన్ అనే మూలకంతో జపనీస్ ఫార్మా కంపెనీ ఒకటి రకారకాల కేన్సర్లకు విరుగుడు మందును తయారు చేసిందని, అయితే ఇది చాలా ఖరీదైందని ఆయన వివరించారు. ఈ నేపథ్యంలో ఆ మందుపై 2018 నాటికి పేటెంట్ హక్కులు చెల్లిపోతాయి కాబట్టి ఆ వెంటనే దీన్ని అందరికీ అందుబాటు ధరలోకి తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తున్నామని తెలిపారు. జపనీస్ కంపెనీ మందుకు అన్ని అనుమతులు ఉన్నందున తాము అభివృద్ధి చేసే నూతన మందును క్లినికల్ ట్రయల్స్ అవసరంలేదన్నారు. ప్రస్తుతం మార్కెట్‌లో అందుబాటులో ఉన్న బెడాక్విలిన్‌ను సరికొత్త పద్ధతి ద్వారా చౌకగా తయారు చేసేందుకూ ప్రయత్నాలు చేస్తున్నట్లు వెల్లడించారు..

**ఇంటి పైకప్పులకు చల్లటి పెయింట్...**

ఇళ్లలో ఉష్ణోగ్రతలను మూడు నుంచి ఎనిమిది డిగ్రీల వరకూ తగ్గించగలిగే సామర్థ్యమున్న వినూత్న రసాయనాన్ని తాము అభివృద్ధి చేశామని, మరికొన్ని పరీక్షలు నిర్వహించిన తరువాత దీన్ని అందరికీ అందుబాటులోకి తీసుకొచ్చే ప్రయత్నం చేస్తామని ఐఐసీటీ డైరెక్టర్ తెలిపారు. పరిశోధన శాలలో జరిపిన ప్రయోగాల్లో ఈ రసాయనం సమర్థంగా పనిచేసిందని, నిజజీవిత పరిస్థితుల్లోనూ దీని పనితీరును మందిపు చేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని వివరించారు. కాంక్రీట్ పైకప్పులతో మాత్రమే కాకుండా... పేదలు ఎక్కువగా వాడే అల్యూమినియం, ఆస్‌బెస్టాస్ షీట్లతోనూ ఇది బాగా పనిచేస్తుందని, కేవలం అరమిల్లీమీటర్ మందపు పూతతో ఇంటిలోపలి ఉష్ణాగ్రతను గణనీయంగా తగ్గించవచ్చునని చెప్పారు.

## అక్టోబర్ 24న టక్సన్ విడుదల



**ఢిల్లీ :** హ్యుందయ్ సంస్థకు చెందిన క్రాసోవర్ ఎస్‌యూవీ టక్సన్ అక్టోబర్ 24న భారత్‌లో విడుదల కానుంది. దీపావళి సమయంలో పండుగల సీజన్‌లో హ్యుందయ్ వ్యాపారాన్ని పెంచుకునేందుకు ఇది ఉపయోగపడనుంది. ప్రస్తుతం భారతీయ మార్కెట్లో ఎస్‌యూవీల విక్రయాల్ని చూసుకుంటే ఇదే మంచి సీజన్ అని హ్యుందయ్ భావించింది. కొత్త తరం టక్సన్‌ను ఈ ఏడాది ప్రారంభంలో నిర్వహించిన ఆటోషోలో ప్రదర్శించింది. 2005లో మొదటి తరం టక్సన్‌ను భారత్‌లో ప్రవేశపెట్టారు. ఐదేళ్లక్రితం ఈ మోడల్‌ను హ్యుందయ్ నిలిపివేసింది. ప్రస్తుతం మార్కెట్లోకి రాబోతోంది మూడోతరం టక్సన్. ఇప్పటికీ హ్యుందయ్ ఎస్‌యూవీల్లో శాంటఫే, క్రెటాలను విక్రయిస్తోంది.

## ఆకవీడు కార్పొరేషన్ బ్యాంకులో దస్తావేజులు గల్లంతు?

**రాజధాని ప్రతినిధి-ఆకివీడు:** పశ్చిమ గోదావరి జిల్లా ఆకివీడు కార్పొరేషన్ బ్యాంకులో దాచి పెట్టిన దస్తావేజులు ఉన్నాయో లేవో తెలియక ఖాతాదారులు ఆందోళనకు గుర్యయ్యారు. ఆకివీడు మండలానికి చెందిన అల్లూరి సత్యనారాయణరాజు 2013వ సంవత్సరంలో తన ఆస్తుల దస్తావేజులు బ్యాంకుకు అప్పగించి. 10 లక్షల రూపాయలు అప్పు తీసుకున్నారు. రెండేళ్లుగా నెలకు రూ. 11,500 చొప్పున వడ్డీ చెల్లిస్తున్నారు. అప్పు పూర్తిగా చెల్లిస్తామని, తన దస్తావేజులు ఇప్పించాలని రాజు కొద్దికాలంగా బ్యాంకు అధికారులను కోరుతూ వచ్చారు. కాలయాపన చేయడంతో రాజు విషయాన్ని జిల్లా వినియోగదారుల సంఘం అధ్యక్షులు బొబ్బిలి బంగారయ్య దృష్టికి తీసుకువచ్చారు. దీంతో దస్తావేజులు కోసం బ్యాంకు వద్ద మిగిలిన ఖాతాదారులు కూడా ప్రత్యక్ష ఆందోళనకు దిగారు. ఆకివీడు ఎస్సై అశోక్ కుమార్ అక్కడకు చేరుకుని బ్యాంకు అధికారులతో చర్చిండంతో 48 గంటల సమయం కోరడంతో ఖాతాదారులు ఆందోళన విరమించారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షులు బొబ్బిలి బంగారయ్య మాట్లాడుతూ ఈ బ్యాంకులో బంగారం మాయమై మూడు నెలలు గడవక ముందే ఇంటి దస్తావేజులు పోవడం చూస్తుంటే బ్యాంకు అధికారులు ఎంత నిర్లక్ష్యంగా పని చేస్తున్నారో తెలుస్తుందన్నారు. ఖాతాదారులకు అన్యాయం జరిగితే వినియోగదారుల సంఘం చూస్తూ ఊరుకోబోదని హెచ్చరించారు. రాజు మాట్లాడుతూ ఇటీవల బ్యాంకులో రూ.70 లక్షల విలువైన బంగారు ఆభరణాలు కనపడకుండా పోయాయని, ఇప్పటికీ వాటిని ఖాతాదారులకు అందజేయలేదన్నారు. తాజాగా రూ.60 లక్షల విలువ చేసే దస్తావేజులు కనపడకపోవడం ఆందోళన కలిగిస్తోందన్నారు. 48 గంటల్లో దస్తావేజులు, బంగారు ఆభరణాలు ఇవ్వకపోతే బ్యాంకు లావాదేవీలను అడ్డుకుంటామని హెచ్చరించారు.

## 30 లక్షల మందితో హైదరాబాద్‌లో ధర్మయుద్ధం

**రాజధాని ప్రతినిధి-కాకినాడ:** ఎస్సీ వర్గీకరణ సాధన కోసం 30 లక్షల మంది మాదిగలతో నవంబరు 20వ తేదీన హైదరాబాద్‌లో ధర్మయుద్ధం మహాసభ నిర్వహించనున్నట్లు మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ వెల్లడించారు. కాకినాడ వచ్చిన ఆయన స్థానిక మీడియాతో మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టాల్సిందేనన్నారు. ఇందుకోసం హైదరాబాద్‌లో నిర్వహించనున్న ధర్మయుద్ధ మహాసభకు అన్ని జిల్లాల్లో మాదిగలను సమాయత్తం చేసేందుకు సన్నాహక సదస్సులు నిర్వహిస్తున్నట్టు మందకృష్ణ వివరించారు.

# చంద్రబాబుపై జగన్ ధ్వజం

### పంటను పరిశీలించి నష్ట పరిహారం ప్రకటించాలి



**రాజధాని ప్రతినిధి-గురజాల:** గురజాల పట్టణంలో వైసీపీ అధ్యక్షుడు వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డి పర్యటించారు. దివంగత నేత వైఎస్‌రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఆనంతరం ఆయన మాట్లాడుతూ వరసగా వర్షాలు పడుతున్నాయని పత్తి, మిరప పంటలు పూర్తిగా దెబ్బతింటున్నాయని దాదాపు రెండు లక్షల ఎకరాల పంట నష్టం వాటిల్లిందని అధికారులు చెబుతున్నా, ఇంకా ఎక్కువ నష్టమే వాటిల్లిందని ఆయన అన్నారు. కౌలు రైతుల పరిస్థితి దారుణంగా వుందని, రైతులు ఎన్ని బాధలు పుడుతున్న ముఖ్యమంత్రి మాత్రం విమానంలో చక్కర్లు కొడుతూ ఆకాశంలో తిరుగుతూ ఏరియాలో సర్వే అంటూ రైతులను మోసం చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఇన్‌పుట్ సబ్సిడీ ఇస్తానంటూ ప్రజలను మోసం చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఓ పక్క రైతులు రుణమాఫీ కాక బ్యాంకులు చుట్టూ తిరుగుతుంటే చంద్రబాబుకు ఏమాత్రం చిత్తశుద్ధిలేదన్నారు. రైతులకు బ్యాంకులు రుణాలు ఇవ్వకపొవడంతో అధిక మొత్తానికి వడ్డీకి తెచ్చుకుని అప్పుల పాలై పంట చేతికి రాని పరిస్థితి నెలకొందన్నారు. జిల్లాకి నూట ఇరవైకొట్లు ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. రైతులకు వైసీపీ అండగా ఉంటుందనీ, అధైర్యపడొద్దని కోరారు. ఎమ్మెల్యేలు పినెల్లి రామకృష్ణరెడ్డి, గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, ముస్తాఫా, జిల్లా అధ్యక్షుడు మర్రి రాజశేఖర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జంగా కృష్ణమూర్తి, మాజీ ఎంపీపీ వీరంరెడ్డి అమరారెడ్డి, కొమ్మినేని వెంకటేశ్వర్లు(కేవీ) పాల్గొన్నారు.

## 'సాంకేతికత'లో యూపీ ముందంజ

**లక్నో :** ఉత్తరప్రదేశ్ పోలీసులు సాంకేతిక పరిజ్ఞానం కోవడంలో దేశంలోనే ప్రథమస్థానంలో నిలిచారు. రాష్ట్రంలోని 12 లక్షల ప్రాంతాల్లో జియోట్యాగింగ్‌ను పూర్తి చేశారు. సాయంకోసం 100కు ఫోన్‌చేస్తే బాధితులు ఏ ప్రాంతంలో ఉన్నారో వెంటనే గుర్తించడానికి ఈ జియోట్యాగ్ దోహదపుడుతంది. యూపీ -100 జీఐఎస్ (గ్లోబల్ ఇన్ఫర్మేషన్ సిస్టం) అప్లికేషన్ ద్వారా రాష్ట్రంలో 12 లక్షల ప్రాంతాల్లో జియోట్యాగింగ్‌ను విజయవంతంగా పూర్తి చేశామని ట్రాఫిక్ అదనపు డైరెక్టర్ జనరల్ (ఏడీజీ) డయల్ చేసిన బాధితులు ఏ ప్రాంతంలో ఉన్నారో వెంటనే గుర్తించడానికి ఇది సహాయపడుతుందని, కంట్రోల్ రూమ్ నుంచి దీనిని పర్యవేక్షించవచ్చని అగర్వాల్ చెప్పారు. దీనివల్ల సకాలంలో బాధితులను ఆదుకోవచ్చన్నారు. గూగుల్‌లో వెతికినా గ్రామీణ ప్రాంతాలను గుర్తించడం సాధ్యం కాదని అన్నారు. జీఐఎస్ అప్లికేషన్ గురించి వివరిస్తూ ప్రత్యేకించి పోలీసు అధికారుల కోసం దీనిని అభివృద్ధి చేసినట్టు వివరించారు.

# వర్షాలకు వరిచేలు ధ్వంసం

**కొయ్యలగూడెం,అన్నంరెడ్డి సుబ్బారావు,రాజధాని ప్రతినిధి:** ఎగువన ఉన్న అటవీ కొండ ప్రాంతాలలోను, మండలంలోని గడచిన 4 రోజులుగా కురిసిన కుండపోత తరాలకు సేద్యపునీటి చెరువులు నిండి పోయి, వర్షం వరదనీటిలో వాగులు, వంకలు పొర్లుతున్నాయి. బుధ,గురు వారాలు రెండురోజులతో కురిసిన కుంభవృష్టి ప్రవాహంలో చెరువుల కలంగలు పొంగి పొర్లుతూ దిగువన ఉన్న ఆయకట్టు భూములలోని వరిచేలు జలమయై నీటమునిగాయి. బయ్యనగూడెం,నరసన్నపాలెం,రాజవరం, యర్రంపేట,పొంగుటూరు ప్రాంతాలలో వరిచేలు వరదనీటమునిగాయి. ముదురు నాట్లు వేసిన వరిచేలు ఈనిక్‌దశలు, వరి చేలు బయటకు వచ్చి ఉన్నాయి.ఆలస్యంగా నాట్లు, వేసిన వరిచేలు పొట్ట ధశలో ఉన్నాయి. ఈ కీలక దశలో వరిచేలు నీటమునిగి ఎక్కువ రోజులు ఉండే పంట దెబ్బతిని, దిగుబడి తగ్గుతుందని రైతులు ఆందోళన చెందుతున్నారు. దిప్పకాయలపాటు వద్ద గల రాజు చెరువు నుంచి సాగునీరు అందించటానికి తవ్విన తూర్పు కాల్వ ఇటీవల అమర్చిన తలుపులు వరద ప్రవేహానికి కొట్టుకుపోయి తూర్పు కాల్వ దిగువన గల చెరువులు.ఆయకట్టు పంట పొలాలను వరద నీరు ముచెత్తింది. మండలంలోని పలు గ్రామాలలోని పల్లపు ప్రాంతాలు, రహదారులు,జలమయ్యాయి. మండలంలో దాదాపు 40 హెక్టార్లలోని వరి పంట జలమయమై నీట మునిగినట్లు తమకు అందిన ప్రాథమిక సమాచారాన్ని బట్టి తెలిసిందని మండల వ్యవసాయాధికారి కుంజా పార్వతి శుక్రవారం మధ్యాహ్నం తెలిపారు. తమ సిబ్బంది ఈ విషయమే క్షేత్ర స్థాయినట్లే జరుపుతున్నట్లు ఆమె చెప్పారు. వరదనీరు పంట చేలు ముంచుతూ ప్రవహించినా పెద్ద నష్టం ఉండదని వరదనీరు ముందుకు ప్రవహించకుండా చేలను ముంచి నిల్వ ఉంటే పంటకు నష్టం ఉంటుందని ఆమె తెలిపారు. ఆగష్టు నెలలోను,సెప్టెంబరులో కొన్ని రోజులు వర్షాలు ముఖల చాటేసి పంటలను ఎండబెట్టినా గత నాలుగు రోజులుగా కురిసిన భారీ వర్షాలు వ్యవసాయానికి మేలు చేస్తాయని అంటున్నారు. ఈ వర్షాలు వల్ల పొగాకు నీరుమడులు దెబ్బతిన్నాయాని రైతులు చెపుతున్నారు.


# చెత్త రహిత గ్రామంగా తీర్చి దిద్దుతాం

**సర్పంచ్ చవ్వాకుల లక్ష్మీ**



**పెనుమంట్రి :** పెనుమంట్రి మండలం నత్తరామేశ్వరం గ్రామాన్ని చెత్త రహిత గ్రామంగా తీర్చి దిద్దుతామని గ్రామసర్పంచ్ చవ్వాకుల లక్ష్మీ తెలిపారు.స్వచ్ఛభారత దిశగా గ్రామంలో మల,మూత్ర,విసర్జన,చెత్త రహితం చేయడానికి గ్రామాన్ని దత్తత తీసుకున్న ద్వారంపూడి శ్రీనివాసరెడ్డి ఆర్థిక సహకారంతో గ్రామంలో దోమల నివారణ,మురుగునీటి డ్రైనేజీ పారుదల,ఆరుబయట మలవిసర్జనను కట్టడి చేసామని తెలిపారు.గ్రామంలో అంగనివాడీ,వైద్య ఆరోగ్య సిబ్బంది,విద్యార్ధుల సామాజిక సేవా సంస్థలతో కలిసి అవగాహన ర్యాలీ ప్రచారం చేపట్టారు. కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ ద్వారంపూడి సత్యనారాయణరెడ్డి,కార్యదర్శి సోడదాసి.మోహనరావు,వి.ఆర్.ఓ. సి.హెచ్.భూషణం,హెల్త్ ఎద్యుకేటర్ శరత్‌చంద్రరెడ్డి, సామాజిక కార్యకర్త చవ్వాకుల భరత్‌కుమార్,ఉపాధ్యాయులు రోజలిన్, విద్యార్ధులు పాల్గొన్నారు.

# ఘనంగా చిలకమర్తి జయంతి ఉత్సవాలు



**రాజధాని ప్రతినిధి, కరింశెట్టి మూర్తి, వీరవాసరం :** మహాకవి శ్రీ చిలకమర్తి లక్ష్మీనరసింహం గారి 149వ జయంతి వీరవాసరం గ్రామంలో వీరవాసరం కళాపరిషత్, స్నేహహెల్ప్‌లైన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తూర్పుచెరువు సెంటర్ చిలకమర్తి వారి విగ్రహనికి పూలమూలలు వేసి అతిధులు, వక్తలు చిలకమర్తి గురించి వీరి రచనలు గురించి విధ్యార్ధులకు వివరించారు. స్వాత్యంత్యఉద్యమంలో చిలకమర్తి పాత్ర, పద్యాలు ద్వారా అప్పట్లో ప్రజలను చెతన్యపరిచినా విదానాన్ని తెలియజేసారు. కళాపరిషత్ అధ్యక్షులు గుండా రామకృష్ణ, కార్యదర్శి వలవల రామకృష్ణ మాట్లాడుతూ చిలకమర్తి వారికి 150 కావునా ఈ సంత్సరం పొడవునా ఉభయగోదావరి జిల్లాల్లో సాహితీ సభలు, సమావేశాలు, సెమినార్లు నిర్వహిస్తామని తెలిపారు. ప్రతీ సంవత్సరం చిలకమర్తి జయంతి నిర్వహిస్తున్నందుకు ఆనందం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమం ముఖ్య అతిధులు వీరవాసరం యం.డి.వో జగదాంబ, రాయన సురేష్ చంద్రాజీ, దర్భముళ్ళ శ్రీనివాసదీక్షితులు, కె.యస్.పి.యస్ వర్మ, సుబ్రహ్మణ్యశాస్త్రి ప్రసంగిచారు. చిలమర్తి అత్తగారి ఊరైన

కాకరపర్రు గ్రామానిచెందిన ప్రముఖ సాహితీవేత్త శ్రీకూచిబోట్ల శ్రీ రామకృష్ణ గార్కి ఆత్మీయసత్కారం నిర్వహించారు. అనంతరం పెదవారికి దుప్పట్లు పంపీణీ కార్యక్రమంలో జరిగింది. ఈ కార్యక్రమంలో గొర్రె కృష్ణమూర్తి, అమిరపు శర్మ, గుండా మరళీ, బండి శ్రీను, కన్నందాసు, ఏలూరి చిట్టిబాబు, గ్రంధి కాంతారావు, కె.కె.రంగారావు, కరింశెట్టి మూర్తి, పులకండం జయ తదితరులు పాల్గొన్నారు.

# సరికొత్త 'జాగ్వర్ ఎక్స్‌ఎఫ్' కారు విడుదల

**రాజధాని ప్రతినిధి-విజయయవాడ :** అత్యుత్తమ పనితీరు, డిజైన్, టెక్నాలజీతో తయా రైన సరికొత్త 'జాగ్వర్ ఎక్స్‌ఎఫ్' కారును జాగర్ ల్యాండ్ రోవర్ ఇండియా వారు భారతీయ మార్కెట్‌లోకి లాంఛనంగా విడుదల చేశారు. దీని ప్రారంభ ధర రూ.49,50 లక్షలుగా నిర్ణయించారు. ఈ నెలాఖరుకు జాగర్ డెలివరీలు ప్రారంభమవుతాయని ఆ సంస్థ అధ్యక్షుడు రోహిత్ సూరి ఒక ప్రకటనలో తెలిపారు. గత కొన్ని సంవత్సరాలుగా జాగ్వల్ డబుల్ ఎక్స్‌ఎఫ్ మంచి ప్రజాదరణ పొందిందని, ఆ శ్రేణిలోనే సరికొత్తగా ఎక్స్‌ఎఫ్‌ను వినియోగదారులకు అందించనున్నట్లు వివరించారు. కారు లోపల విశాలమైన జాగా, ఎఫ్ టైప్ ఇన్‌ఫ్పైర్డ్ క్యూస్, కొత్త స్టార్టప్ స్పీడేన్స్ కలిగి ఉంది. దేశంలోనే మొట్టమొదటి ఇంజినియం 2.01 (లిటర్) డీజిల్ ఇంజన్, అతి తక్కువ భరువు, అల్యూమినియం ఆర్కిటెక్చర్, సరికొత్త టెక్నాలజీ మెరిడియన్ సౌండ్ సిస్టమ్స్ ఇన్ కంట్రోల్ ఇన్ ఫోటైనమెంట్ కలిగి ఉందన్నారు. స్టార్ట్ బటన్ నొక్కగానే మూడ్ లైటింగ్ మొదలై డ్రైవ్ సెలెక్టర్ రైజ్ అవుతుందన్నారు. అన్ని ప్రదేశాల్లో జాగర్ ప్రయాణం సురక్షితం, సుందరమైన అనుభూతి కులుగుతుంది. దేశంలోగల 23 అథనైజ్డ్ జాగర్ రిటైలర్స్ వద్ద 'జాగర్ ఎక్స్‌ఎఫ్' కారును బుకింగ్ చేసుకోవచ్చు లేదా వెబ్‌సైట్ ద్వారా బుక్ చేసుకోవచ్చన్నారు.

# గూడులేని ప్రతి పేదకు సొంత ఇల్లు



ఎన్.టి.ఆర్.గృహ పథకంలో ఇళ్ల మంజూరైన లబ్ధిదారులకు మంజూరు పత్రాలను పంపిణీ చేస్తున్న ఎం.ఎల్.ఏ.



కాపురుణాలు మంజూరు లబ్దిదారులకు యూనిట్లను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే.

**కొయ్యలగూడెం :** అన్నంరెడ్డి సుబ్బారావు,రాజధాని ప్రతినిధి : ఎన్.టి.ఆర్. గృహ పథకం ద్వారా రాష్ట్రంలో స్వంత గూడులేని ప్రతి పేదవానికే స్వంత ఇల్లు నిర్మించటమే ముఖ్యమంత్రి చంద్రబాబు ఆశయమని పోలవరం ఎం.ఎల్.ఏ. శ్రీనివాసరావు పేర్కొన్నారు. కొయ్యలగూడెం వ్యవసాయ మార్కెట్ తూర్పు ఆవరణలో మండలంలో ఎన్.టి.ఆర్. గృహపథకం ఇల్లు మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. 7మండలాలు పరిధి గల పోలవరం నియోజవర్గానికి మొదట ప్రభుత్వం 1250.గృహాలను కేటాయించిందని,తర్వాత జరిగిన కొన్ని పరిణామాల వల్ల ఆకేటాయింపులో 350.ఇళ్ల తగ్గించి 9 వందల ఇళ్ల కేటాయించటం జరిగిందని ఎం.ఎల్.ఏ. తన ప్రసంగంలో వివరించారు. ఈ క్రమంలో కొయ్యలగూడెం మండలానికి తొలుత 350 గృహ్యాలను కేటాయించినప్పటికే 150.తగ్గించిలోని దశగా 2 వందల ఇళ్లను ఇప్పుడు మంజూరు చేయటం జరిగిందని ఆయన వివరించారు. రెండవ దశలో ఇప్పుడు ఇళ్లు మంజూరు కాని పేదల లబ్ది దారులందరికే గృహాల మంజూరు అవుతాయని ఎవరూ నిరాశ చెందవలసిన అవసరంలేదని ఆయన భరోసా ఇచ్చారు. ఎన్.టి.ఆర్.గృహ పథకంలో ఇప్పుడు మంజూరై ఇళ్లని నిర్మాణానికి ఒక్కొక్క ఇంటికి రూ.1.50 లక్షలను ప్రభుత్వం పూర్తి ఉచితంగా ఇస్తోందని, ఇది తిరిగి చెల్లించనవసరం లేదని ఎం.ఎల్.ఏ. ప్రకటించారు. లబ్దిదారులు తమకు మంజూరైన ఇళ్ల నిర్మాణాలను 180 రోజులలో పూర్తిచేసుకోవాలని ఆయన స్పష్టం చేసారు. ఎ.ఎం.సి. చైర్మన్ పారేపల్లి రామారావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలకు సంస్థ చైర్మన్ జయవరపు శ్రీరామమూర్తి పాల్గొని,పారేపల్లి రామారావు కూడ ప్రసంగించారు. గృహ నిర్మాణ శాఖ డి.ఇ.వి. రమేష్ బాబు తన ప్రసంగంలో ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం ఇచ్చే సామాగ్రి, నగదు, నిర్మాణం చేసుకోవలసిన విధానాలను వివరించారు. ఎం.ఎల్.ఏ. శ్రీనివాసరావు, జయవరపు శ్రీరామమూర్తి, ఎం.పి.పి. అయనపర్తి చందన శ్రీదేవి, జడ్.పి.ఉపాధ్యక్షురాలు చింతల వెంకటరమణ, రామారావు గృహ మంజూరు పత్రాలకు లబ్దిదారులకు పంపిణీ చేసారు. మాజీ ఎం.పి.పి. మాట్టా సత్తిపండు సొసైటీ అధ్యక్షుడు మంతెన సోమరాజు, రాష్ట్ర క్రిస్టియన్ మైనారిటీన్ విభాగం గౌరవ అధ్యక్షుడు బానిస సత్యమోషే తదితరులు పాల్గొన్నారు.

**కాపుల సంక్షేమానికి, అభివృద్ధికి కృషి చేసేది చంద్రబాబు ఒక్కరే**

ఎన్నికలయందు చంద్రబాబు నాయుడు జరిపిన పాదయాత్ర సందర్భంగా ఇచ్చిన మాట ప్రకారం కాపుకులస్తుల సంక్షేమానికి, అభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబు చిత్తశుద్ధితో కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే శ్రీనివాసరావు ఉద్ఘాటించారు. కొయ్యలగూడెం వ్యవసాయ మార్కెట్ యార్డు ఆవరణలో మంగళవారం జరిగిన కాపురుణాల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామి మేరకు కాపు కార్పోరేషన్ ఏర్పాటు చేసి, నిధులు కేటాయించి కాపు యువత ఉపాధికి రుణాలు మంజూరు చేయుస్తున్నారని, పేద కాపు విద్యార్ధులు విదేశీ విద్యాభ్యాసానికి రూ.10లక్షలు ఉచితంగా ఆర్థిక సముదాయాన్ని ప్రభుత్వం ఆదరిస్తోందని ఎమ్మెల్యే వివరించారు. కాపు రిజర్వేషన్‌ల ప్రక్రియలలో భాగంగా మంజునాధ కమిషన్‌ను సి.యం. నియమించిందని ఆయన పేర్కొన్నారు. కొయ్యలగూడెం బుట్టాయగూడెం,జీలుగుమిల్లి, పోలవరం, మండలాల్లో 197 మంది కాపు యువకులకు కాపు కార్పొరేషన్ ద్వారా మంజూరైన రూ.1.75 కోట్ల రుణాలకు సంబంధించిన రుణ పత్రాలను, రుణాలతో సమకూర్చిన ఉపాధి యూనిట్లను ఎమ్మెల్యే ఈ కార్యక్రమంలో లబ్దిదారులకు పంపిణీ చేశారు.ఎం.పి.పి. అయినపర్తిచందన శ్రీదేవి, ఎ.ఎం.సి. చైర్మన్ పారేపల్లి రామారావు, జడ్.పి.ఉపాధ్యక్షురాలు చింతల వెంకటరమణ,4 మండలాల ఎం.పి.పిలు జడ్.పి.టి.సి.లకు,ఎం.పి.డి. ఓట్ల రాష్ట్ర మహిళా సహకార ఫైనాన్స్ కార్పోరేషన్ డైరెక్టర్ గంగిరెడ్ల మేఘాలాదేవి,మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎప్పుడు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీలోకి చేరిన ఎం.పి.టి.సి. గంగారత్నం

**కొయ్యలగూడెం :** అన్నంరెడ్డి సుబ్బారావు,రాజధాని ప్రతినిధి : రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల సంక్షేమం, పురోగాభివృద్ధి కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో తెలుగుదేశం ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు, రాష్ట్ర పునర్నిర్మాణం కోసం జరుగుతున్న నిర్విరామకృషి పట్ల ఆకర్షితులై ఇతర పార్టీల వారు తెలుగుదేశం పార్టీలో చేరుతున్నారని పోలవరం ఎమ్మెల్యే ఎం. శ్రీనివాసరావు పేర్కొన్నారు.కొయ్యలగూడెం మండలం సరిపల్లి గ్రామం ఎం.పి.టిసి. సభ్యురాలు కొట్రా గంగారత్నం, తన అనుచరులు కలిసి వైఎస్సార్ కాంగ్రెస్ నుంచి వైదొలగి తెలుగుదేశం పార్టీలో చేరటం మంచి పరిణామమని, ఆయన అన్నారు. ఎం.పి.టిసి. గంగారత్నానికి, ఆమె అనుచరులను ఎమ్మెల్యే తెలుగుదేశం పార్టీ కండరాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరినందుకు అభినందించారు. రాష్ట్ర మహిళ సహకార ఫైనాన్స్ కార్పిరేషన్ డైరెక్టర్, తెలుగుమహిళ జిల్లా అధ్యక్షురాలు గంగిరెడ్ల మేఘాలాదేవి ప్రోత్సాహంతో తాను తెలుగుదేశం పార్టీలో చేరానని పార్టీ క్రమశిక్షణకు కట్టుబడి నడుచుకుంటానని ఈ సందర్భంగా గంగారత్నం అన్నారు. జడ్.పి. ఉపాధ్యక్షురాలు, మేఘాలాదేవి కూడ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. సరిపల్లికి చెందిన ఎం.పి.టి.సి. అనుచరులు, స్థానిక మేఘాలాదేవి అభిమానులు 25మోటారు సైకిళ్లపై మేఘలాదేవి ఇంటి వద్ద నుంచి ప్రదర్శనగా బయలుదేరారు. తొలుత స్థానిక వినాయకుని ఆలయంలో కొబ్బరికాయలు కొట్టి ప్రదర్శనగా కార్యక్రమం జరిగిన మార్కెట్ తూర్పుకు వెళ్లారు.



# మెట్రో రైలుకు భూసేకరణ

- ఇప్పటికే రూ. 300 కోట్లు భూ సేకరణకు విడుదల
- ఈ ప్రక్రియ మరింత వేగవంతం కావాలి: ముఖ్యమంత్రి ఆదేశం
- పెట్టుబడిదారులకోసం అన్వేషణ

**రాజధాని ప్రతినిధి-విజయవాడ:** విజయవాడ మెట్రోరైల్ ప్రాజెక్ట్‌కు అవసరమైన భూసేకరణను వేగవంతం చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారు. అలాగే తొలుత ఈ ప్రాజెక్టుకు పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొచ్చిన జైకా సంస్థ నియమ నిబంధనలు తమకనుకూలంగా లేనందున ప్రత్యామ్నాయ పెట్టుబడిదార్లు అన్వేషణ జరపాల్సిందిగా కూడా ఆయన ఆదేశించారు. తన నివాసంలో మెట్రో అధికారులతో పనుల తీరుపై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. ఇందులో మెట్రోప్రాజెక్ట్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్‌పి రాముకృష్ణారెడ్డి, సలహాదారు శ్రీధరన్, ఇతర అధికారులు పాల్గొన్నారు. ఇప్పటికే భూసేకరణ నిమిత్తం ప్రభుత్వం 300 కోట్లు విడుదల చేసింది. సేకరణ ప్రక్రియ మొదలైంది. అయితే నగరంలోని




పెనమలూరు మండలంలో జరిపిన ప్రజాభిప్రాయ సేకరణలో ప్రజల్నుంచి పలు అభ్యంతరా లెదురయ్యాయి, ముఖ్యంగా మెట్రోకోచ్ డిపోకు ప్రతిపాధించిన ప్రాంతంలో తమ స్థలాల్నిచ్చేదిలేదంటూ స్థానికులు తేల్చిచెప్పారు. నగరంలో ఆధునిక ప్రజారవాణా వ్యవస్థ అవసరాన్ని ఎంతగా నొక్కి చెబుతున్నా నగర ప్రజల్నుంచి పెద్దగా ఆసక్తి వ్యక్తం కావడంలేదు. దీంతో ప్రత్యామ్నాయ చర్యల్ని చేపట్టాల్సిందిగా ముఖ్యమంత్రి ఆదేశించారు. ఈ సందర్భంగా భూసేకరణకు ఎదురౌతున్న సమస్యల్ని ముఖ్యమంత్రి దృష్టికి అధికారులు తెచ్చారు. విదేశీ సంస్థల్నుంచి రుణాలు పొందే అవకాశాల్ని వివరించారు. ఇందుకోసం ఇప్పటికే రూపొందించిన ప్రణాళికల్ని ముఖ్యమంత్రికి చూపించి ఆయన ఆమోదం పొందారు. పెనమలూరు ఎమ్మెల్యే బోడే ప్రసాద్ సమక్షంలోనే రెండు వారాల క్రితం నిర్వహించిన ప్రజాప్రాయసేకరణ సందర్భంగా వెల్లడైన వివరాల్ని విశదీకరించారు. ముఖ్యంగా బందరు రోడ్డు విస్తరణ దృష్ట్యా అదే స్థలంలో మెట్రో కారిడార్ కూడా నిర్మించేలా చూడాలంటూ స్థానికుల్నుంచి ఒత్తిడొస్తోందని పేర్కొన్నారు.

## పోలవరం లాంటి ప్రాజెక్టును

# మనం తప్ప మరెవ్వరూనిర్మించలేరు

**రాజధాని ప్రతినిధి-విజయవాడ :** పోలవరం వంటి భారీ ప్రాజెక్టును మనదేశంలో సమీప భవిష్యత్తులో నిర్మించే అవకాశమే లేదని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అభిప్రాయపడ్డారు. ఎవ్వరికి దక్కని అరుదైన అవకాశం పోలవరం మనకు దక్కిందని ఆయన అన్నారు. దీన్ని దృష్టికి ఉంచుకుని ప్రాజెక్టు నిర్మాణంలో భాగస్వాములైన 6 ఏజెన్సీలు నిబద్ధతతో పని చేయాలని సూచించారు. పోలవరం పూర్తి కావాడానికి మనముందున్నది 2 సంవత్సరాల 3 నెలలు మాత్రమేనని ఆ గడువులోగా ప్రాజెక్టును పూర్తి చేయాలని సీఎం అధికారులకు సూచించారు.

విజయవాడలోని ది2 సంవత్సరాల 3 నెలలు మాత్రమేనని ఆ గడువులోగా పనులను లైవ్ కెమెరాల ద్వారా ప్రత్యక్షంగా ముఖ్యమంత్రి చంచద్రబాబునాయుడు పరిశీలించారు. ఈ సమీక్షలో ముఖ్యమంత్రితో పాటు జలవనరుల శాఖ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు, 6 ఏజెన్సీ ప్రతినిధులు, ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు. ఇప్పటివరకు జరిగిన పనుల ప్రగతిపైన ముఖ్యమంత్రి సుమారు గంటల పాటు సమీక్ష నిర్వహించారు. గత వారం రోజులుగా జరిగిన పనులను ఆయన సమీక్షించారు. ముఖ్యమంత్రి సమీక్షలో పాల్గొన్న అధికారులు 3.05 లక్షల క్యూబిక్ మీటర్ల పని జరిగిందని ముఖ్యమంత్రికి వివరించారు. ప్రస్తుతం గోదావరికి 10 లక్షల క్యూసెక్కుల వరదనీరు వచ్చినా పోలవరం పనులు ఆగవని, గోదావరికి 14 లక్షల క్యూసెక్కుల వరదనీరు వస్తేనే పనులకు కొంత మేర ఆటంకం కలగవచ్చని అధికారులు సీఎంకు తెలిపారు. పోలవరంలో రోజుకు 44 వేల క్యూబిక్ మీటర్ల పని జరిగిందని, స్పిల్ వే నిర్మాణానికి గంటకు 700 క్యూబిక్ మీటర్ల నీటిని తోడే యంత్రాలను వినియోగిస్తూ నీటిని తొలగిస్తున్నామని అధికారులు వివరించారు. మొత్తం నీటిని తొలగించడానికి 15 రోజులు పడుతుందని అధికారులు


- పోలవరం ఏపీ అర్థికాభివృద్ధికి దోహదపడుతుంది
- 2 సంవత్సరాల 3 నెలల్లో పోలవరం పూర్తి కావాల్సిందే
- పోలవరం పూర్తయితే యావత్తు జాతి మనల్ని గుర్తుపెట్టుకుంటుంది
- సమీక్షా సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు

ముఖ్యమంత్రికి తెలియజేశారు.

అధికారులు వివరించిన వివరాలను పరిశీలించిన ముఖ్యమంత్రి మాట్లాడుతూ నాబార్డు... పోలవరంకు నిధులు ఇవ్వడానికి అంగీకరించిదని, ఆమేరకు సుమారు రూ. 800 కోట్లు రిలీజ్ చేసే అవకాశం ఉన్నట్లు తమకు సమాచారం అందిందని ముఖ్యమంత్రి అన్నారు. స్పిల్‌వే పనుల కోసం రోజూ 1.50 లక్షల క్యూబిక్ మీటర్ల ఎర్త్‌వర్క్ చేయాల్సి ఉందని, అవసరమైతే రోజూ వారీ ఎర్త్‌వర్క్ 2 లక్షల క్యూబిక్ మీటర్ల వరకు పెంచాలని అధికారులకు సీఎం సూచించారు. పోలవరం ప్రాజెక్టు ఆంధ్రప్రదేశ్ సత్వర ఆర్థికాభివృద్ధికి దోహదకారి అవుతుందని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. పోలవరం వంటి ప్రాజెక్టును భవిష్యత్తులో మన దేశంలో మరే రాష్ట్రము నిర్మించే అవకాశం లేదని.... అది మనకు మాత్రమే దక్కిన సదావకాశమని ముఖ్యమంత్రి తెలిపారు. ప్రాజెక్టుకు సంబంధించినంత వరకు డిజైన, క్వాలిటీ, టెక్నికల్ విషయాల్లో ఎక్కడ రాజీపడవద్దని పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. నిర్మాణంలో ఒక్క తప్పటడుగు కూడా పడటానికి వీలులేదని ముఖ్యమంత్రి తెలిపారు.

పోలవరం ప్రాజెక్టు పూర్తయితే ఆ పరిసర ప్రాంతాల్లో టూరిజం అభివృద్ధి చెందడానికి ఎంతో అవకాశం ఉందని, అందుకు అవసరమైన





పోలవరం ప్రాజెక్టు, (ఇన్‌సెట్‌లో) చంద్రబాబునాయుడు

డిజైన్లు కూడా టూరిజం శాఖ రూపొందించాలని సీఎం సూచించారు. పోలవరం ప్రాజెక్టును జాతీయ సమగ్రతకు ప్రతీకగా ముఖ్యమంత్రి అభివర్ణించారు. తదుపరి సమావేశానికి పోలవరం ప్రాజెక్టు నిర్మాణంలో భాగస్వాములుగా ఉన్న 6 ఏజెన్సీలు యాక్షన్ ప్లాన్ రూపొందించుకుని రావాలని ముఖ్యమంత్రి సూచించారు. పోలవరం ప్రాజెక్టు పూర్తయితే నిర్మాణంలో భాగస్వాములయిన ప్రతి ఒక్కరిని జీవితాంతం ప్రజలు గుర్తించుకుంటారని... కాబట్టి వాటిని దృష్టిలో పెట్టుకుని అధికారులు పనులు సత్వరం పూర్తి చేసేందుకు సమగ్ర ప్రణాళిక రూపొందించుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశించారు. ఈ సమావేశంలో జలవనరుల శాఖ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు, సీడబ్ల్యూసీ పర్యవేక్షణ అధికారి గుప్తా, పోలవరం ప్రాజెక్టు సీఈవో రమేష్ బాబు, ట్రాన్స్ ట్రాయ్, ఎల్ అండ్ టీ, బాబర్ తదితర ఏజెన్సీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## పోలవరానికి నాబార్డు నిధులు

**న్యూఢిల్లీ :** ప్రతిష్టాత్మక పోలవరం ప్రాజెక్టుకు లైన్ క్లియర్ అయ్యింది. ప్రాజెక్టు నిర్మాణానికి సంబంధించి పూర్తి స్థాయి నిధులు అందించేందుకు నాబార్డు ముందుకొచ్చింది. ఈ మేరకు నాబార్డు, పోలవరం జాతీయ అథారిటీకి మధ్య ఒప్పందం కుదిరింది. ఢిల్లీలో ప్రత్యేకంగా జరిగిన సమావేశంలో గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఎఫ్ఆర్‌బీఎం లాంటి పరిమితులు లేకుండా పూర్తి స్థాయిలో నాబార్డు బాధ్యత తీసుకోబోతోంది. అక్టోబర్ 15న పోలవరానికి తొలివిడత రుణం అందనుంది. కేంద్రం ఇచ్చిన ప్రత్యేక ప్యాకేజీలో పోలవరం అత్యంత కీలకం. ప్రాజెక్టు పూర్తి అయితే కొత్తగా 13 లక్షల ఎకరాలకు నీరుతోపాటు అటు విశాఖ నుంచి ఇటు దిగువన ఏడు 7 జిల్లాల వరకు ప్రభావం చూపబోతోంది. పోలవరంపై కేంద్రమంత్రి సుజనా చౌదరి కార్యాలయంలో సమావేశం జరిగింది. అయితే నియమ, నిబంధనలు రూపొందించాకే ఈ రుణాన్ని ఇవ్వనున్నట్లు నాబార్డు తెలిపింది. ఈ సమావేశంలో జల వనరుల శాఖ ముఖ్య కార్యదర్శి శశిభూషణ్ కుమార్, ఈఎన్‌సీ వెంకటేశ్వరరావు, నాబార్డు చైర్మన్ హర్షకుమార్ హాజరయ్యారు. త్వరలో పోలవరం పరిశీలనకు ఉమాభారతి : పోలవరం ప్రాజెక్టు పనుల పరిశీలనకు కేంద్ర జలవనరుల శాఖ మంత్రి ఉమాభారతి త్వరలోనే రాష్ట్రానికి రానున్నారు. ఆమెతో పాటు కేంద్ర జల వనరుల శాఖ ప్రత్యేక కార్యదర్శి రానున్నట్లు తెలుస్తోంది. ఈ సందర్భంగా ఉమాభారతి పట్టిసీమ ప్రాజెక్టును కూడా సందర్శించనున్నారు.

## టాటా గోల్డ్‌ప్లస్ నుంచి 'స్వరం' ఆవిష్కరణ

**రాజధాని హైదరాబాద్ :** టాటా గోల్డ్‌ప్లస్ అద్భుతమైన నూతన జుంకీ కలెక్షన్ 'స్వరం'ను ఆవిష్కరించింది. తాజా పూల నమూనాతో బంగారం, వజ్రాలు, కలర్‌స్టోన్స్, సీజెడ్, అన్‌కట్ డైమండ్‌లో ఈ కలెక్షన్స్‌ను తీర్చిదిద్దారు. మహిళల అందాన్ని ఇవి మరింత ఇనుమడింపజేస్తాయని సంస్థ ఒక ప్రకటనలో తెలిపింది. రూ.10 వేల ప్రారంభ ధరతో ఇవి అందుబాటులో ఉన్నాయి. 22 కేరట్ బంగారు జుకీలు మార్క్యూయిస్ రుబీస్‌తో పొదగబడ్డాయి. రవ్వ వర్కతో తీర్చిదిద్దిన ఈ అనుభరణాలు గోల్డ్ బాంగ్లర్స్‌తో కూర్చబడ్డాయి. ఆకుల మాదిరిగా మోటిఫ్స్‌ను తయారు చేశారు. ఎరుపు, గ్రీన్ కలర్డ్ స్టోన్స్ ఇవి అందుబాటులోకి వచ్చాయి. వజ్రాలు, ముత్యాల ప్రకాశాన్ని సంతరించుకున్న 18 కెరట్‌ల జుకీలు మల్లెపూల డిజైన్‌లో చుట్టూ ఉండే ఆకులను పోలివుంటాయి.

## ఐదో అతిపెద్ద కార్ల తయారీదారుగా భారత్

**న్యూఢిల్లీ :** ప్రపంచంలో అత్యధికంగా కార్లు తయారు చేసే దేశాల్లో భారత్ ఐదో స్థానంలో నిలిచింది. ఇప్పటివరకు ఈ స్థానంలో ఉన్న దక్షిణ కొరియా ఆరో స్థానానికి పరిమితమైంది. మొదటి ఐదునెలల పారిశ్రామిక ప్రగతి నివేదిక వెలువడిన తర్వాత ఈ విషయం తేలింది. దక్షిణ కొరియా 12 ఏళ్లలో తొలిసారి తన స్థానం కోల్పోయింది. జనవరి నుంచి జులై మధ్య కాలంలో దక్షిణ కొరియా 2.55 మిలియన్ల కార్లను ఉత్పత్తి చేస్తే 2.57 మిలియన్ల కార్లను భారత్ తయారు చేసింది. గత ఏడాది భారత్ 4.12 మిలియన్ల కార్లను ఉత్పత్తి చేస్తే దక్షిణ కొరియా 4.55 మిలియన్ యూనిట్లు కార్లను ఉత్పత్తి చేసింది.

# దేవీ నమోస్తుతే

## ఘనంగా నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం




### శ్రీదుర్గాదేవి అశ్వయుజ శుద్ధ పాడ్యమి, శనివారం

**మాతర్మే మదుకైటభఘ్ని మహిష ప్రాణాపహారోద్యమే**
**హేలానిర్మిత ధూమ్రలోచన వథే, హేచండ ముండార్దిని।**
**నిశ్శేషీకృత రక్తబీజ దనుజే। నిత్యే। నిశుంభావహే**
**శుంభధ్వంసిని సంహరాశు దురితం దుర్గే- నమస్తేంబికే॥**

శరన్నవరాత్రి మహోత్సవములలో శ్రీ అమ్మవారిని స్వర్ణకవచాలంకృత శ్రీ కనకదుర్గాదేవిగా అలంకరిస్తారు. పూర్వం మాధవవర్మ మహారాజు విజయవాటి కాపురిని ధర్మం నాలుగుపాదాల వుండునట్లుగా అత్యంత జనప్రియంగా పరిపాలన సాగిస్తుండేవాడు. అతను గొప్ప దేవీ భక్తుడు. ఒకరోజు రాజకుమారుడు నగర సందర్శనం సమయంలో అతని రథచక్రముల కింద ఒక బాలుడు ప్రమాదవశాత్తు పడి మరణించెను. ఆ బాలుడి తల్లిదండ్రులు దు:ఖించి రాజును న్యాయం చేయమని కోరగా, అంత రాజు విచారించి తన కుమారుడే ఈ దుర్గతికి కారణమని తెలుసుకొని మరణ శిక్ష విధించెను. రాజు ధర్మనిరతికి మెచ్చి అమ్మవారు (దుర్గాదేవి) మృతి చెందిన బాలునికి ప్రాణబిక్ష పెట్టి విజయ వాటికాపురి నందు కొన్ని ఘడియలుపాటు కనకవర్షము కురిపించినది. అప్పటి నుండి శ్రీ అమ్మవారు కనకదుర్గగా కొలవబడుతుంది.




### శ్రీ బాలత్రిపురసుందరీదేవి, ఆశ్వయుజ శుద్ధ విదియ, ఆదివారం

**అరుణ కిరణ జాలై రంజితా సావకాశా**
**విధృత జపతటీకాపుస్తకాభీతిహాసా**
**ఇతర వరకారాధ్యా పుల్లకల్హాలసంస్థా**
**నివసతు హృదిబాలా నిత్యకల్యాణశీలా.**

శరన్నవరాత్రి మహోత్సవములలో శ్రీ అమ్మవారికి శ్రీ బాలత్రిపుర సుందరీ దేవిగా అలంకరిస్తారు. బాలాదేవి ఎంతో మహిమాన్వితమైనది. శ్రీ బాలామంత్రం సమస్త దేవీమంత్రాల్లోకి గొప్పది,ముఖ్యమైనది.

అందుకే శ్రీవిద్యోపాసకులకి మొట్టమొదటి బాలామంత్రాన్ని ఉపదేశిస్తారు. మహాత్రిపురసుందరీదేవి నిత్యం కొలువుండే పవిత్రమైన శ్రీ చక్రంలోమొదటి ఆమ్నాయంలో ఉండే మొదటి దేవత ఈ బాలాదేవి. అందుకే ముందుగా బాలాదేవి అనుగ్రహం పొందితేనే మహాత్రిపుర సుందరీ దేవి అనుగ్రహాన్ని పొందగలం.




### శ్రీ గాయత్రీ దేవి , ఆశ్వయుజ శుద్ధ విదియ ( వృద్ధి ) సోమవారం

**ముక్తా విద్రుమ హేమ నీల ధవళచ్ఛాయైః ర్ముఖై స్త్రీక్షణై :**
**యుక్తా మిందునిబద్ధరత్నమకుటాం తత్వార్థవర్ణాత్మికామ్,**
**గాయత్రీం వరదా (భయం కుశకశా) శ్శుభ్రం కపాలం గదాం**
**శంఖం చక్ర మదారవింద యుగళం హస్తై ర్వహంతీ భజే**

శరన్నవరాత్రి మహోత్సవములలో శ్రీఅమ్మవారిని శ్రీ గాయత్రీదేవి అలంకరిస్తారు. సకల మంత్రాలకీ మూలమైన శక్తిగా, వేదమాతగా ప్రసిద్ధిపొందిన ఈ గాయత్రీదేవి ముక్తా, విద్రుమ, హేమ, నీల, ధవళ వర్ణాలతో ప్రకాశిస్తూ పంచ ముఖాలతో దర్శనమిచ్చే సంధ్యావందన అధిష్ఠానదేవత. ఈ తల్లి శిరస్సుయందు బ్రహ్మ, హృదయంనందు విష్ణువు, శిఖయందు రుద్రుడు నివసిస్తుండగా ఈమే త్రిమూర్త్యాంగా వెలుగొందుచున్నది. సమస్త దేవతా మంత్రాలకీ ఈ గాయత్రీమంత్రంతో అనుబంధంవుంది. అందుకే ఆయా దేవతల ములమంత్రాలతో గాయత్రిని చేర్చి ఉపాసన చేయుట జరుగును. సమస్తమైన దేవతలందరికీ నివేదన చేయబోయే పదార్థాలన్నీ గాయత్రీ మంత్రంతో సంప్రోక్షణ చేసిన తరువాతే ఆయా దేవుళ్ళకి నివేదన చేయబడతాయి. వరదాభయహస్తాలు ధరించి గాయత్రిగా దర్శనమిస్తుంది.




### శ్రీ అన్నపూర్ణదేవి, ఆశ్వయుజ శుద్ధ తదియ, మంగళవారం

**నిత్యానందకరీ వరా భయకరీ సౌందర్య రత్నాకరీ।**
**నిర్ధూతాఖిల లోకపావనకరీ ప్రత్యక్ష మాహేశ్వరీ।**
**ప్రాలేయాచల వంశపావనకరీ కాశీపురాధీశ్వరి।**
**భిక్షాం దేమి! కృపావలంబనకరీ! మాతా న్నపూర్ణేశ్వరీ॥**

శరన్నవరాత్రి మహోత్సవములలో శ్రీ అమ్మవారిని శ్రీ అన్నపూర్ణాదేవిగా అలంకరిస్తారు. అన్నపూర్ణా దేవి సకలజీవరాశులకు ఆహారాన్ని అందించే దేవత. అన్నం పరబ్రహ్మ స్వరూపం, అన్నం సర్వజీవనాధారం. అలాంటి అన్నాన్ని ప్రసాదించేది అన్నపూర్ణాదేవి. ఈ తల్లి ఎడమ చేతిలో ఉన్న బంగారు పాత్రలో ఉన్న అమృతాన్నమును, వజ్రాలు పొదిగిన గరిటతో తన భర్త అయిన ఈశ్వరునికే భిక్షం వేసిన మహాతల్లి-అన్నపూర్ణేశ్వరి! సకల చరాచర జీవరాశులకీ ఆహారాన్నందించే తల్లి. లోకంలో ఆకలిని తీర్చటంకన్నా మిన్న ఏదీ లేదు. అందుకే అన్నిదానాలకన్నా అన్నదానం గొప్పదంటారు. ఒక్కసారి ఆ నిత్యాన్నదానేశ్వరి అలంకారంలో వున్న దుర్గమ్మను దర్శించి తరించవలసిందే.




### శ్రీ కాత్యాయనిదేవి
### ఆశ్వయుజ శుద్ధ చవితి, బుధవారం

**చంద్రహాసోజ్జ్వలకరా శార్దూలవరవాహనా**
**కాత్యాయనీ శుభం దద్యాద్దేవీ దానవఘాతినీ**

శరన్నవరాత్రి మహోత్సవములలో తిథుల హెచ్చుతగ్గుల వలన ఒక్కొక్కసారి పదకొండు రోజులు అలంకారము చేయవలసి వస్తుంది. ఈ దుర్ముఖ నామ సంవత్సరం శ్రీ అమ్మవారిని శ్రీ కాత్యాయనీ దేవిగా అలంకరిస్తారు. పూర్వం 'కత' అనే మహర్షి దేవి ఉపాసనవల్ల ఒక కుమారుడు కలిగాడు 'కాత్య' అనే పేరు పెట్టి అల్లారుముద్దుగా పెంచుకోసాగారు. చిన్నతనం నుండే తండ్రి నుంచి భక్తిని అలవరచుకున్న ఆయనకే 'కాత్యాయనుడు' అని పేరు. ఇతను గొప్ప తపశ్శక్తి సంపన్నుడు. ఇతను దేవి భక్తుడు అవ్వడంతో దేవినే పుత్రికగా పొందదలచి గొప్ప తపస్సు చేశాడు. దేవి ప్రసన్నురాలైంది. మహర్షికి పుత్రికగా జన్మించింది. కాత్యాయనుడి పుత్రిక కనుక ఆ తల్లీ కాత్యాయనీదువి అని పేరు. మహిషాసురుడిని అంతమొందించుటకు ముక్కోటి దేవతలు మరియు త్రిమూర్తుల తేజస్సుల అంశతో కాత్యాయనీ దేవికి శక్తిని ప్రసాదించి లోక కళ్యాణం కావించారు. అనేకమంది రాక్షసులను అంతమొందించిన కాత్యాయనీదువి భక్తులపాలిట కల్పవల్లి. ఆ తల్లిని ఆరాధించడం వల్ల చతుర్విధ పురుషార్థాలు సిద్ధిస్తాయి. రోగములు, శోకములు, భయాలు నశిస్తాయి. ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు వర్ధిల్లుతాయి.




### శ్రీ లలితాత్రిపుర సుందరీ దేవి ఆశ్వయుజ శుద్ధ పంచమి, గురువారం

**ప్రాతస్స్మరామి లలితా వదనారవిందం**
**బింబాధనం పృథుల మౌక్తిక శోభినాసమ్**
**ఆకర్ణ దీర్ఘనయనం మణికుండలాఢ్యం**
**మందస్మితం మృగమదోజ్జ్వల ఫాలదేమ్ ॥**

శరన్నవరాత్రి మహోత్సవములలో శ్రీ అమ్మవారిని శ్రీలలితా త్రిపుర సుందరీ దేవిగా అలంకరిస్తారు. త్రిమూర్తులకన్నా పూర్వం నుంచే ఉన్నది కాబట్టి త్రిపురసుందరి అని పిలువబడుతోంది. ఈదేవియే శ్రీచక్ర అధిష్ఠానశక్తిగా, పంచదశాక్షరీ మహామంత్రాధిదేవతగా తనని కొలిచే భక్తుల్ని, ఉపాసకుల్ని అనుగ్రహిస్తోంది. లక్ష్మీదేవి, సరస్వతీదేవి ఇరువైపులా వింజామరలతో సేవిస్తూవుండగా చిరుమందహాసంతో, భక్తిపావనాన్ని చిందే చెరకుగడను చేతపట్టుకొని శివుని వక్షస్థలంపై కూర్చొని దేవి దర్శమిస్తుంది.




### శ్రీ మహాలక్ష్మీ దేవి
### ఆశ్వయుజ శుద్ధ షష్ఠి, శుక్రవారం

**నమస్తే -స్తు మహామయే**
**శ్రీపీఠే సురపూజితే।**
**శంఖ చక్ర గదా హస్తే**
**మహాలక్ష్మీ నమో-స్తుతే ॥**

శరన్నవరాత్రి మహోత్సవములలో శ్రీ అమ్మవారిని శ్రీమహాలక్ష్మీగా అలంకరిస్తారు. మంగళప్రదమైన దేవత ఈ మహాలక్ష్మీదేవి. దుర్గా సప్తశతి అంతర్గతమైన దేవి ఆదిపరాశక్తి మహాకాళి. మహాలక్ష్మీ, మహాసరస్వతీ అనే రూపాల్ని ధరించి దుష్టరాక్షస సంహారాన్ని చేశారు. మూడు శక్తుల్లో ఒక శక్తైన మహాలక్ష్మీ అమితమైన పరాక్రమాన్ని చూపించి హాలుడు అనే రాక్షసుడిని సంహరించింది. లోక స్థితికారణిగా ధన, ధాన్య, ధైర్య, విజయ, విద్య, సౌభాగ్య, సంతాన, గజలక్ష్ములుగా వరాలు ప్రసాదించే అష్టలక్ష్మీ సమిష్టిరూపమైన అమృతస్వరూపిణిగా దుర్గమ్మ మహాలక్ష్మీదేవిగా దర్శనమిస్తారు.




### శ్రీ సరస్వతీ దేవి
### ఆశ్వయుజ శుద్ధ సప్తమి,శనివారం

**సరస్వతీ నమస్తుభ్యం వరదే కామరూపిణీ**
**విద్యారంభం కరిష్యామి సిద్ధిర్భవతు మే సదా**
**పద్మపత్ర విశాలాక్షీ పద్మకేసరవర్ణినీ**
**నిత్యం పద్మాలయాందేవీ సామాంపాతు సరస్వతీ**

శరన్నవరాత్రి మహోత్సవములలో మూలా నక్షత్రం రోజున శ్రీ అమ్మవారిని శ్రీ సరస్వతీదేవిగా అలంకరిస్తారు. మూలా నక్షత్రం అమ్మవారి జన్మనక్షత్రం. మహాకాళి,మహాలక్ష్మీ, మహాసరస్వతిగా త్రిశక్తి స్వరూపిణియైన దుర్గాదేవి తన అంశలోని నిజస్వరూపాన్ని సాక్షాత్కరింపచేయడమే మూలా నక్షత్రంనాడు చేసే అలంకార ప్రత్యేకత. చింతామణి, జ్ఞాన,నీల,ఘట, కిణి, అంతరిక్ష మహా సరస్వతులుగా సప్త నామాలతో కొలువులందుకొనే వాగ్దేవి ప్రాణుల నాలుకపై నర్తించే బుద్ధి ప్రదాయిని. మూలా నక్షత్రం నుండి విజయదశమి వరకు విశేష పుణ్యదినాలుగా ఆరాధిస్తారు.




### శ్రీ దుర్గాదేవి
### ఆశ్వయుజ శుద్ధ అష్టమి,ఆదివారం

**సర్వస్వరూపే సర్వేశే సర్వశక్తి సమన్వితే**
**భయేభ్యస్త్రాహినోదేవి దుర్గేదేవి నమోస్తుతే**

శరన్నవరాత్రి మహోత్సవములలో శ్రీ అమ్మవారిని శ్రీదుర్గాదేవిగా అలంకరిస్తారు. దుర్గతులను రూపుమాపే దుర్గావతారంలో దుర్గముడు అనే రాక్షసుణ్ణి సంహరించింది అష్టమితిథి రోజునే. అందుకే ఆ తల్లి దుర్గ అని కీర్తించబడింది.

ఆ అష్టమిని దుర్గాష్టమి అని అంటారు.

దేవి దర్శనంతో దుర్గతుల నుంచి తప్పించుకోవచ్చు అనేది భక్తుల ప్రగాఢ విశ్వాసం. దేవి త్రిశూలం ధరించి సింహవాహనంపై అధిష్ఠించి వుంటుంది. బంగారు కిరీటాన్ని ధరించి ఆమె తన కాలికింద మహిషుణ్ణి తొక్కిపట్టి ఉంచుతున్నట్లుగా దుర్గమ్మ దర్శనమిస్తుంది.




### శ్రీ మహిషాసుర మర్దనీదేవి ఆశ్వయుజ శుద్ధ నవమి,సోమవారం

**అయిగిరినందని, నందితమోదిని,**
**విశ్వవినోదిని నందినుతే**
**గిరివరవింధ్య శిరోధినివాసిని, విష్ణువిలాసిని, జిష్ణునుతే**
**భగవతి హే శితికంఠ కుటుంబిని,**
**భూరికుటుంబిని భూరికృతే**
**జయజయ హే మహిషాసురమర్ధని రమ్యకపర్ధిని శైలసుతే॥**

శరన్నవరాత్రి మహోత్సవములలో శ్రీ అమ్మవారిని శ్రీ మహిషాసుర మర్దనీ దేవిగా అలంకరిస్తారు. చండీసప్తశతిలో దుర్గాదేవి అష్టభుజలతో, దుష్టరాక్షసుడైన మహిషాసురుడిని సంహరించి లోకోపకారం చేసిన ఘట్టం వర్ణితమైంది. సింహవాహినిగా రూపొందిన శక్తి వికటాట్టహాసంచేసి, మహిషాసురిడి సేనాపతులైన చిక్షరుడు, చాయరుడు, ఉదగ్రుడు, భాష్కలుడు, బిడాలుడు వంటి రాక్షసులందరినీ సంహరించింది. ఆతర్వత జరిగిన యుద్ధంలో ఆ దేవి అవలీలగా మహిషాసురుణ్ణి చంపి, అదే స్వరూపంతో కీలాద్రిమీద స్వయంభువైనది.




### రాజరాజేశ్వరీదేవి,
### ఆశ్వయుజ శుద్ధ దశమి, మంగళవారం

**అంబా శాంభవి చంద్రమౌళి**
**రబలా-పర్ణా ఉమా పార్వతీ**
**కాళీ హైమవతీ శివా త్రినయనీ కాత్యాయనీ భైరవీ**
**సావిత్రీ నవయవ్వనా శుభకరీ సామ్రాజ్య లక్ష్మీప్రదా**
**చిద్రూపీ పరదేవతా భగవతీ శ్రీ రాజరాజేశ్వరీ**

శరన్నవరాత్రి మహోత్సవములలో శ్రీ అమ్మవారిని శ్రీరాజరాజేశ్వరీదేవిగా అలంకరిస్తారు. రాజరాజేశ్వరీదేవి సింహాసనంపై ఆసీనురాలై వుంటుంది. షోడశ మహామంత్ర స్వరూపిణి,మహాత్రిపురసుందరి,శ్రీచక్ర అధిష్టానదేవత శ్రీ రాజరాజేశ్వరీదేవి. విజయదశమి అపరాజితాదేవి పేరు మీద ఏర్పడింది. విజయాన్ని సాధించింది కాబట్టి విజయ అని అంటారు. శ్రీ చక్ర అధిష్ఠాన దేవత శ్రీ లలితాదేవి రాజరాజేశ్వరీదేవి. పరమశాంతి స్వరూపంతో చిరునవ్వులు చిందిస్తూ చెరకుగడ చేతితో పట్టుకొని దర్శనమిస్తుంది. మణిద్వీపంలో శ్రీపురంలోని చింతామణి గృహమధ్యస్థం ఆమె నివాసం సువర్ణ సింహాసనంమీద ఉంటుందని ప్రతీతి. ఈ విజయదశమినాడు అమ్మవారిని సేవిస్తే అన్నింటా విజయం సాధిస్తారు.

# వాసవీమాత ఆలయంలో దసరా మహోత్సవాలు



దసరా మహోత్సవాల ఆహ్వాన పత్రికల ఆవిష్కరణ ....

**కె.వి.రమణారావు, రాజధాని ప్రతినిధి, జంగారెడ్డిగూడెం :** జంగారెడ్డిగూడెంలోని ఆర్యవైశ్య కల్యాణ మండపం వద్దనున్న శ్రీవాసవీ మాత అమ్మవారి ఆలయంలో అక్టోబర్ 1 నుంచి 11 వరకు శరన్నవరాత్రి మహోత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ, ఉత్సవ కమిటీ ప్రతినిధులు కర్పూరం నారాయణరావు, టీవీబీఏసీ రామతారకం తెలిపారు. 1న బాలా త్రిపురసుందరీదేవిగా, 2న గాయత్రిదేవిగా, 3న కాశీ అన్నపూర్ణాదేవిగా, 4న లలితా త్రిపురసందరీదేవిగా, 5న కాత్యాయనీ దేవిగా, 6న రాజరాజేశ్వరిదేవిగా, 7న మహాలక్ష్మిదేవిగా, 8న మహాసరస్వతిదేవీగా, 9న దుర్గాదేవిగా, 10న ఉదయం వనదుర్గాదేవి, సాయంత్రం మహాకాళికాదేవిగా, 11న మహిషాసుర మర్ధినీదేవిగా దర్శనమివ్వనున్నారు. ఈ శరన్నవరాత్రుల్లో కుంకుమార్చన, లక్షబిల్వార్చన, లక్షపుష్పార్చన, సహస్రదీపాలంకరణ, శమీపూజ, ఉయ్యాలసేవ తదితర కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. 12వ తేదీన అన్నప్రసాద వితరణ అనంతరం అమ్మవారి గ్రామోత్సవం నిర్వహిస్తున్నట్లు వివరించారు. విలేకరుల సమావేశంలో ఆలయ కమిటీ, ఉత్సవ కమిటీ ప్రతినిధులు దారా రవీంద్ర, ముత్తా వెంకటేశ్వరరావు, కొండూరి శ్రీను, మాటూరి సత్యనారాయణ, పత్తి శేఖర్, పసుమర్తి సాయి, చిన్ని తుకారంగుప్త, పమిడి లక్ష్మణరావు, టీవీఏ సుబ్బారావు, మాతు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. దసరా ఉత్సవాల సందర్భంగా కాకి మురళీ శ్రీనివాస మల్లిఖార్జునరావు 13 కేజీల లడ్డూను 13వ మహోత్సవాల సందర్భంగా అందజేస్తున్నారని కర్పూరం నారాయణరావు, తడికమళ్ల తారకం తెలిపారు. ఈ సందర్భంగా దసరా మహోత్సవాల ఆహ్వాన పత్రికలను నాయకులు ఆవిష్కరించారు.

# అలవాట్లు, కలుషిత నీటి వల్లే వ్యాధుల వ్యాప్తి!

**ఉండి లయన్స్ క్లబ్ ఆద్వర్యంలో ఉచిత వైద్య శిబిరంలో వక్తల ఉద్ఘాటన**



ఉండిలో క్లబ్ ఆద్వర్యంలో వైద్య పరీక్షలు చేస్తున్న దృశ్యం

**తాళం హనుమంతరావు,ఉండి(రావా).** మన ఆహారపు అలవాట్లు, కలుషితమైన నీటి వల్ల వ్యాధులు సంక్రమిస్తున్నాయని పలువురు వక్తలు అభిప్రాయపడ్డారు. ఉండి లయన్స్ క్లబ్ ఆద్వర్యంలో దాత కూనపరాజు సత్యనారాయణరాజు ఆర్థిక సహకారంతో కూనపరాజు అప్పలరాజుసీతమ్మ ఆడిటోరియంలో ఉచిత వైద్య శిబిరం జరిగింది. సభకు క్లబ్ అద్యక్షులు బివీ సుబ్బరాజు అద్యక్షత వహించారు. సభలో జిల్లా లయన్స్ వైస్ గవర్నర్ కేవీ కిశోర్ కుమార్ మాట్లాడుతూ ఉండి క్లబ్ సేవా కార్యక్రమాల్లో వినూత్నమైన కార్యక్రమాలను నిర్వహిస్తుందని అభినందించారు. బడుగు, బలహీన వర్గాలకే పరిమితం కాకుండా మద్యతరగతి వర్గాలకు సైతం వైద్య సేవలను అందిస్తున్నామన్నారు. ఉచిత వైద్య శిబిరాల పట్ల చులకన భావాలను విడనాడాలని. వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. హెల్ప్ ఆసుపత్రి వైద్యులు డా. రాజబాబు మాట్లాడుతూ అలవాట్లు, తీసుకునే ఆహారం, త్రాగే నీటి వల్ల ఎక్కువ శాతం రోగాలు వస్తున్నాయన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఆరోగ్యాలను కాపాడుకునేందుకు శ్రద్ధ చూపాలన్నారు. ఉండి తహసిల్దారు వై దుర్గాకిశోర్ మాట్లాడుతూ శారీరక శ్రమ తగ్గడం, మానసిక వత్తిళ్ళ నేపద్యంలో ఎక్కువ మంది రోగాల బారిన పడుతున్నారని అన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో వైద్యం సామాన్యులకు అందని దాక్షలా మారిందని, ఈతరుణంలో క్లబ్ సామాజిక బాద్యతగా భావించి ఉచిత వైద్య సేవలను సామాన్యుల చేరువకు చేర్చడం అభినందనీయమన్నారు. సంపన్నులు సామాజిక బాద్యతగా భావించి దాతృత్వంతో ముందుకు వచ్చి వైద్య శిబిరిలకు చేయూత నివ్వడం అభినందించదగ్గ విషయమన్నారు. ౦ండి సర్పంచ్ ముదునూరి విజయకృష్ణరాజు మాట్లాడుతూ మారు మూల గ్రామాల్లో సైతం క్లబ్ ఉచిత వైద్య శిబిరాలను నిర్వహించడం గమనార్హమన్నారు.

అనంతరం లయన్స్ జిల్లా వైస్ గవర్నర్ కేవీ కిశోర్ కుమార్ మెడికల్ క్యాంపును ప్రారంభించారు. శిబిరంలో గుండె పరీక్షలు ఇసీజీ, ఎకో పరీక్షలను, కిడ్నీ పరీక్షలను నిర్వహించారు. శిబిరంలో 350మందికి గుండె పరీక్షలు నిర్వహించగా వారిలో 25మందికి ఎంజోగ్రామ్ టెస్ట్‌కు, 3గ్గురు ఆపరేషన్లకు ఎంపికయ్యారు. ఈకార్యక్రమంలో లయన్స్ క్లబ్ అద్యక్ష, కార్యదర్శులు సుబ్బరాజు, పి నరసింగరావు, కూనపరాజు రామరాజు, ఆర్ నరసరాజు, రూత్‌కళ, పెన్మెత్స పద్మావతి, కలిదిండి సీతారామరాజు, పెద అప్పలరాజు, బొండాడ బ్రమ్మానందం, సన్నిధి నరసింహమూర్తి, రామచెంచయ్య, గాదిరాజు రంగరాజుముత్యాల అర్జునరావు, హెల్ప్ ఆసుపత్రి(విజయవాడ) వైద్యులు సిబ్బంది పాల్గొన్నారు.

# అక్టోబరు3 నుంచి వెలగపూడి నుండి పాలన



పూర్తిగా సిద్ధమైన సచివాలయం

**రాజధానిప్రతినిధి, విజయవాడ :** వెలగపూడి తాత్కాలిక సచివాలయం నుండి అక్టోబరు 3 నుండి పూర్తిస్థాయి పాలన కొనసాగుతుందని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. ఆ మేరకు హైదరాబాద్ సచివాలయం నుండి ఉద్యోగుల తరలింపు కార్యక్రమం కూడా వేగవంతం చేసింది. అలాగే వెలగపూడి తాత్కాలిక సచివాలయంలో మౌలిక వసతుల కల్పనకు సంబంధించిన పనులు ఈలోగా పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టింది. కాని పనుల్లో ఎంత వేగవంతం పెంచినా మొత్తం 5 బ్లాకుల్లో రెండు బ్లాకులు కూడా పూర్తి కాలేదు. దీంతో ఇకనైనా వెలగపూడి నుండి పాలన కొనసాగుతుందా?మళ్ళీ గతంలో వలే మరికొంతకాలం వాయిదా వేస్తారా ? అని ప్రజలు అనుమానిస్తున్నారు.గతంలో కూడా జూన్ 27 వ తేది నాటికి ఎట్టి పరిస్థితుల్లో హైదరాబాద్ నుండి సచివాలయ ఉద్యోగులు తరలి రావల్సిందేనని ప్రభుత్వం అల్టిమేటం జారీ చేసింది.ఆ మేరకు ఉద్యోగులు కొందరు వెలగపూడి విచ్చేశారు.కాని అప్పటికి తాత్కాలిక సచివాలయంలో మొదటి అంతస్తు స్లాబ్ పనులు మాత్రమే పూర్తయ్యాయి.అపరిస్థితిని చూసిన ఉద్యోగులు తాము ఎక్కడ కూర్చోవాలి,ఎలా పనిచేయాలని నిలదీస్తే రెండు నెలల్లో మొత్తం పనులు పూర్తిచేస్తామని చెప్పారు. ఈ లోగా కృష్ణాపుష్కరాలు కూడా పూర్తి అవుతాయని ఆగష్టు నెలాఖరుకల్లా అందరూ రావాలని సూచించారు.కాని సెప్టెంబరు నెలాఖరు కూడా పనులు పూర్తి కాలేదు.అయితే ఈ హడావుడి చర్యల కారణంగా గత నాలుగు నెలలుగా పాలన పూర్తిగా కుంటుపడింది.ఐదు రోజుల పనిదానాల పేరుతో సచివాలయం ఉద్యోగులు వారానికి మూడు రోజులే పనిచేస్తుండగా,అది కూడా పర్యవేక్షణ కరువై ఫైళ్లు పేరుకుపోయే పరిస్థితి ఏర్పడింది. ఈనేపథ్యంలో ముఖ్యమంత్రి ఎట్టి పరిస్థితుల్లో అక్టోబరు 3 వ తేది నాటికి ఉద్యోగులందరూ తరలిరావల్సిందేనని మళ్ళీ అల్టిమేటం జారీ చేశారు. ఉద్యోగులు ఇక్కడకు వస్తే తప్ప పాలన కుదుట పడే పరిస్థితి లేదని భావించిన సీఎం తాత్కాలికంగా కొంత ఇబ్బందులు ఎదురైనా ఇక గడువు పొడిగించే ప్రసక్తే లేదని ఎన్జీవో నేతలకు తేల్చిచెప్పారు.దీంతో ఈ సారి దాదాపుగా ఉద్యోగులంతా తరలిరావడానికి సిద్ధపడ్డారు. కాని వెలగపూడి తాత్కాలిక సచివాలయంలో మాత్రం పనులు ఇంకా అసంపూర్తిగానే ఉన్నాయి. ప్రస్తుతం సచివాలయ ప్రాంగణంలో రహదారులు, పార్కింగ్ ప్రదేశాలు,డ్రైయినేజీ,నీటి సరఫరా, ఇంటర్ నెట్, వైఫై, క్యాంటిన్ తదితర సౌకర్యాల కల్పనకు యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకుంటున్నారు.మొత్తం 6 బ్లాకులుగా నిర్మితమవుతున్న వెలగపూడి తాత్కాలిక సచివాలయంలో సీఎంకు ఒక బ్లాక్ కేటాయించగా, ఒక బ్లాక్ అసెంబ్లీ, మండలికి కేటాయించారు. మిగిలిన నాలుగు బ్లాకులు ఉద్యోగులకు కేటాయిస్తారు. విచిత్రమేమిటంటే ముఖ్యమంత్రి బ్లాక్ కూడా పూర్తి స్థాయిలో పనులు పూర్తి కాలేదు. ఉద్యోగులకు కేటాయించే నాలుగు బ్లాక్‌ల్లో కూడా రెండు బ్లాక్‌లు కూడా కొంతవరకు పూర్తయ్యాయి. మిగిలిన రెండు బ్లాక్‌లు కూడా గత పక్షం రోజులుగా రేయంబవళ్లు పనులు చేస్తున్నారు. వైరింగ్ తదితర ఇంటీరియర్ పనులు కూడా కావడంతో పనులు ముందుకు సాగడం లేదు. అయితే ఉద్యోగులకు శాఖలవారీగా ఆయా బ్లాక్‌లను కేటాయింపులు చేస్తూ ప్రభుత్వం ఉత్వర్వులు జారీ చేసింది. విజయదశమి నాడు ముఖ్యమంత్రి కార్యాలయ ప్రవేశం. అక్టోబరు 11 వతేది ముఖ్యమంత్రి చంద్రబాబు బ్లాక్ నెంబరు 1లోని తన కార్యాలయంలో గృహప్రవేశం చేయబోతున్నారు. గత సంవత్సరం విజయదశమి రోజే అమరావతి రాజధానికి ప్రధాని నరేంద్ర మోడీ, చంద్రబాబులు శంకుస్థాపన చేశారు. మళ్ళీ అదే రోజు వెలగపూడి తాత్కాలిక సచివాలయంలో తన కార్యాలయంలో ప్రవేశానికి సీఎం ముహూర్తం నిర్ణయించడం విశేషం. 12 వ తేది నుండి ఇక్కడనుండే పూర్తిస్థాయి పాలన కొనసాగించాలని చంద్రబాబు నిర్ణయించారు. అన్ని శాఖలకు సంబంధించిన సమీక్షలు కూడా ఇక్కడ నుండే నిర్వహించాలని ఆదేశించారు. అక్టోబరు 5 వ తేది సీఎం కార్యాలయ భద్రతా ఏర్పాట్లు పూర్తి చేసి సీఎంవోకు భవనాన్ని అప్పగించాలని ఆదేశాలందాయి.

**ఉద్యోగులకు రెయిన్‌ట్రీ పార్కులో వసతి ఏర్పాట్లు**

వెలగపూడి తాత్కాలిక సచివాలయానికి హైదరాబాద్ నుండి తరలివచ్చే మహిళా ఉద్యోగులకు ప్రత్యేకంగా నాగార్జున యూనివర్శిటీ ఎదురుగా వున్న రెయిన్‌ట్రీ పార్కులో 30 అపార్టుమెంట్లను ప్రభుత్వమే అద్దెకు తీసుకుంది. ఒక్కో బెడ్ రూమ్‌కు ఈ మేరకు రూ.22 వేలు అద్దె చెల్లించేలా ఒప్పందం కుదిరింది. త్రీ బెడ్‌రూమ్ ఫ్లాట్లను పర్నీచర్‌తో సహా ఇచ్చేందుకు ఫ్లాట్ ఓనర్లతో అగ్రిమెంట్లు కుదుర్చుకుంది. ఒక్కో ఫ్లాట్‌లో 6 గురు మహిళా ఉద్యోగులకు వసతి కల్పించానున్నారు. అలాగే ఇక్కడకు సమీపంలోని మరో గేటెడ్ కమ్యూనిటీ కూడా మరికొన్ని ఫ్లాట్లను తీసుకున్నారు. ఇక్కడ నుండి సచివాలయం వరకు ప్రత్యేకంగా బస్సులు ఏర్పాటు చేస్తున్నారు.

# ఓడిఎఫ్‌గా విజయవాడ



**కేంద్ర ప్రభుత్వ గుర్తింపు**

**రాజధాని ప్రతినిధి-విజయవాడ :** బహిరంగా మలవిసర్జన రహిత నగరంగా విజయవాడను కేంద్రం గుర్తించింది. మైసూర్‌తో పాటు ఈ నగరాన్ని ఇందుకు అనిరకాల అర్హతలుగలదిగా కేంద్రం నిర్ణయించింది. ఈ రెండు నగరాల మధ్య ఓడిఎఫ్ గుర్తింపు కోసం నువ్వానేనా అన్న పోటీ జరిగింది. పదిలక్షలపైబడి జనాభాగల నగరాల్లో అత్యంత పరిశుభ్రతను అమలుచేస్తూ బహిరంగ మలవిసర్జన నిరోధానికి చేపట్టిన చర్యాలపై కేంద్రం కొన్ని రకాల ప్రామాణికాల్ని అనుసరించింది. ఇందుకనుగుణంగా దేశంలో మైసూర్‌తో పాటు విజయవాడ మాత్రమే ఈ హోదా సాధించగలిగాయి. కేంద్ర ప్రభుత్వం ప్రతినిధులు విజయవాడ వచ్చి ఇందుకుసంబంధించిన ధృవపత్రాల్ని కార్పొరేషన్‌కు అందజేయనున్నారు రాజధాని హోదా సంతరించుకున్న అనంతరం విజయవాడపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపించింది. ఈ లోగా కృష్ణాపుష్కరాలు రావడంతో అంతర్జాతీయ స్థాయికనుగుణంగా పారిశుధ్య నిర్వహణ చేపట్టింది. సాక్షాత్తు ముఖ్యమంత్రే పారిశుధ్యా న్ని పర్యవేక్షించారు. దీంతో విజయవాడ నగరానికి ఈ ప్రత్యేకత చేకూరింది.

# ఉండి ఎమ్మెల్యే శివకు పితృ వియోగం!

**ప్రముఖుల సంతాపం**



మృతులు సుబ్బరాజు

**తాళం హనుమంతరావు,ఉండి(రావా).:** ఉండి ఎమ్మెల్యే వేటుకూరి వెంకట శివరామరాజు తండ్రి వేటుకూరి వెంకటసుబ్బరాజు (84సం) 4రోజుల క్రితం అనారోగ్యంతో ఒకప్రైవేటు ఆసుపత్రిలో తుదిశ్వాశ విడిసారు. ఈయన కాళ్ళమండలం కలవపూడిగ్రామంలో జన్మించారు. ఈయనకు బార్య వెంకాయమ్మ, నలుగురు కుమారులు వి.వి.రామకృష్ణంరాజు,వి.వెంకట్రాజు,వి.వి.సూర్యవెంకటసత్యన్నారాయణ రాజు,వి.వి.శివరామరాజు యున్నారు. వీరిలో ఉండి ఎమ్మెల్యే వివి శివరామరాజు చిన్న కుమారుడు. సుబ్బరాజు వ్యవసాయకుటుంబానికి చెందినవారు. ఈయనకు వ్యవసాయ సమస్యలపై ఆసక్తి మెండు. ఈయన 1983లో తెలుగుదేశంపార్టీ స్థాపించినప్పటి నుండి తెలుగుదేశంపార్టీకి సేవలందించారు. ఈయన ఉండి ఎమ్మెల్యేగా వరుసగా 5పర్యాయాలు ఎన్నికైన కలిదిండి రామచంద్రరాజు(అబ్బాయిరాజు)తో ఆది నుంచి అత్యంత సన్నిహితంగా వుంటూ పార్టీ అభివృద్ధికి విశేషంగా కృషి చేసారు. కలువపూడినీటిసంఘంఅధ్యక్షులుగాను,ఆకివీడు డిస్ట్రిబ్యూటర్ కమిటీచైర్మన్‌గా పనిచేసారు.

రైతు సమస్యలపై విశేష కృషి చేసి రైతుల ఆదరభిమానాలను చూరకున్నారు. కాలువలు, మురుగునీటి కాలువలు అభివృద్ధి కృషిచేసియున్నారు.అంతేకాకుండా సేవాభావం, స్నేహభావంతో మంచి ఉన్నతమైన వ్యక్తిత్వంతో ప్రజలతో మమేకమై మెలగే వారు. తన స్వగ్రామంలో తనపేరుమీద మోడల్‌స్కూల్‌ను నిర్మించారు.ఈపాఠశాల ను కార్పోరేట్ స్కూళ్ళకు ధీటుగా సుందరంగా, అన్ని వసతులతో లోలాది రూపాయలను వెచ్చించి నిర్మించారు. ఈప్రాంగణంలో హెలీపాడ్‌ను నిర్మించారు. సిఎం చంద్రబాబు మోడీ గ్రామాన్ని సందర్శించినపుడు ఇక్కడే హెలీఫాడ్‌లో దిగారు. స్కూలు అభివృద్ధికి తాను సొంతంగా య1-19సెంట్ల భూమిని విరాళంగా ఇచ్చారు. అదే విధంగా తన సన్నిహితులూన కుటుంబాలను ప్రొత్సహించి మరో 2ఎకరాలకు పైగా భూములను విరాళంగా సేకరించారు. ఈఆదాయాన్ని విద్యాభివృద్ధికి వెచ్చిస్తున్నారు. తన సొంత మండలం కాళ్ళలో ఆక్వా రంగం అభివృద్ధి చేసేందుకు శక్తివంచన లేకుండా ప్రయత్నించి విజయం సాధించారు. ఆక్వా పరిశ్రమ వేళ్ళూడడానికి సుబ్బరాజు ఆలోచనలు, పట్టుదల, అంకితభావం ప్రధాన కారణాలు.

అదేవిదంగా ఇటీవల కాలంలో కలువపూడి గ్రామంలో ప్రభుత్వఆసుపత్రి నిర్మాణానికి ఎకరం పొలాన్ని ఉచితంగా అందించి తన దాతృత్వాన్ని నిరూపించుకున్నారు.సుబ్బరాజు అంతిమకార్యక్రమాన్ని హైదరాబాద్ కుకట్‌పల్లి వివేకా నంద కాలనీ తనస్వగృహంనందు నిర్వహించారు. ఈమరణ వార్త తెల్సిన వెంటనే ప్రముఖులు , బిజెపి నాయకులు కనుమూరి రఘురామకృష్ణరాజు(రఘు), ఎంపి తోట సీతారామలక్ష్మి, ఎంఎల్‌సి అంగర రామ్మోహనరావు, వైసిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే కారుమూరి వెంకట నాగేశ్వరరావు, తెలుగుదేశం నాయకులు, ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు సుబ్బరాజు మృతికి సంతాపం తెలిపి, ఈకుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## రోటరీ అసిస్టెంట్ గవర్నర్‌గా ధనకుమార్

**కె.వి.రమణారావు, రాజధాని ప్రతినిధి, జంగారెడ్డిగూడెం :** రోటరీ అంతర్జాతీయ జిల్లా (3020) 2017-18 అసిస్టెంట్ గవర్నర్‌గా జంగారెడ్డిగూడెం రోటరీక్లబ్ మాజీ అధ్యక్షులు కేఎల్ఎన్ ధనకుమార్‌ను ఎంపిక చేసినట్లు రోటరీగవర్నర్ ఎలక్ట్ జీవీ రామారావు ప్రకటించారు. ఈ మేరకు ధనకుమార్‌కు జీవీ రామారావు నియామక ఉత్తర్వులు అందజేశారు. రోటరీ జంగారెడ్డిగూడెం, కొయ్యలగూడెం, కామవరపుకోట, నల్లజర్లలను ధనకుమార్‌ను పర్యవేక్షించనున్నారు. ధనకుమార్‌ను పలువురు రోటరీ సభ్యులు అభినందించారు.

## జంగారెడ్డిగూడెంలో ఉచిత గుండె వైద్య శిబిరం

**కె.వి.రమణారావు, రాజధాని ప్రతినిధి, జంగారెడ్డిగూడెం :** జంగారెడ్డిగూడెం ఏజన్సీ లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో అక్టోబర్ 2వ తేదీ ఆదివారం స్థానిక విద్యావికాస్ కిడ్స్ క్యాంపస్‌లో ఉచిత గుండె పరీక్షా శిబిరాన్ని నిర్వహిస్తున్నామని లయన్స్‌క్లబ్ అధ్యక్షులు ఉక్కుర్తి సీతారామ్ తెలిపారు. హృదయ ఫౌండేషన్, స్టార్ హాస్పిటల్స్ హైదరాబాద్, లయన్స్ డిస్ట్రిక్ట్ 316జి సంయుక్తంగా నిర్వహించనున్న ఈ శిబిరంలో 15 సంవత్సరాలలోపు పిల్లలకు పరీక్షలు నిర్వహిస్తామని తెలిపారు. లయన్ సభ్యులు కాళహస్తి నిరంజన్‌కుమార్, అట్లూరి సురేష్ సహకారంతో ఈ శిబిరాన్ని నిర్వహిస్తున్నామని ఈ అవకాశాన్ని చిన్నారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## నగర పంచాయతీ కో-ఆప్షన్ సభ్యునిగా యాకూబ్ ఏకగ్రీవం



కో-ఆప్షన్‌ల సభ్యుడు యాకూబ్

**కె.వి.రమణారావు, రాజధాని ప్రతినిధి, జంగారెడ్డిగూడెం :** జంగారెడ్డిగూడెం నగర పంచాయతీ కో-ఆప్షన్ సభ్యునిగా షేక్ యాకూబ్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు కమిషనర్ చోడగం వెంకటేశ్వరరావు తెలిపారు. గతంలో కో-ఆప్షన్ సభ్యునిగా పనిచేసిన షేక్ మహబూబ్‌జానీ ఆకస్మికంగా మరణించడంతో ఆ స్థానంలో సభ్యుడిని ఎన్నుకొనుటకు ప్రకటన జారీ చేశారు. కో-ఆప్షన్ సభ్యునిగా షేక్ యాకూబ్ నామినేషన్ ఒకటే రావడంతో ఆయన ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు కమిషనర్ తెలిపారు. యాకూబ్ సీనియర్ తెలుగుదేశం పార్టీ సభ్యునిగా గత 30 సంవత్సరాల నుంచి సేవలందిస్తున్నారు. పార్టీలో 96 నుంచి క్రియాశీలక సభ్యునిగా ఉన్నారు. పట్టణ మైనార్టీ సెల్ ప్రెసిడెంట్‌గా 2 సంవత్సరాలు పదవీబాధ్యతలు నిర్వహించారు. పార్టీ కార్యాలయ కార్యదర్శిగా 3 సంవత్సరాలు సేవలందించారు. సమైక్యాంధ్ర ఉద్యమంలో క్రియాశీలక కార్యకర్తగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా యాకూబ్ మాట్లాడుతూ తనకు ఈ పదవి లభించడానికి సహకరించిన మంత్రి పీతల సుజాత, ఏలూరు ఎంపీ మాగంటి వెంకటేశ్వరరావు, తెలుగుదేశం పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ తనను గుర్తించి ఈ పదవికి ఎంపిక చేయడం పట్ల తన అదృష్టంగా భావిస్తున్నానని, పట్టణంలోని ముస్లిం మైనార్టీల సమస్యల పరిష్కారం కోసం, వారి అభ్యున్నతి కోసం కృషి చేస్తానని తెలిపారు.

## పారిజాతగిరి హుండీ లెక్కింపు

**కె.వి.రమణారావు, రాజధాని ప్రతినిధి, జంగారెడ్డిగూడెం :** జంగారెడ్డిగూడెంలోని గోకుల తిరుమల పారిజాతగిరి శ్రీవేంకటేశ్వరస్వామి వారి దేవాలయంలో హుండీ లెక్కింపు కార్యక్రమం జరిగింది. దేవాదాయ ధర్మదాయ శాఖ ఏలూరు డివిజనల్ ఇన్‌స్పెక్టర్ కేవీ అనురాధ పర్యవేక్షణలో నిర్వహించిన ఈ హుండీ లెక్కింపు కార్యకర్మంలో త్రివేణి కళాశాల విద్యార్థులు, భక్తులు పాల్గొన్నట్లు కార్యనిర్వహణాధికారి పెన్మెత్స విశ్వనాథరాజు (శివ) తెలిపారు. మొత్తం 82 రోజులకు గాను కరెన్సీ రూపంలో రూ. 3,72,315లు, నాణేల రూపంలో రూ. 23,704లు కలిపి మొత్తం రూ. 3,96,019లు వచ్చినట్లు విశ్వనాథరాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ బిక్కిన సత్యనారాయణ, ధర్మకర్తలు గొట్టుముక్కల రాయపరాజు, పి.సత్యనారాయణ, టి.రామకృష్ణ, గుల్లపూడి శ్రీదేవి, ఏవీ రాఘవరావు, బోడ వెంకటేశ్వరరావు, ఎస్‌బీహెచ్ సిబ్బంది పాల్గొన్నారు.

## భూసేకరణ అభ్యంతరాలపై 29 న విచారణ

**రాజధానిప్రతినిధి, విజయవాడ :** రాజధాని నిర్మాణానికి గుంటూరు జిల్లా నేలపాడు గ్రామంలో 27,6575 ఎకరాల భూములకు సంబంధించి ఏవైనా అభ్యంతరాలుంటే తెలిపేందుకు 29న నేలపాడులో విచారణ నిర్వహించున్నట్టు ఏపీ సీఆర్‌డీఏ తెలిపింది. ఈ భూసేకరణను 2013 చట్టం కింద చేపట్టినట్లు పేర్కొంది. అభ్యంతరాలు తెలిపిన రైతులను నేలపాడులో నిర్వహించే విచారణకు హాజరై తమ అభ్యంతరాలను నివృత్తి చేసుకోవాలని సీఆర్‌డీఏ అధికారులు కోరారు. విచారణకు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ముందు హాజరు కావాలని సూచించారు. భూసేకరణలో పేర్కొన్న వీస్తీర్ణం వల్ల భూమి, స్థలం, ఇళ్లు, కోల్పోయే భూయజమానులు, కౌలు రైతులు, వ్యవసాయ కూలీలు ఉంటే వారంతా హాజరు కావాలని ప్రాజెక్టు అడ్మినిస్ట్రేటర్ హోదాలో జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. సర్వేలో పాల్గొనకపోతే భూసేకరణ చట్టం 2013 లో పునరావాస పునర్నిర్మాణ పథకం ద్వారా లభించే ప్రయోజనాలు పొందేందుకు వీలుపడదని ఆయన పేర్కొన్నారు. దీనివల్ల ఆయా సమస్యలను కోర్టు ద్వారా పరిష్కరించుకోవాల్సి వస్తుందని వివరించారు.

## వెలగపూడి సచివాలయంలో కార్యాలయాల కేటాయింపు

**హైదరాబాద్ :** ఆంధ్రప్రదేశ్ సచివాలయం గుంటూరు జిల్లా వెలగపూడిలో తాత్కాలికంగా నిర్మించిన ప్రభుత్వ సచివాలయ కాంప్లెక్స్‌లోకి అక్టోబర్ 3వ తేదీన నుండి మారనుంది. దీనికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వ కార్యదర్శి (పొలిటికల్) ఎన్. శ్రీకాంత్ ఉత్తర్వులు (జిఒ ఆర్‌టి నెంబర్ 2072 తేదీ 27.09.2016) జారీ చేశారు. అధికారులు, సిబ్బంది పూర్తిస్థాయిలో ఇక ఇక్కడి నుండే పాలన కొనసాగించాలని ఆ ఉత్తర్వులలో పేర్కొన్నారు.

## ధ్వని గుర్తింపుపై ఐసీఐసీఐ దృష్టి

**ముంబై :** వాయిస్ రికగ్నిజేషన్ ద్వారా జరిగే లావాదేవీలుపై ఐసీఐసీఐ దృష్టిసారించింది. ఇప్పటి వరకూ 32 లక్షల మంది వినియోగదారులు ఈ సాంకేతిక తపరిజ్ఞానాన్ని వినియోగించుకున్నట్లు పేర్కొంది. ఈ ఆర్థిక సంవత్సరం ముగిసేలోగా వినియోగదారుల సంఖ్య 50 లక్షలకు చేరతారని ఆశిస్తోంది. ఖాతాదారుడి సహజ సంభాషణలో ఆడే వంద పదాలలో నుంచి వాయిస్ మాడ్యులేషన్, వేగం, యాస, ఉచ్ఛారణ ఆధారం చేసుకుని లావాదేవీలు జరిపే సదుపాయాన్ని గత మేలో ఐసీఐసీఐ తీసుకొచ్చింది. 33 మిలియన్ల సేవింగ్స్ ఖతాలు, క్రెడిట్ కార్డు వినియోదారులకు ఉపయోగకరంగా ఉండేందుకు ఈ సదుపాయం తెచ్చామని, రోజూవారీ తీసుకురావడం వల్ల ఖాతాదారులకు మరింత చేరువయ్యే అవకాశం ఉందని ఐసీఐసీఐ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రాజీవ్ సబర్వాల్ ఆశాభావం వ్యక్తం చేశారు.

## తాళ్లాయిపాలెం ఘాట్‌ను పట్టించుకోండి



ఘాట్లను శుభ్రం చేస్తున్న వాచ్‌మెన్ సీమోను

**రాజధాని ప్రతినిధి, తాళ్లాయిపాలెం :** తాళ్లాయిపాలెంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఘాట్ల వద్ద సీఆర్‌డీఏ అనుమతితో సంకూరి సీమోను అనే వాచ్‌మెన్ శుభ్రం చేస్తున్న దృశ్యం. ఇక్కడ చెత్తడబ్బాలు లేకపోవడం వల్ల పర్యాటకులు, శైవక్షేత్రాన్ని దర్శించుకునే భక్తులు చెత్తను వేస్తున్నారు. ఇక్కడ చెత్తడబ్బాలు ఏర్పాటు చేయాలని తాళ్లాయిపాలెం పంచాయతీని ప్రజలు కోరుకుంటున్నారు.

## నల్లధనం సమాచారం కోసం

**సెప్టెంబరు 30 అర్థరాత్రి దాకా..**

**ఢిల్లీ :** నల్లధనాన్ని అరికట్టేందుకు కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ఆదాయ వెల్లడి పథకం (ఐడీఎస్) సెప్టెబర్ 30తో ముగియనుంది. దీంతో 30వ తేదీ అర్థరాత్రి వరకు ఐడీఎస్ కౌంటర్లను తెరిచి ఉంచాలని ఐటీ కమిషనర్లను కేంద్ర ప్రత్యక్ష పన్నుల సంస్థ (సీబీడీటీ) కోరింది. ఆన్‌లైన్, ఆఫ్‌లైన్లలో 30వ తేదీ అర్థరాత్రి వరకు ఆస్తుల వివరాలను వెల్లడించొచ్చని సీడీబీటీ పేర్కొంది. అప్రకటిత ఆదాయాన్ని స్వయంగా ప్రకటిస్తే.. వారిపై న్యాయపరమైన చర్యలు ఉండబోవని కేంద్రం ఇటీవల ప్రకటించింది. ఇందుకోసం నాలుగు నెలల కిందట ఐడీఎస్ పథకాన్ని ప్రారంభించింది. ఈ పథకం కింద ఆన్‌లైన్ లేదా ఆఫ్‌లైన్‌లో అప్రకటిత ఆదాయాన్ని వెల్లడించేందుకు వీలు కల్పించింది. ఆన్‌లైన్‌లోనేగాక, పత్రాల రూపంలో ఆదాయాన్ని ప్రకటించాలనుకునేవారు కూడా 30వ తేదీ అర్థరాత్రి వరకు ఐటీ కమిషనర్లకు అందించొచ్చని సీబీడీటీ తెలిపింది. ఐడీఎస్ పథకం ద్వారా ఆస్తుల వివరాలను వెల్లడించిన వారు 45 శాతం పన్ను, జరిమానా కట్టాల్సి ఉంటుంది. ఈ పన్నులను 2017 సెప్టెంబర్‌లోగా మూడు వాయిదాల్లో చెల్లించొచ్చు.

## భవన లేఅవుట్ పర్మిషన్లు ఆన్‌లైన్‌లోనే..

**సదస్సులో సీఆర్‌డీఏ కమిషనర్ శ్రీధర్**

**కావేటి హరీష్,రాజధాని ప్రతినిధి :** ఆంధ్రప్రదేశ్ డెవలప్‌మెంట్ పర్మిమిషన్ మేనేజ్‌మెంట్ (ఏపీడీఎంఎస్) ద్వారా తొలిసారి ఏపీసీఆర్డీఏ పరిధిలోని చేపట్టిన ఆన్‌లైన్ భవన నిర్మాణాలను చేపట్టాలనుకునే వారికి విశేషంగా మేలు చేకూర్చనుంది.అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఈ సదుపాయాన్ని అందుబాటులోనికి తీసుకువచ్చారు. దీని నేపథ్యంలో డీపీఎంఎస్ విధానాన్ని పటిష్టంగా చేపట్టేందుకు సంస్థ చర్యలకు ఉపక్రమించింది.ముందుగా సీఆర్డీఏ పరిధిలోని లైసెన్సడ్ సర్వేయర్లు,ప్లానర్లు,స్ట్రక్చరల్ ఇంజనీరుల ఆర్కిటెక్‌లకు విజయవాడ కార్యాలయంలో ప్రత్యేక కార్యశాలను నిర్వహించారు.ఆన్‌లైన్ దరఖాస్తులకు వారధిగా నిలవాల్సిన వీరంతా సంస్థ నిబంధనలు పాటించి దరఖాస్తులు స్వీకరించాల్సిఉంటుందని సంస్థ కమీషనర్ డాక్టర్ చెరుకూరి శ్రీధర్ పేర్కొన్నారు. డెవలప్‌మెంట్ కంట్రోల్ విభాగం ఒకవైపు నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించేవారిపై చర్యలు తీసుకోవడంలోపాటు నిబంధనలు పాటించే వారికి పారదర్శకంగా,అత్యంత సులువుగా,సమర్ధవంతంగా భవననిర్మాణ అనుమతులు ఇచ్చేందుకు ఆన్‌లైన్ విధానాన్ని చేపడుతుందన్నారు. ఆర్కిటెక్‌లు, లైసెన్స్‌డ్ ప్లానర్లు తప్పులు చేస్తే కఠినచర్యలతో పాటు వారి లైసెన్స్‌లు రద్దు చేస్తామన్నారు. కార్యశాలలో భాగంగా అభివృద్ధి నియంత్రణ విభాగం సంచాలకులు వి.రాముడు, సంయుక్త సంచాలకులు చక్రపాణి,ప్రణాళికావిభాగం అధికారి సీ.హెచ్ సాంబశివరావులు ఆన్‌లైన్ దరఖాస్తులు చేసుకొనే వారికి దరఖాస్తులు చేసుకోవటం,పత్రాల పరిశీలన,ఆర్థిక లావాదేవీలపై ప్రజలతో వ్యవహరించాల్సిన విధానాన్ని వారికి వివరించారు. ఏపీసీఆర్డీఏ పరిధిలో జీ ప్లస్2 అనుమతులను గ్రామపంచాయితీ కార్యదర్శులు జారీ చేస్తుండగా... నూతన ఆన్‌లైన్ ఏపీడీఎంఎస్‌ను అందుబాటులోనికి తీసుకురావటం ద్వారా పంచాయితీలకు ప్లాన్లు జారీచేసే హక్కును తొలగిస్తున్నట్లు సీఆర్డీఏ కమీషనర్ చెరుకూరి శ్రీధర్ స్పష్టం చేసారు.ఇక పై సీఆర్డీఏ కార్యాలయంలో గాని... ఆన్‌లైన్‌లో ద్వారా గాని అనుమతులు పొందాలని సూచించారు.

## త్రివిధ దళాధిపతులతో పారికర్ కీలక భేటీ

**న్యూఢిల్లీ :** త్రివిధ దళాధిపతులతో రక్షణమంత్రి మనోహర్ పారికర్ కీలక భేటీ నిర్వహించారు. జమ్మూకాశ్మీర్ యూరీ సెక్టార్‌లోని ఆర్మీ స్థావరంపై ఉగ్రవాదుల దాడి అనంతరం తలెత్తిన పరిణామాలపై సన్నద్ధత గురించి అడిగ తెలుసుకున్నారు. సమావేశానికి ఆర్మీ, ఎయిర్‌ఫోర్స్, నేవీ చీఫ్‌లు హాజరయ్యారు. పూర్తి వివరాలు అందించారు. సంసిద్ధంగా ఉన్నామని త్రివిధ దళాధిపతులు పారికర్‌కు చెప్పారు.

# పాకిస్థాన్ ఉగ్రదేశమే...



నరేంద్ర మోదీ, సుష్మాస్వరాజ్, రణబీర్ సింగ్

## గుర్తించిన ప్రపంచ దేశాలు

ఉగ్రదాడులకు దిగితే ఉపేక్షించేది లేదని భారత్ తన చర్యల ద్వారా పాక్‌కు గట్టి షాక్ ఇచ్చింది. బుధవారం అర్ధరాత్రి దాటింతర్వాత పక్కా ప్రణాళికతో పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లో నెలకొల్పిన ఉగ్రశిబిరాలపై మన సైన్యం మెరుపుదాడి చేసి 40 మందిని మట్టుబెట్టాయి. భారత్ స్నేహ హస్తం చాపిన ప్రతిసారీ వెన్నుపోటు పొడుస్తూనే ఉంది పాక్... అది ఉరీ కాశ్మీర్ అల్లర్లే కావచ్చు, పఠాన్‌కోట్ దాడి, ముంబైదాడి, లేదంటే కార్గిల్ యుద్ధమేకావచ్చు. ఆ దేశం గురించి, దాని కుత్సితత్వం గురించి ఎంత చెప్పినా తక్కువే అవుతుంది. దాని దురాగతాలను ఐక్యరాజ్యసమితిలో ప్రస్తావించి ఆ దేశాన్ని ఉగ్రదేశంగా గుర్తించాలని భారత్ చేసిన ప్రయత్నం సఫలీకృతం అయ్యింది. తేలు కుట్టిన దొంగలా పాక్ ఉండిపోయింది. పగలనకు రాత్రనక రోజంతా సరిహద్దుల్లో పహరా కాసి అలసిపోయి ఉరీ సైనిక స్థావరంలో గాఢనిద్రలో ఉండగా సెప్టెంబరు 18న తెల్లవారు జామున ఏకే 47, హ్యాండ్ గ్రేనేడ్లు, భారీ



విధ్వంసక ఆయుధాలతో నలుగురు ముష్కరులు చొరబడి దొంగదాడి చేయడంతో 17 మంది సైనికులు అక్కడికక్కడే మృతిచెందడం హృదయవిదారకం.( మరొకరు ఆసుపత్రిలో కన్నుమూశారు.దీంతో ఉరీ దాడిలో మరణించిన వారి సంఖ్య 18 కి చేరింది.) అయితే తేరుకున్న సైన్యం మూడు గంటలు ముష్కరులపై దాడి జరిపి నలుగురిని హతమార్చింది. ముంబై దాడుల్లో ఉగ్రవాది కసబ్‌ను ప్రాణాలతో పట్టుకున్నా పాక్ బుకాయింపు మాత్రం ఆపలేదు. అగ్రదేశాలు ఉగ్రవాదుల్ని హతమార్చడమే కాని, న్యాయస్థానం ముందు సాక్ష్యాధారాలతో ఏ దేశం నిలబెట్టలేదు. ప్రపంచ దేశాల్లో ఆపని చేసింది ఒక్క భారత్ మాత్రమే...అయినా సిగ్గులేని పాక్ సైన్యం ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తోంది. అన్నిదేశాలు ఈ ఉగ్రరాక్షసి బారిన పడ్డవే... ప్రస్తుత ప్రపంచం ఉగ్రపంజా నీడన ఉందన్న విషయం ప్రజల్ని, పాలకుల్ని వేధిస్తోంది. ఏ నిమిషం ఏ మూలన ఏం జరుగుతుందో అన్న భయం వారి మనస్సుల్ని తొలిచివేస్తోంది. ఈ ఉగ్రపంజాకు బలయ్యేది అభం శుభం తెలియని అమాయకులే...దీనిని నివారించడానికి ఉగ్రదేశాలను వెలివేయాలని భారత్ ఇచ్చిన పిలుపుకు ప్రపంచ దేశాలు మద్ధతు పలికాయి.

### పాక్‌కు గట్టి వార్నింగ్

ఉరీ ఘటన దేశవాసుల్లో ఆగ్రహాన్ని నింపింది. రెండు నెలలపాటు కాశ్మీర్‌లో రావణ కాష్ఠంగా రగులుతూనే ఉండటం కాశ్మీర్ తీవ్రవాద సంస్థ హిజుబుల్ ముజాహిద్దీన్ కమాండర్ బుర్హాన్‌వని భద్రతాదళాలు జూలై 8న మట్టుబెట్టగా, పాక్ అధ్యక్షుడు దేశభక్తుడిగా పాక్ అధ్యక్షుడు కీర్తించడం దేశవాసులకు మింగుడు పడటం లేదు. సోమవారం ఐక్యరాజ్యసమితిలో ప్రసంగించిన విదేశీవ్యవహారాల మంత్రి సుశ్మాస్వరాజ్ దేశంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతోపాటు, ఉగ్రవాదానికి అండదండలు అందిస్తున్న పాక్ నిజరూపాన్ని అంతర్జాతీయ సమాజంలో బట్టబయలు చేస్తూ, కాశ్మీర్‌ను భారత్ నుంచి వేరు ఏ దేశం వేరుచేయలేదని హెచ్చరించారు. ఉరీ ఘటనను ప్రపంచ దేశాలన్నీ నిరసించాయి. నేపాల్, బంగ్లాదేశ్ , భూటాన్, ఆఫ్ఘనీస్థాన్, శ్రీలంకలు భారత్ వెంటే నడిచాయి.దీంతో పాక్‌కు దౌత్యపరమైన ఇబ్బందులు తలెత్తి సార్క్ సమావేశాలను వాయిదా వేసింది. జీలం, చీనాబ్, సింధునదుల జాలాలను మానవతా దృక్పథంతో పాక్‌తో పంచుకుంటున్నాం. ఉగ్రదాడికి నిరసనగా పూర్తిస్థాయిలో జలాలను వినియోగించుకోవాలని భారత్ ప్రయత్నిస్తోంది. ఇదే జరిగితే పాక్ నీటికి కట...కట లాడాల్సిందే... పంటపొలాలన్నీ బీడు భూములుగా మరుతాయి. 1965,1971,కార్గిల్ యుద్ధంలో కూడా ఇలాంటి తీవ్ర నిర్ణయాలను భారత్ తీసుకోలేదు .ఇప్పటికే భారత్ –పాక్‌ల మధ్య వాణిజ్యం, సినిమాలు బంద్ అయిన విషయం తెలిసిందే..భారత ప్రధాని మోడీ స్నేహ హస్తాన్ని పాక్ అందుకోక పోతే అదొక పనికి మాలిన దేశంగా మిగిలిపోతుందని అమెరికాలోని ప్రముఖ జర్నల్ వాల్‌స్ట్రీట్ తెలిపింది.

### పాక్ మొసలి కన్నీరు



ఈ నెల 18న జరిగిన ఐక్యరాజ్యసమితి ప్రసంగంలో తమ దేశం ఉగ్రవాదం మూలంగా చాలా మూల్యాన్ని చెల్లించుకుంటోందని నవాజ్ షరీఫ్ ఆవేదన వ్యక్తం చేస్తూనే భారత్‌పై అవాకులు చెవాకులు పేలడం పాక్ ద్వంద్వ నీతికి తార్కాణం .కాశ్మీర్‌లో మానవహక్కుల ఉల్లంఘన జరుగుతోందంటూ ఐక్యరాజ్య సమితిలో నవాజ్ షరీఫ్ పాక్ మొసలి కన్నీరు పెట్టడాన్ని ప్రపంచ నాయకులు పట్టించుకోలేదు. ఈ విషయంలో అమెరికా జోక్యం చేసుకోవాలనికూడా ఆయన కోరారు. అగ్రదేశాలైన ఫ్రాన్స్, అమెరికా, ఇంగ్లండులు దీనికి నిరాకరించాయి. ఇకనైనా ఉగ్రవాదాన్ని అరికట్టే చర్యలు తీసుకోవాలని ఐక్యరాజ్యసమితి జనరల్ సెక్రటరీ బాన్‌కీమూన్ నవాజ్ షరీఫ్‌ను కోరటం పాక్‌కు ఊహించని పరిణామం. నిజానికి ఆయన ఐక్యరాజ్య సమితి ప్రసంగానికి రెండు రోజుల ముందే ఆ దేశ సైనికాధ్యక్షుడితో మంతనాలు జరిపారు. పాక్‌లో ప్రజాస్వామ్యం నడుస్తున్నప్పటికీ అధికారాలన్నీ సైన్యం చేతిలో ఉండటం గమనించదగ్గ విషయం.

**ప్రపంచపటంలో పాక్ ఉండదు...**

కాశ్మీర్‌కు స్వాతంత్ర్యం ప్రకటిస్తే భారత దేశం ముక్కలవుతుందని పాక్ రక్షణ మంత్రి ఖవాజా మహ్మద్ ఆసిఫ్ విషం వెళ్లగక్కారు. చివరి అస్త్రంగా పాక్ అణుయుద్ధానికి దిగుతుందని హెచ్చరించారు. నిజంగా అదే జరిగితే భారత్ పాక్షికంగా దెబ్బతింటుందని, పాక్ ప్రపంచపటంలో ఉండదని భారత్ ధీటుగా జవాబిచ్చింది.

## ప్రపంచ కురువృద్ధుడి ఎదురుచూపు



**ఇండోనేషియా :** రెండో ప్రపంచ యుద్ధం జరిగేటప్పటికి అతని వయస్సు 71 సంవత్సరాలు. అతను పుట్టే నాటికి థామస్ ఆల్వా ఎడిసన్ కరెంటు కనుక్కోలేదు. కరెంటు వినియోగంలోకి వచ్చినతర్వాత పెను మార్పులు సంభవించాయి. అప్పటి జీవన విధానాలకు, ఇప్పటి జీవన విధానాలకు చాలా తేడాలు వచ్చాయి. వాటన్నిటికీ సాక్షీభూతం మబాత్ గోతో. ప్రస్తుతం అతని వయస్సు 145 ఏళ్లు. ప్రపంచంలోనే కురువృద్ధుడు గోతో ప్రస్తుతం తన మునిమనవళ్లతో ఉంటున్నాడు. చావుకోసం ఎదురుచూస్తూ.. ఇండోనేషియాలోని జావాలో డిసెంబరు 31, 1870న పుట్టినట్లు సర్టిఫికేట్లు ఉన్నాయి. మబాత్ గోతో బర్త్ డేట్‌ను ధృవీకరించాల్సి ఉందని ఇంగ్లాండ్‌కు చెందిన ది టెలిగ్రాఫ్ పత్రిక వ్యాఖ్యానించింది. గోతోకు 10 మంది సోదర, సోదరీమణులు ఉండేవారు. అతనికి నలుగురు భార్యలు,పిల్లలు ఉండేవారు. ప్రస్తుతం రెండో తరానికి చెందిన మనుమలతో ఉంటున్నారు. తన మనుమళ్లంతా స్వతంత్రంగా జీవిస్తున్నారని ఇంకా బ్రతకాలని లేదంటూ చావుకోసం ఎదురు చూస్తున్నానంటున్నాడు. ఓర్పు కలిగి ఉంటే దీర్ఘకాలం జీవించవచ్చని అంటున్న గోతో ప్రస్తుతం మునిమనవళ్లలో ఉంటున్నాడు. బాత్‌రూంకి తీసుకువెళ్లాల్సి వస్తోందని, వృద్ధాప్యం కారణంగా చాలా బలహీనంగా ఉంటున్నాడని వారు స్థానిక మీడియాకు తెలిపారు. తన కోసం 1992లోనే అంటే 24 ఏళ్ల క్రిందటే సమాధిని, శిలాఫలకాన్ని ఏర్పాటు చేసుకున్నాడని గోత్ మునిమనవలు చెబుతున్నారు. ప్రపంచంలో అత్యధికంగా 122 ఏళ్లు జీవించిన వాడిగా ఫ్రాన్సుకు చెందిన జెన్నే కాల్‌మెంట్ ఉన్నారనీ, ప్రస్తుతం గోతో ఆ రికార్డును అధిగమించాడని అధికారులు చెబుతారు. జీవితంలో ఎన్ని ఆటు పోట్లు ఎదురైనా శాంతంగా పరిష్కరించుకుంటే దీర్ఘకాలం జీవించవచ్చని గోతో జీవితం తెలియచేస్తోంది.

## రాజధాని ప్రాంతంలో 5 శాతం పేదలకు

**నిర్మాణాలు పూర్తయి, ప్లాట్లు ఇచ్చిన తరువాతే వారికి..**
**హైకోర్టుకు సీఆర్‌డీఏ హామీ..విచారణ అక్టోబర్ 25కు వాయిదా**

**హైదరాబాద్ :** రాజధాని ప్రాంతం మొత్తం విస్తీర్ణంలో 5 శాతాన్ని నిరుపేదల నివాసాల కోసం కేటాయిస్తామని హైకోర్టుకు సీఆర్‌డీఏ కమిషనర్ తరపున ప్రభుత్వ ప్రత్యేక న్యాయవాది (ఎస్‌జీపీ) డి. రమేశ్ హామీ ఇచ్చారు. సీఆర్‌డీఏ పరిధిలో నిర్మాణాలన్నీ పూర్తయి, ల్యాండ్ పూలింగ్ కింత భూ యజమానులకు ఇవ్వాల్సిన ప్లాట్లు ఇచ్చిన తరువాత చట్ట ప్రకారం 5 శాతాన్ని నిరుపేదల నివాసాల కోసం ఇస్తామని తెలిపారు. ఈ హామీని న్యాయస్థానం నమోదు చేసుకుంది. తదుపరి విచారణను వచ్చే నెల 25కు వాయిదా వేసింది. ఈ మొత్తం వ్యవహారంలో పూర్తి వివరాలను కోర్టు ముందుంచాలని సీఆర్‌డీఏ కమిషనర్‌ను ఆదేశించింది. ఈ మేరకు న్యాయమూర్తి జస్టిస్ ఎం.ఎస్. రామచంద్రరావు ఉత్తర్వులిచ్చారు. సీఆర్‌డీఏ చట్టం ప్రకారం రాజధాని విస్తీర్ణంలో 5 శాతాన్ని నిరుపేదల నివాసాల కోసం కేటాయించాలని, అయితే ఆ దిశగా సీఆర్‌డీఏ అధికారులు ఇప్పటి వరకు చర్యలు తీసుకోలేదని, ఆ విస్తీర్ణాన్ని గుర్తించి కంచె వేసేలా ఆదేశాలివ్వాలంటూ తుళ్ళూరు. మండలం, రాయపూడి గ్రామానికి చెందిన పెద్దమాను కోటమ్మ. మరో 373 మంది పిటిషన్ దాఖలు చేశారు. జాతీయస్థాయి మార్గదర్శకాల ప్రకారం మొత్తం విస్తీర్ణంలో 10 శాతాన్ని నిరుపేదల నివాసాల కోసం కేటాయించాల్సి ఉందని పిటిషనర్లు తెలిపారు. సీఆర్‌డీఏ చట్టం ప్రకారం 5 శాతం కేటాయించాలన్నారు. అయితే ప్రభుత్వం తుది మాస్టర్ ప్లాన్ ప్రకారం రాజధాని ప్రాంతం 53,676 ఎకరాలుగా పేర్కొన్నారని తెలిపారు. తుది ప్లాన్‌లో జోన్ ఎస్3కి 1,680.9 ఎకరాలుగా కేటాయిస్తున్నట్లు ఉందని, ఇది మొత్తం విస్తీర్ణంలో కేవలం 3 వాతం మాత్రమేనని ఇది కూడా నిరుపేదల నివాసాల కోసం కాదని వారు కోర్టుకు నివేదించారు. ఈ సమయంలో న్యాయమూర్తి జోక్యం చేసుకుంటూ సీఆర్‌డీఏ తరపున హాజరవుతున్న ఎస్‌జీపీ రమేశ్ వివరణ కోరారు. 5 శాతాన్ని నిరుపేదల నివాసాల కోసం కేటాయిస్తామని ఆయన హామీ ఇచ్చారు.

## రూ.50 కోట్ల ఒప్పందాలకు సింధు 'సై'న్

**హైదరాబాద్ :** ఒలింపిక్స్‌లో వెండి పతకం సాధించిన బ్యాడ్మింటన్ స్టార్ పీవీ సింధు ప్రకటనా రంగంలో కూడా దూసుకుపోతోంది. రియో విజయంతో బహుమానాల రూపంతో 13 కోట్ల వరకు సొంతం చేసుకున్న సింధు వచ్చే మూడేళ్ల కాలానికి రూ.50 కోట్లు విలువ చేసే ఒప్పందాలపై సంతకాలు చేసినట్టు ప్రముఖ ఆంగ్ల దినపత్రిక 'టైమ్స్ ఆఫ్ ఇండియా' వెల్లడించింది. వ్యాపార సంస్థలతో ఇంత పెద్ద మొత్తంలో డీల్ కుదుర్చుకున్న క్రికెటేతర ప్లేయర్‌గా సింధు సంతకం చేసిన బెస్ట్ డీల్ ఇదేనని 'బేస్‌లైన్' మూడేళ్లకు ఒప్పందం కుదుర్చుకుంది. సింధు సంతకం చేసిన బెస్ట్ డీల్ ఇదేనని 'బేస్ లైన్' డైరెక్టర్, సహవ్యవస్థాపకుడు తుహిస్ మిశ్రా తెలిపారు. 'సింధుకు పెరుగుతున్న పాపులారిటీని వినియోగించుకునేందుకు చాలా కంపెనీలు ఆసక్తి చూపుతున్నాయి. ఇచ్చే మూడేళ్లలో ఆమె బ్రాండ్ విలువను మరింత పెంచేందుకు ప్రయత్నిస్తాం.

## తల్లిపాలు లేనప్పుడు పోతపాలు తప్పదు




రాష్ట్రానికి ప్రత్యేక ప్యాకేజిపై
చిత్తూరు పార్లమెంటు సభ్యుడు డా॥ ఎన్. శివప్రసాద్ స్పందన

**రాజధాని ప్రతినిధి, విజయవాడ :** కళాకారుడిగా వేలాది మంది కళాకారులకు చేయూత నివ్వడానికి,ప్రజా ప్రతినిధిగా చిత్తూరు జిల్లా ప్రజలకు సేవచేయడానికి అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికి తానెప్పుడూ రుణ పడి ఉంటానని చిత్తూరు పార్లమెంట్ సభ్యుడు,సినీనటుడు డాక్టర్ ఎన్.శివప్రసాద్ అన్నారు. వి.వి.ఆర్. కృష్ణంరాజు సంపాదకత్వంతో విజయవాడ నుంచి వెలువడుతున్న జర్నలిస్ట్ మేగజీన్ ఆరో వార్షికోత్సవం సందర్భంగా ఈ ఏడాది 'నోబుల్ పర్శనాలిటీ అవార్డు -2016' ను గత రాత్రి ఆయనకు ప్రదానం చేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డాక్టర్ శివప్రసాద్ మాట్లాడుతూ,తాను వైద్యుడిగా తిరుపతిలో ప్రాక్టీస్ చేస్తున్న సమయంలో తన బాల్యస్నేహితుడు నారా చంద్రబాబు ప్రోద్భలంతో రాజకీయాల్లోకి వచ్చానని వివరించారు. ఇందిరా గాంధీ రాష్ట్రాన్ని సమైఖ్యంగా ఉంచడానికి ప్రయత్నిస్తే ఆమె కోడలు రాష్ట్రాన్ని విడదీసిందని ఇదే విషయాన్ని తాను సోనియా గాంధీకి కూడా స్వయంగా చెప్పానని ఆయన అన్నారు. ఒక కళాకారుడిగా అనేక మంది కళాకారులు జీవితంలో స్థిరపడేందుకు సహకరించానని, ప్రజా ప్రతినిధిగా నిజాయితీగా ప్రజలకు సేవ చేస్తున్నానని ఆయన అంటూ ఈ అవార్డుతో తన బాధ్యత మరింత పెరిగిందన్నారు. ఈ సమావేశంలో జర్నలిస్ట్ మాసపత్రిక సంపాదకుడు వి.వి.ఆర్. కృష్ణంరాజు మాట్లాడుతూ,గత నాలుగేళ్లుగా తమ పత్రిక ప్రతియేటా రాష్ట్రప్రయోజనాలకోసం కృషి చేసిన వారికి నోబుల్ పర్శనాలిటీ అవార్డును ఇస్తోందని వివరించారు. డాక్టర్ శివప్రసాద్ రాష్ట్ర సమైఖ్యత కోసం నిస్వార్థంగా కృషి చేయడమే కాకుండా ప్రత్యేక హోదా సాధన కోసం వివిధ కళారూపాలతో కేంద్రంలోని నాయకులను, జాతీయ మీడియాను ఆకర్షించగలిగారని, రాష్ట్ర ప్రయోజనాల కోసం ఆయన చేసిన కృషికి గుర్తింపుగా ఈ ఏడాది నోబుల్ పర్శనాలిటీ అవార్డును ఆయనకు ప్రదానం చేశామని చెప్పారు. ప్రముఖ గాయకుడు గజల్ శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వడానికి చట్టబద్ధంగా అడ్డంకులు ఉంటే ఒక ప్రత్యేక రాష్ట్రంగా ఆంధ్ర ప్రదేశ్‌ను ప్రకటించి రాయతీలు కల్పించాలన్నారు. పారిశ్రామిక వేత్త యార్లగడ్డ హరీష్ చంద్రప్రసాద్ మాట్లాడుతూ,విభజన చట్టంలోని 13 వ అంశంలో ఇచ్చిన హామీలకు పట్టుపట్టారని అన్నారు. హైకోర్టు అడ్వకేట్స్ కమిటీ చైర్మన్ డి.ఎస్.ఎన్.వి. ప్రసాదబాబు మాట్లాడుతూ, ప్యాకేజీలతో రాష్ట్రం అభివృద్ధి చెందదని స్పష్టం చేశారు.


## చెస్‌లో విద్యార్థిని తస్నీమ్ ప్రతిభ

**రాజధాని ప్రతినిది,గుంటూరు :** జేఎన్‌టియూ కాకినాడ నిరవ్హఇంచిన విశ్వవిద్యాలయ స్థాయి చెస్ పోటీలలో తమ కళాశాలకు చెందిన ఇంజనీరింగ్ విద్యార్థిని తస్నీమ్ ప్రథమ స్థానంలో నిలిచిందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పాతూరి రాధిక తెలిపారు. అక్టోబరు రెండవ వారంలో జరగనున్న సౌత్ జోన్ అంతర్ విశ్వవిద్యాలయ చెస్ పోటీల్లో పాల్గొనేందుకు అర్హత సాధించిందని, ఈ పోటీలు చెన్నైలోని వేల్‌టెక్ యూనివర్శిటీలో జరుగుతాయని చెప్పారు. తస్నీమ్‌కు కళాశాల అధ్యాపకులు, విద్యార్థినులు అభినందనలు తెలిపారు.



















Printed, Published and Owned by Pattan Hussain Khan, Published at 6-45/1, Rayapudi Post, Thullur Mandal, Guntur District, AP 522237. Printed at Jagathi Publications Ltd., D.No : 5-625, Vadlapudi road, Atmakur Village, Mangalagiri Mandal, Guntur District, AP. Editor : Pattan Hussain Khan, Cell: 9440662699, Email: info@rajadhanivartalu.com, RNI No. APTEL / 2015 / 66622.